నగరాన జడివాన

లోతట్టు ప్రాంతాలు జలమయం



అక్కయ్యపాలెం వద్ద జాతీయ రహదారిపై వర్షం నీరు

తుఫాన్ హెచ్చరిక కేంద్రంలో 2.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

13

నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం భారీవర్షం కురిసింది. రెండు రోజుల నుంచి ఎండ, తీవ్ర ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన నగర జనానికి ఈ వర్షం ఊరటనిచ్చింది. వాల్తేర్ తుఫాన్ హెచ్చరిక కేంద్రంలో 2.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విశాఖ సిటీ
సోమవారం 28 ఆగస్టు 2017 | 16

ఇద్దరు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయి అవార్డు



వై.జి.ఎస్. చక్రవర్తి

5న రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరణ 13



గొట్టేటి రవి

క్యాంపస్‌లలో సందడి



ప్లేస్‌మెంట్స్‌కు వేళాయె

- ఇంజనీరింగ్ కళాశాలలకు కంపెనీల రాక మొదలు
- మొదట ఐటీ, ఆ తరువాత కోర్ కంపెనీలు
- వచ్చే నెల మొదటి వారం నుంచి ఊపందుకోనున్న ఎంపికలు
- ప్రోగ్రామింగ్ నిపుణులకు తగ్గిన డిమాండ్
- గత ఏడాది కంటే 30 శాతం వరకూ తగ్గవచ్చునని నిపుణుల అంచనా
- చిన్న కంపెనీలను సైతం ఆహ్వానించాలని సూచన

6

డిటెక్టర్‌పైనే ఆశలు

- రికార్డుల ట్యాంపరింగ్, పాస్ పుస్తకాల తయారీపై నోరు విప్పని సర్వేయర్ గణేశ్వరరావు
- పాలీగ్రాఫ్ పరీక్షలకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి దర్యాప్తు అధికారుల లేఖ
- విశాఖలో తొలి ప్రయోగం
- నేటితో ముగియనున్న సిట్ గడువు



గణేశ్వరరావు (గ్రాఫిక్)

- మరో నెల, రెండు నెలలు పొడిగించే అవకాశం?

అక్రమార్కులు తెలివి మీరిపోతున్నారు. చట్టానికి దొరక్కుండా నేర్పరితనం ప్రదర్శిస్తున్నారు. వీరి నుంచి నిజాలు కక్కించడానికి పోలీసులు నానా పాట్లు పడుతున్నారు. విశాఖ భూ కుంభకోణంలో అరెస్టయిన సర్వేయర్ గణేశ్వరరావు పోలీసులకు చుక్కలు చూపెడుతున్నాడు. నోరు విప్పి ముక్క చెప్పడం లేదు. ఇక లాభం లేదని సిట్ 'పాలీగ్రాఫ్' పరీక్ష నిర్వహించి వాస్తవాలు రాబట్టాలని నిర్ణయించింది. ప్రస్తుతానికి దానిపైనే ఆశలు పెట్టుకుంది.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

సర్వేయర్ గణేశ్వరరావు సుమారు రూ.4 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారంలో కీలక నిందితుడు. అతని దగ్గర వంద మంది రెవెన్యూ అధికారుల సంతకాలతో కూడిన ఆల్బమే లభించింది. మరో 350 మంది ... మిగతా 14వ పేజీలో

ఓటుపై యువత నిరాసక్తత

- నెల రోజులు ప్రత్యేక కార్యక్రమం చేపడితే వచ్చింది 12,946 దరఖాస్తులే
- నగరంలో మరీ దారుణం

6

- ఫలించని స్పెషల్ డ్రైవ్
- జిల్లాలో 18-19 సంవత్సరాల వయసు కలిగినవారు 92 వేల మంది వున్నట్టు గుర్తింపు



చెంగల్రావుపేటలో భారీ చోరీ

14 తులాల బంగారం, అర కిలో వెండి, రూ.3వేల నగదు అపహరణ

- 10లో

స్మార్ట్ బస్టాప్‌లు



- స్మార్ట్‌సిటీలో భాగంగా అభివృద్ధి
- ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో 42, నగరంలో మరో 8
- రూ.25.27 కోట్లతో ఏర్పాటు
- త్వరలో టెండర్లు ఆహ్వానం

14



క్రీడా రాజధానిగా రూపొందుతున్న విశాఖ క్రీడా రంగాన్ని మైదానాల కొరత వెంటాడుతోంది. పతకాల వేటలో ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గ స్థాయిలో సదుపాయాలను అందించలేకపోతోంది. అయితే క్రీడారంగ ప్రగతి, క్రీడాకారుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతున్న తరుణంలో విశాఖను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించడంతో ఆర్చరీ, రైఫిల్ షూటింగ్ అకాడమీల ఏర్పాటు కార్యరూపం దాల్చడం... క్రీడా వికాస్ కేంద్రాలు, స్కూళ్లలో క్రీడల దత్తత కార్యక్రమాలు చురుగ్గా జరగడం... ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియాన్ని రూ.మూడు కోట్ల వ్యయంతో ఖేలో ఇండియా కేంద్రంగా తీర్చదిద్దడం వంటివి క్రీడాకారుల్లో ఆశలు నింపుతున్నాయి. వీటితోపాటు ప్రణాళికలు సిద్ధం చేసిన స్టేడియాల నిర్మాణ పనులను వేగవంతం చేస్తే ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించే క్రీడాకారులు రూపుదిద్దుకోవడం ఖాయమని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఆగస్టు 29న హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఆ రోజున దేశవాప్యంగా జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా నగర క్రీడారంగంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..



ఆశలు నింపిన అకాడమీలు

క్రీడాకారుల భవిష్యత్తుకు భరోసా ● కార్యరూపం దాల్చిన ఆర్చరీ, రైఫిల్ షూటింగ్ అకాడమీలు

క్రీడా రాజధాని..విశాఖను వీడని మైదానాల కొరత ● జాతీయ క్రీడోత్సవం రేపు

మైదాన్

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 27:


ప్రతిభ గల ఆటగాళ్లకు కొదవలేదు... కానీ పతకాలు వేటలో వెనుకబడుతున్నాం. ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్ వంటి అత్యంత ప్రతిష్ఠాత్మక టోర్నీలలో ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరలేపోతున్నాం. గత ఏడాది ఏషియన్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన సాకేత్ మైనేని (టెన్నిస్) మినహా ఆ స్థాయిలో మరొకరు మచ్చుకైనా కనిపించడం లేదు. ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన పీవీ సింధు, కాంస్య పతకం విజేత సాక్షిమాలిక్ వంటివారిని తీర్చిదిద్దలేకపోతున్నాం హైదరాబాద్ లోని గచ్చిబౌలి తరహాలో అన్ని క్రీడాంశాలకు అనువుగా స్టేడియం నిర్మాణం... ఒలింపిక్ భవన్, మినీ ఇండోర్ స్టేడియాల ఏర్పాటు వంటి ప్రకటనలు కార్యరూపం దాల్చడంలో తాత్సారం జరుగుతూనే వుంది. ఇక అకాడమీల ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలు ముందడగు వేయడం వర్ధమాన, ఔత్సాహిక క్రీడాకారుల్లో ఆశలు రేపుతున్నాయి. కాగా క్రీడారంగాన్ని నడిపించాల్సిన జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కొమ్మాదిలో సొంత స్టేడియాన్ని ఏళ్లతరబడి నిర్మాణ పనులు సాగి...స్తుండడం శోచనీయం.


కొత్త అకాడమీలొచ్చాయని.. ఉన్నది ఎత్తేశారు

క్రీడాకారులను తీర్చిదిద్దే అకాడమీల ఏర్పాటుకు పునర్జీవాన్ని ఇచ్చి పరవాడలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో ఆర్చరీ, రైఫిల్ షూటింగ్ అకాడమీలను ప్రారంభించడం ఆహ్వానించదగ్గ విషయం. అయితే నిన్న మొన్నటి వరకు కొనసాగిన స్విమ్మింగ్ అకాడమీని రాష్ట్ర విభజన తర్వాత ఎత్తేశారు. అకాడమీ నిర్వహణకు అవసరమైన వసతి, స్విమ్మింగ్‌పూల్ ఇతర సదుపాయాలు ఆక్వా స్పోర్ట్సు కాంప్లెక్సులో అందుబాటులో ఉన్నా... మళ్లీ అకాడమీని కొనసాగించేందుకు శాప్ ఆసక్తి చూపకపోవడం విచారకరం. ఇదిలావుండగా బ్యాడ్మింటన్ అకాడమీని తిరిగి ఇక్కడకు తీసుకువస్తున్నామని చేసిన ప్రకటనలు కార్యరూపం దాల్చకపోవడం శోచనీయం.

జాతీయ క్రీడల నిర్వహణతో..

ప్రస్తుతం అందుబాటులో వున్న క్రీడా సదుపాయాలు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవ్వడానికి సరిపోవన్నది నిర్వివాదాంశం. ప్రధానంగా క్రికెట్ మినహా ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, హాకీ వంటి అవుట్‌డోర్ క్రీడాంశాల జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు పోర్టు గోల్డెన్ జూబ్లీ స్టేడియం ఒకటే దిక్కైంది. పోర్టు స్టేడియానికి ప్రత్యమ్నాయంగా మరో స్టేడియం నగరంలో లేకపోవడం గమనించదగ్గ విషయం. దీంతో జాతీయ క్రీడలకు (నేషనల్ గేమ్స్) ఆతిథ్యమిచ్చే అవకాశం రాష్ట్రానికి లభిస్తే గాని క్రీడా మైదానాల కొరత తీరే అవకాశాలు కనిపించడం లేదు. 2019లో జాతీయ క్రీడల నిర్వహణ రాష్ట్రానికి మంజూరైతే విశాఖ ప్రధాన వేదిక కానుంది. సుమారు 32 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించాల్సి వుంటుంది. ప్రస్తుతం అందుబాటులో వున్న సదుపాయాలతో పోటీలు నిర్వహించడం అసాధ్యం. దరిమిలా కొత్త స్టేడియాల నిర్మాణం తప్పనిసరి. ఆ విధంగా జిల్లా క్రీడారంగానికి స్టేడియాల కొరత తీరే అవకాశాలున్నాయి.





పోర్టు ఇండోర్ స్టేడియం

క్రీడా వికాస్ కేంద్రాల మైదానాలు

జాతీయ క్రీడల కోసం ఎదురుచూడకుండా క్రీడారంగ ప్రగతిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందస్తు చర్యలతో స్టేడియాల నిర్మాణాలకు చర్యలు చేపట్టడం ఆహ్వానించదగ్గ విషయం. అయితే ప్రస్తుతం రూపొందించిన ప్రణాళికలు ప్రకారం నగర పరిధిలో గచ్చిబౌలి తరహాలో స్టేడియం నిర్మాణం అసాధ్యమని చెప్పవచ్చు. కాగా ముడసర్లోవ పరిసర ప్రాంతాల్లో అందుబాటులో వున్న ఖాళీ స్థలంపై ప్రభుత్వం దృష్టిసారిస్తేనే గచ్చిబౌలి తరహా స్టేడియం నిర్మాణం సాధ్యమవుతుందని క్రీడా నిపుణులు భావిస్తున్నారు. అలాగే జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మినీ ఇండోర్ స్టేడియాల నిర్మాణం జరగాల్సిన అవసరముందని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో క్రీడా వికాస్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో కొన్ని స్కూళ్లలో క్రీడా మైదానాల నిర్మాణానికి చేపడుతున్న చర్యలు కార్యరూపం దాల్చితే కొంతవరకు కొరత తీరుతుందని చెప్పవచ్చు.

జిల్లా క్రీడారంగంపై ప్రభుత్వం దృష్టిసారించింది..



జిల్లా క్రీడారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) విశేషంగా కృషి చేస్తోంది. ఆర్చరీ, రైఫిల్ షూటింగ్ అకడామీలను ప్రారంభించడంతోపాటు స్కూళ్లలో క్రీడల దత్తత కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. జిల్లా కలెక్టర్ చూపుతున్న చొరవ మేరకు క్రీడా వికాస్ కేంద్రాల ఏర్పాటులో క్రీడా మైదానాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రోత్ సెంటర్స్ (వృద్ధి కేంద్రాలు) పేరుతో ప్రత్యేక విధానాన్ని అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియాన్ని ఖేలో ఇండియా కేంద్రంగా తీర్చిదిద్దడంతోపాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా క్రీడలను అభివృద్ధి చేసేందుకు క్రీడల మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ ఆసక్తి చూపుతున్నారు. అలాగే కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థుల ఆసక్తి తగ్గట్టుగా ఆయా క్రీడల్లో చిన్నారులను ప్రోత్సహించే కార్యక్రమాలు రూపొందిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా మినీ స్టేడియాల ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు జిల్లా ఉన్నతాధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతోంది.

-జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి జూన్ గ్యాలియెట్



ఖేలో ఇండియా కేంద్రంగా మునిసిపల్ స్టేడియం

శిథిలావస్థకు చేరిన జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియాన్ని రూ.మూడు కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఖేలో ఇండియా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధం చేయడం విశేషం. ఈ నిధులతో గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్టేడియంలో క్రీడా వసతులు మెరుగుపరుస్తారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, ఖామీ, ఖోఖో, కబడ్డీ, బాల్ బాడ్మింటన్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ క్రీడలకు తగ్గట్టుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న శర్మ

ఆలిండియా ఎల్‌ఐసీ టేబుల్ టెన్నిస్ టోర్నీకి శర్మ

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 27:

అఖిల భారత లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసీ) టేబుల్ టెన్నిస్ టోర్నీకి నగరానికి చెందిన డీవీఎస్‌వై శర్మ ఎంపికయ్యారు. విజయవాడలో జరిగిన ఆలిండియా ఎల్‌ఐసీ జట్టు ఎంపిక పోటీల్లో ఎల్‌ఐసీ విశాఖ బ్రాంచి నుంచి ప్రాతినిధ్యం వహించిన డీవీఎస్‌వై శర్మ కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ క్రీడాకారులతో తలపడి అద్భుతమైన ప్రతిభ కనబరిచి వరుసగా ఎనిమిదోసారి ఆలిండియా పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ తొమ్మిది నుంచి భువనేశ్వర్‌లో జరిగే ఆలిండియా పోటీల్లో పాల్గొననున్నారు.

జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం, ఎల్‌ఐసీ రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న శర్మ... అఖిల భారత ఎల్‌ఐసీ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికవ్వడం పట్ల ఎల్‌ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ పి.రమేశ్‌బాబు, ఉద్యోగ సంఘం నాయకులు ఎన్.రమణాచలం, కేవీ రమణమూర్తి, గణేశ్, కామేశ్వరి, వరప్రసాద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

2న బాస్కెట్‌బాల్ జట్టు ఎంపికలు

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఆగస్టు 27:

జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపికలు సెప్టెంబర్ రెండో తేదీ సాయంత్రం ఐదు గంటలకు పోర్టు స్టేడియంలోని అవుట్ డోర్ బాస్కెట్‌బాల్ కోర్టులో జరుగుతాయని జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి బి.రామయ్య తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే బాలబాలికలు జనవరి ఒకటి 2004న లేదా ఆ తర్వాత పుట్టినవారై వుండి వయస్సు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని పేర్కొన్నారు.

అన్ని రంగాలకు విశాఖ అనుకూలం

ప్రసంగిస్తున్న సయ్యద్‌నా ముఫద్దాల్ సైపుద్దీన్

ఎండాడ, : విశాఖ నగరం ఆధ్యాత్మికతతోపాటు అన్ని రంగాలకూ అనుకూలమని బొహ్రా మతస్థుల గురువు సయ్యద్‌నా ముఫద్దాల్ సైపుద్దీన్ పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా విశాఖ విచ్చేసిన సైపుద్దీన్ ఆదివారం ముబారక్ కాలనీలోని మొహ్మదీ మసీద్‌లో ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ నగరాల్లో ఒకటిగా విశాఖపట్నం నిలుస్తుందని తెలిపారు. సహజ సిద్ధమైన పోర్టు, వ్యాపార అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు పుష్కలమైన అవకాశాలున్నాయని, దీనిని బొహ్రా కమ్యూనిటీ వినియోగించుకోవాలని సూచించారు. దేశంలో విశాఖ క్లీన్ సిటీగా పేరుగాంచిందని గుర్తుచేశారు. దేశంలో వున్న బొహ్రాలు విశాఖలో


ప్రసంగిస్తున్న సయ్యద్‌నా ముఫద్దాల్ సైపుద్దీన్

పెట్టుబడులు పెట్టాలని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకం కావాలని సూచించారు. అనంతరం బొహ్రా మతస్థులు సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. ముబారక్ కాలనీలో వున్న పలువురు ఇళ్లలో ఏర్పాటు చేసిన ప్రార్థనా కార్యక్రమాల్లో సైపుద్దీన్ పాల్గొన్నారు.

అవి బదిలీలు కావు... నాన్‌ఫోకల్ మార్పులు

రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ సరోజ

విశాఖపట్నం, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎనిమిది మందిని ఒకేసారి బదిలీ చేసినట్టు పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవమని, ఎవరినీ బదిలీ చేయలేదని రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ టి.సరోజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ల శాఖలో బదిలీలపై నిషేధం వుందని ఆమె వివరించారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు చేసినపుడు రూ.2.21 లక్షల నగదు దొరకడం, కేసు నమోదు కావడం, ఈ కార్యాలయంలో అవినీతిపై పత్రికల్లో సీరియల్ వార్తలు రావడంతో సిబ్బందిని బదిలీ చేయడానికి ప్రత్యేక అనుమతి కోరుతూ ఉన్నతాధికారులకు లేఖ రాశామన్నారు. అక్కడి నుంచి ఎటువంటి ఉత్తర్వులు రాకపోవడం, ఇక్కడ రోజువారీ కార్యక్రమాల నిర్వహణ ఇబ్బందిగా మారడంతో తప్పనిసరి స్థితిలో ఎనిమిది మందిని వేర్వేరు ప్రాంతాల్లో నాన్‌ఫోకల్ ఏరియాకు తాత్కాలికంగా మారుస్తూ చర్యలు తీసుకున్నామన్నారు. ఇవి బదిలీలు కావని, ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎక్కడా అలా పేర్కొనలేదని స్పష్టంచేశారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతి జరుగుతోందని తెలిసినా, సిబ్బందిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు పెరుగుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

అవగాహనతోనే ప్రమాదాలు దూరం

మాక్ ప్రదర్శనతో ఆలోచింపజేసిన విద్యార్థులు

సాగరతీరంలో వినూత్న కార్యక్రమం


మాక్ ప్రదర్శనతో అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

బీచ్ రోడ్డు: నిత్యం రోడ్డు ప్రమాదాలను చూస్తున్నా నగరవాసుల్లో ఎటువంటి మార్పూ రాకపోవడంతో జూమ్ కార్స్, కెన్ ఫౌండేషన్, లోకల్ వైర్ విశాఖ ట్రాఫిక్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వినూత్నంగా అవగాహన కల్పించారు. తీరంలోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో 'భంగిమ'ల ద్వారా మాక్ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విశాఖ డీసీపీ ఫకీరప్ప, ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ రవిశంకర్ నారాయణ్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫకీరప్ప మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలను కళ్లకు కట్టినట్టు చూపించడం అభినందనీయమన్నారు. రవిశంకర్‌నారాయణ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనను త్వరలో వీడియో రూపంలో విడుదల చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ అతిక్రమణ, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ తదితర సమయా ల్లో ప్రమాదాలు ఎలా జరుగుతాయో విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, సీఐ బెండి వెంకట్రావు, 170 మందికి పైగా విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఫకీరప్ప, రవిశంకర్

రాజకీయాలకు అతీతంగా గిరిజనుల అభివృద్ధి

ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు

అక్కిరెడ్డిపాలెం: రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించిన నాడే గిరిజనులు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తారని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అన్నారు. భెల్-హెచ్‌పీవీపీ కళాభారతి లో ఆదివారం సాయింత్రం జరిగిన అంతర్జాతీయ గిరిజన దినోత్సవానికి కిడారి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు

అభివృద్ధి సాధించకపోవడం విచారకరమన్నారు. గిరిజనులు విద్యావంతులైతేనే హక్కులతోపాటు ప్రభత్వ పథకాలపై అవగాహన కలుగుతుందన్నారు.

భెల్-హెచ్‌పీవీపీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భెల్‌లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయడంలో ఆటంకాలు ఉండబోవన్నారు. సమావేశంలో డీజీఎం కె.సృజన, సంఘం నాయకులు సైదులు, ఆదినారాయణ దొర తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గిరిజనుల థింసా నృత్యం అలరించింది.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

భీమునిపట్నం	9440608900	పద్మనాభం	9866067849
భీమిలి రూరల్	9490300587	తగరపువలస	9440527387
ఆనందపురం	9440133294	సాగర్‌నగర్	7396085775
మధురవాడ	9440326758	సింహాచలం	9397870137
ఎండాడ	7794841122	పీఎం పాలెం	9440131379
		కొమ్మాది	9441663044

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9397870137 ikm.krishnamurty@gmail.com

నేషనల్ యూనియన్ నూతన కార్యవర్గం

మధురవాడ : జీవీఎంసీ జోన్ వన్ నేషనల్ యూనియన్ ఆఫ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు సంఘం గౌరవాధ్యక్షుడు మల్లువలస జగదీశ్వరరావు తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా ఎండీ జియాఉద్దీన్, ప్రధాన కార్యదర్శిగా నూకవరపు బాబ్జీ, అదనపు ప్రధాన కార్యదర్శిగా సంజీవయ్య, కోశాధికారిగా సుందరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సతివాడ అశోక్‌తో పాటు ఉపాధ్యక్షులుగా ఐదుగురు, కార్యదర్శులుగా ఏడుగురు ఎన్నికయ్యారు.

అంబేడ్కర్ నగర్‌లో చోరీ



చోరీ జరిగిన ఇంట్లో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

మధురవాడ : జీవీఎంసీ 4వ వార్డు పరిధి బోరవానిపాలెం అంబేడ్కర్ కాలనీలోని ఒక ఇంట్లో శనివారం రాత్రి చోరీ జరిగిందని పీఎంపాలెం సీఐ లక్ష్మణమూర్తి తెలిపారు. అంబేడ్కర్ కాలనీలో తని కెళ్ల మనోహర్ కుటుంబంతో నివసిస్తున్నారు.వీరు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం నగరంలోని బంధువుల ఇంటికి వెళ్లారు.అదే రోజు రాత్రి దొంగలు ప్రధాన ద్వారం తలుపులు విరగ్గొట్టి ఇంట్లో బీరువాలో ఉన్న రెండు తులాల పుస్తెలతాడు, ఒకటిన్నర తులాల బంగారు గొలుసు, వెయ్యిరూపాయల నగదు ఎత్తుకు పోయారు. అనంతరం ఆ పక్కనే ఉన్న రమణ ఇంట్లో చోరీకి ప్రయత్నించగా అక్కడ వారికి ఏ వస్తువులు దొరకలేదు. దీంతో సమీపంలోనే ఉన్న బీకే మూర్తి ఇంటికి వెళ్లేందుకు గోడ ఎక్కడంతో ప్రహరీ కూలిపోయింది దీంతో వారు వెనుతిరిగారు. చోరీ జరిగిన ఇంటికి క్లూస్‌టీం చేరుకుని కొన్ని ఆధారాలు సేకరించింది. నేర విభాగం ఎస్ఐ అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులు అరెస్టు : చోరీ సొత్తు స్వాధీనం

మధురవాడ : పోతినమల్లయ్యపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని పీఎం పాలెంలో చోరీ చేసిన ఇద్దరు మహిళలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.సీఐ లక్ష్మణమూర్తి అందించిన వివరాలు..పీఎంపాలెం హెచ్‌బీ కాలనీలో ఈ నెల 21న ఒక వెండి ఆభరణాలు విక్రయించే దుకాణంలో చోరీ జరిగింది. అల్లిపురానికి చెందిన జి.అప్పలనరసమ్మ,షేక్ భాను కలిసి చోరీకి పాల్పడినట్లు సీఐ తెలిపారు.వీరు శనివారం మధురవాడ ఎత్తువంతెన వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా గస్తీ తిరుగుతున్న పోలీసులు పట్టుకుని ప్రశ్నించగా చోరీ నేరాన్ని అంగీకరించినట్లు సీఐ తెలిపారు. వారి వద్ద నుంచి 18 జతల వెండి పట్టీలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.నేరవిభాగం ఎస్ఐ అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శిల్పారామంలో నృత్య ప్రదర్శన చేస్తున్న అరుణ డ్యాన్స్ అకాడమీ కళాకారులు

అప్పన్న సన్నిధిలో స్వాతి నక్షత్ర నృసింహ హోమం

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో ఆదివారం ఉదయం స్వాతినక్షత్ర నృసింహ హోమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రతి మాసంలో వచ్చే నృసింహ స్వామి ఆవిర్భావ నక్షత్రం స్వాతి రోజున ఆర్జిత సేవగా ప్రత్యేక నృసింహ హోమం చేస్తారు. దీనిలో భాగంగా వేకువజాము స్వామిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ధూపసేవ, సేవాకాలం వంటి ప్రభాత ఆరాధనలు యథావిధిగా పూర్తిచేశారు. సుదర్శన పెరుమాళ్‌ను పల్లకీలో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ కల్యాణ మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఉంచారు. దేవాలయ ఉపప్రధానార్చకుడు ఇరగవరపు వెంకట రమణాచార్యుల ఆధ్వర్యంలో మండపారాధన, కలశావాహన, పుణ్యాహవాచనం, విష్వక్సేనారాధనలతో హోమానికి శ్రీకారం చుట్టారు. హోమం ముగింపును పురస్కరించుకుని జరిపిన పూర్ణాహుతిలో 8జంటలు పాల్గొన్నాయి. అదే విధంగా ఆర్జిత సేవల్లో భాగంగా ఆదివారం ఉదయం అంతరాలయంలో మూలవిరాట్ సన్నిధిలో జరిగిన స్వర్ణపుష్పార్చనలో ఆరు జంటలు పాల్గొన్నాయి. ఆర్జిత సేవల ఏర్పాట్లను దేవాలయ ఏఈవో ఎంవీ కృష్ణమాచార్యులు పర్యవేక్షించారు.



హోమం చేస్తున్న అర్చకులు

జడ్పీ స్కూల్‌ను దత్తత తీసుకున్న సీఐ

రూ.15 లక్షలతో మౌలిక వసతులు

ఆనందపురం: గండిగుండం జిల్లాపరిషత్ హైస్కూల్‌ను సీఐ గోవిందరావు దత్తత తీసుకున్నారు. ఈ పాఠశాలలో క్రీడా సదుపాయం లేకపోవడం, సౌకర్యాలు లేకపోవడాన్ని గమనించి ఆయన స్పందించారు. సుమారు రూ.15 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సీఐ చొరవ చూసిన సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు ముందుకు వచ్చి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ముందుగా పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రాంగణంలో 400 లోడు గ్రావెల్‌తో క్రీడా స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. పాఠశాల ప్రహరీకి మరమ్మతులు చేపట్టి గేటు ఏర్పాటు చేశారు. సీఐ గోవిందరావు మాట్లాడుతూ డీఐజీ పిలుపుమేరకు మండలంలోని ఏదో ఒక పాఠశాలను దత్తత తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.ఈ మేరకు ఆలోచన చేయగా గండిగుండం పాఠశాలకు స్థలం ఉన్నప్పటికీ సౌకర్యాలు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చిందన్నారు. దీంతో దత్తతకు ముందుకు వచ్చామని తెలిపారు. అందరి సహాయ, సహకారాలతో రూ.15 లక్షల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.పాఠశాలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఆట స్థలం ఏర్పాటుతో పాటు రన్నింగ్ ట్రాక్, షటిల్ కోర్టు, వాలీబాల్, హ్యాండ్‌బాల్ తదితర కోర్టులతో పాటు కళావేదికను నిర్మించనున్నట్లు తెలిపారు.



పాఠశాల ఆవరణలో పనులను పరిశీలిస్తున్న సీఐ

రామవరంలో మదర్ థెరెసా జయంతి వేడుకలు

ఆనందపురం: మండలంలోని రామవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మేము సైతం సేవా సొసైటీ ఆధ్వర్యంలో మదర్ థెరెసా జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ కె.సీతారామరాజు మాట్లాడుతూ థెరిసాను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మేము సైతం సేవా సొసైటీ అధ్యక్షుడు కె.ముత్యాలరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన ఎల్.వి.సత్యవతికి పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పారావు, విజయ్‌కుమార్, మేము సైతం సొసైటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



థెరెసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గెద్దపేటలో ముగ్గుల పోటీలు

పద్మనాభం: మండలంలోని కోరాడ పంచాయతీ పరిధి గెద్దపేటలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుని వైసీపీ యువవిభాగం అధ్యక్షుడు కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక రామాలయం వద్ద ఉన్న సీసీ రోడ్డుపై మహిళలు రంగు, రంగుల రంగవల్లికలను వేశారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈపోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు

అన్న సమారాధనలు

ఆనందపురం: మండలంలోని చందక గ్రామంలో వినాయక నవరాత్రులను పురస్కరించుకుని ఆదివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ వెంకటరమణ ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది అన్నప్రసాదం స్వీకరించారు. స్థానిక నాయకుడు లోలుగు రాజు, దొంతల కృష్ణ, ఆర్గనైజర్లు దొంతల అప్పలరాజు, అప్పలస్వామి, చందక యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎండాడ: స్థానిక రామాలయం ప్రాంతంలో వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. వినాయక మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాదు రాజు, సంగు బుజ్జి, కార్తీక్, కుమార్, స్థానిక యువకులు పాల్గొన్నారు.

పద్మనాభం: పద్మనాభంలో అనంత యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఎంపీపీ కె.పద్మ, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ దంపతులు ప్రారంభించారు. ఈఅన్నదాన కార్యక్రమంలో సుమారు మూడువేలమంది భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బి.శ్రీను, హెబిటేషన్ కమిటీ ఛైర్మన్ ఆర్.సన్యాసిరావు, అనంతయూత్ సభ్యులు ఎన్.పద్దరాజు, జి.కిరణ్, బి.అచ్చింనాయుడు, రాము, దినేష్, శివ తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాంబ ఆలయ వార్షికోత్సవం

ఎండాడ : జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని గల దుర్గానగర్‌లో దుర్గాంబ ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చినగోపీ, సంగు ఆనందరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రాష్ట్ర కబడ్డీ జట్టుకు కేజీబీవీ విద్యార్థిని

ఆనందపురం : ఇక్కడి కస్తూరిబా బాలికల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థిని ధనలక్ష్మి రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైంది. విశాఖలో జరుగుతున్న జిల్లా స్థాయి జట్టు నుంచి బాలిక ఎంపికైందని విద్యాలయం సిబ్బంది తెలిపారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: జయ జానకీ నాయక

కశ్యప దరఖాస్తులకు తుదిగడువు 15

భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా అమలుచేస్తున్న కశ్యప పథకంలో పింఛన్ పొందడానికి సెప్టెంబరు 15లోగా దరఖాస్తు చేసుకోవాలని భీమిలి నియోజకవర్గ ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ కో-ఆర్డినేటర్ రొంపిచెర్ల కృష్ణమాచార్యులు తెలిపారు. 65 సంవత్సరాలు పైబడిన వారు ఈ పథకానికి అర్హులన్నారు. అలాగే, భారతి స్కీమ్‌లో ఎల్‌కేజీ నుంచి పీజీ వరకూ విద్యనభ్యసిస్తున్న నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కూడా మంజూరుచేస్తోందన్నారు. అర్హత కలిగిన వారు తనను గాని లేదా 9701974927 ఫోన్ నంబర్‌లో సంప్రతించాలని విజ్ఞప్తి చేశారు.

ఐహెచ్‌ఆర్‌ఏ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా అనిల్



మధురవాడ : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉత్తరాంధ్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బండారు అనిల్‌కుమార్ నియమితులయ్యారు.మధురవాడకు చెందిన అనిల్‌కుమార్ జీవీ ఎంసీ ఐదోవార్డు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.అనిల్‌కుమార్‌ను ఐహెచ్‌ఆర్‌ఏ ఉత్తరాంధ్ర అధ్యక్షుడిగా ఐహెచ్‌ఆర్‌ఏ-ఇండియా అధ్యక్షుడు బి.పి. శుక్లా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పిళ్లా చిన్నారావుకు, జాతీయ అధ్యక్షుడు శుక్లాకు కృతజ్ఞతలు తెలిపారు. మానవహక్కులు కాపాడడంలో తనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అనిల్ కుమార్ తెలిపారు.

సామాజిక బాధ్యతగా న్యూస్ వెబ్‌సైట్

మధురవాడ : సామాజిక బాధ్యతగా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజలకు, పత్రికలకు వారధిగా న్యూస్ వెబ్‌సైట్‌ను క్రియేట్ చేసినట్లు మధురవాడ మిథిలాపురి వుడాకాలనీలో ఉన్న కోడ్‌నోవస్ స్టార్టప్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కంపెనీలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్లు పూజిత, శివప్రియ, హెచ్‌ఆర్ మానస లత మాట్లాడుతూ కంపెనీ ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా న్యూస్‌ను క్రియేట్ చేశామన్నారు.దీనికి సంబంధించిన ఇతర వివరాలకు 94933 93931, 83091 54347 మొబైల్ నంబర్లలో సంప్రతించాలని కోరారు.

తెగిపడిన విద్యుత్తు వైరుతో ట్రాఫిక్ జామ్

సాగర్‌నగర్: విద్యుత్తు వైరు తెగిపడడంతో సాగర్‌నగర్ బీచ్ రోడ్డులో భాట్టం శ్రీరామ్మూర్తి భవనం ఎదురుగా ఆదివారం ఉదయం ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఇటీవల కాలంలో విద్యుత్తు వైరు తెగిపడడం ఇది రెండో సారి. ఆ సమయంలో అటువైపు ఎవరూ రాకపోకలు సాగించకపోవడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్తు వైరు రోడ్డుకు అడ్డంగా తెగిపడడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. విద్యుత్తు శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వైరును తొలగించి పోల్‌కు తగిలించారు.

అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచా స్వాధీనం



భీమునిపట్నం: మండలం నిడిగట్టు పంచాయతీ నేరేళ్లవలస కాలనీలో అక్రమంగా నిల్వావుంచిన బాణసంచాను స్వాధీనం చేసుకుని, ఇరువురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఎస్.బాలసూర్యారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... అందిన సమాచారం మేరకు తనిఖీ చేయగా, సంబంధిత ఇంట్లో బాణసంచా నిల్వావుంచడమేకాకుండా, లైసెన్స్ లేకుండా భీమిలి ఎగువపేటకు చెందిన బాడితబోయిన గంగాధరరావు(37), తోట రాజు(35)లు బాణసంచాసామగ్రిని తయారుచేస్తున్నారని తెలిపారు. వెంటనే లక్ష రూపాయల విలువైన బాణసంచా సామగ్రిని సీజ్‌చేసి, నిందితులిరువురిని అరెస్టు చేశామని చెప్పారు. నిందితులపై పేలుడు పదార్థాల అక్రమ తయారీ, ఎదుటివ్యక్తుల ప్రాణహాని కలిగించేలా నివాసాల మధ్య బాణసంచా సామగ్రి తయారుచేయడంపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

హలో నేస్తం...బాగున్నావా..

90-91 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక

ఆనాటి గురువులకు సన్మానం

భీమునిపట్నం, ఆగస్టు 27:

వాళ్లందరూ భీమిలి మునిసిపల్ హైస్కూల్(జీవీఎంసీ పొట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాల)లో పూర్వ విద్యార్థులు.1990-91లో ఆ స్కూల్‌లో పదో తరగతి చదివారు. ఆదివారం అదే పాఠశాలలో వాళ్లందరూ 26 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకున్నారు. ఎంతోకాలం తర్వాత కలిసిన ఆ స్నేహితులు ఒకరినొకరు పలుకరించుకుని ఆనాటి విషయాలు జ్ఞప్తికి తెచ్చుకు న్నారు. క్షేమ సమాచారాలు, కుశలప్రశ్నలతో ఆనందంగా గడిపారు. ఆనాటి తమ గురువులైన జి.పెంటంనాయుడు, పి.అనురాధ, జి.రామారావు, డి.అప్పలనాయుడు,జె.శ్రీరాములునాయుడు, ప్రస్తుత ఆ హైస్కూల్ హెచ్‌ఎం సీహెచ్ సింహాచలంను ఘనంగా సన్మానించా రు. ఈ అపూర్వ కలయికకు ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా వాసుపల్లి కొండబాబు, కార్యదర్శిగా ధనాలకోటి శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారిగా రేగాని రవి, ఉపాధ్యక్షుడిగా డీవీవీ ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా ఎం.భానోజీరావు, అడ్వయిజర్‌గా ఎం.ప్రభాకరరావు వున్నారు. ఏటా కలుసుకోవాలని సమావేశంలో నిర్ణయించుకున్నారు.



సమావేశమైన జీవీఎంసీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

ఆనందంగా ఉంది

-ఎల్.హిమ బిందు, బెల్జియం



తన భర్త బెల్జియంలో మెకానికల్ ఇంజనీరుగా పనిచేస్తున్నందున అక్కడే వుంటున్నాము. ఈ విధంగా ఆనాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.

స్నేహితులను కలవడానికి వచ్చాను..

-ఎం.పెంటయ్య, ఖరగ్‌పూర్



ఆనందపురం తర్లువాడ గ్రామానికి చెందిన తాను ఈ పాఠశాలలోనే చదివి, ఖరగ్‌పూర్ ఎస్‌ఈ రైల్వేలో మెకానికల్ విభాగంలో పనిచేస్తున్నాను. ఎంతో కాలం తర్వాత అందిన సమాచారంతో సెలవు పెట్టుకుని వచ్చి స్నేహితులను కలుసుకున్నాను.

గురువులను సన్మానించుకున్నాం..

-వి.దేవి, వైజాగ్



వైజాగ్ వన్‌టౌన్‌లో వుంటున్నాను. మా భర్త ఫిషింగ్ బోట్ బిజినెస్. పాత స్నేహితులను కలుసుకుని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నాం. మా గురువులను సన్మానించుకున్నాం.

బై...బై...గణేశా..

•ఘనంగా గణపతి ప్రతిమల నిమజ్జనోత్సవాలు

తగరపువలస: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గణపతి నిమజ్జనోత్సవాలు ఆదివారం సాయంత్రం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంతంలో మెయిన్‌రోడ్డు, చిల్లపేట, విల్సన్‌పేట, కొత్తపేట తదితర ప్రాంతాల నుంచి ఊరేగింపులు ప్రారంభమయ్యాయి. కొత్తపేట బ్రాహ్మణ వీధిలో వడ్డాది అర్జున్, డి.శివసాయికుమార్, అడుసు సుబ్బారావు నంబూరి అర్జున్ తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భీమిలి సముద్రంలో నిమజ్జనోత్సవాన్ని రాత్రి వరకు కొనసాగించారు.

సాగర్‌నగర్: సాగర్‌నగర్ హెచ్‌ఐజీ టు పార్కులో ఏర్పాటుచేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాగర్‌నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేళతాళాలతో కాలనీలోని పురవీధులలో ఊరేగిస్తూ సాగర్‌నగర్ సముద్రతీరంలో నిమజ్జనం చేశారు.

ఎండాడ : స్థానిక దుర్గానగర్‌లో నాయుడు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న వినాయక మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

అసోసియేషన్ సభ్యులు వెంకటేష్, చెట్టుపల్లి రాంబాబు, మాదు రాజు, ఎండాడ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఉప్పాలూరి గోపీ పాల్గొన్నారు.



నిమజ్జనోత్సవానికి తీసుకెళ్తున్న కొత్తపేట వినాయక ప్రతిమ

మండపాల్లో కొలువు తీరిన గణనాథులు



మిథిలాపురి వుడాకాలనీలోని వైశాఖీ ఫార్చ్యూన్‌లో ఏర్పాటు చేసిన గణపతి

-మధురవాడ



జీరుపేటలో మట్టి వినాయక మండపం

-తగరపువలస

ఉద్యమ స్ఫూర్తితోనే సమస్యల పరిష్కారం సాధ్యం

ఎస్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వి.ఎ.సన్యాసిరావు

పద్మనాభం: ఉద్యమ స్ఫూర్తితోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని ఎస్‌టీ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వి.ఎ.సన్యాసిరావు చెప్పారు. పద్మనాభంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రోపాధ్యాయ సంఘం మండలశాఖ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఇటీవల బదిలీల విషయం అతి చిన్నదైనప్పటికీ పెద్ద స్థాయిలో ఉద్యమం చేయాల్సి వచ్చిందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పరిధిలోని ఉపాధ్యాయుల సమస్య పరిష్కార సాధనకు ప్రభుత్వం స్పందించేలా ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు. దీనిపై ఈనెల 29న నిర్వహించే ధర్నాకు, సెప్టెంబరు 1న నిర్వహించే మిలీనియం మార్చ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న రాష్ట్రోపాధ్యాయ సంఘాన్ని ఇంకా పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

దీనికోసం నిబద్ధత, నిజాయితీతో కూడిన నాయకత్వం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శామ్యూల్, పైడిరాజు, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణరావు, ఆర్.జగదీష్‌బాబు, హెచ్‌ఎంల అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీ, జడ్పీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.శంకరరావు, కామేశ్వరరావు, ఎం.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

నగరానికి చెందిన చిత్రకారుడు బాబీకి భారత్ గౌరవ్ అవార్డు



తంబిదురై నుంచి అవార్డు అందుకుంటున్న బాబీ

ఎంవీపీకాలనీ : వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచి దేశానికి పేరు తెస్తున్న వారికి సంస్కృతి యువ సంస్థ అందజేసే భారత్ గౌరవ్ అవార్డు నగరవాసికి దక్కింది. నగరానికి చెందిన చిత్రకారుడు బాబీ (అయలసోమయాజుల నరేష్‌బాబు)కు ప్రతిష్టాత్మకమైన భారత్ గౌరవ్ 2017 అవార్డు లభించింది. ఐసీసీఆర్, భారత విదేశీ వ్యవహారాల శాఖ సహకారంతో ఈనెల 13న న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ తంబిదురై చేతుల మీదుగా బాబీ ఈ అవార్డు అందుకున్నారు. నగరంలోని క్వాంట్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బాబీ ఈత, చిత్రలేఖనం, స్కేటింగ్, సైక్లింగ్, ట్రెక్కింగ్ తదితర అంశాలలో ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయనకు అవార్డు లభించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

ముగిసిన జిల్లా స్థాయి చెస్ పోటీలు



గెలుపొందిన విద్యార్థులు

విశాఖపట్నం (స్పోర్ట్స్): జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా అండర్-11 బాలుర, బాలికల చదరంగం పోటీలు ఆదివారం ముగిశాయి. బాలుర విభాగంలో సాయి నిఖిల్, అర్జున్ కృష్ణన్ సురేష్, బాలికల విభాగంలో ఎం.వర్షిణి, ఏ.స్వాతి విజేతలుగా నిలిచారు. వాగ్దేవి స్కూల్లో జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, ఆర్బిటర్ ఎంవీఎస్ ప్రసాద్, వంశీకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన నలుగురు క్రీడాకారులు కర్నూలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

మద్యం దుకాణాన్ని తరలించాల్సిందే..

ఆందోళన ఉధృతం చేసిన జ్ఞానాపురం వాసులు



మాట్లాడుతున్న రెవరెండ్ ఫాదర్ రాజేంద్ర

జ్ఞానాపురం: స్థానికంగా ఉన్న మద్యం దుకాణాన్ని తక్షణం తరలించాలని డిమాండ్ చేస్తూ జ్ఞానాపురం వాసులు, మహిళా మండలి ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు ఆదివారం ఇక్కడున్న మద్యం దుకాణం ఎదుట నినాదాలు చేశారు. వీరు చేపట్టిన ఉద్యమం ఆదివారానికి 69వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ రాజేంద్ర మాట్లాడుతూ మద్యం దుకాణాన్ని ఇక్కడి నుంచి తరలించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని చెప్పారు. మిషనరీ విద్యా సంస్థలు, చర్చిలున్న ఈ జంక్షన్‌లో మద్యం దుకాణం ఉండడం సబబుకాదన్నారు. స్థానిక నేతలు వై.మరియదాసు, ఇరోతి మరియదాసు, ఇరోతి చిన్నకుమార్, ఉదయ్‌కుమార్, వివేలాంగిణిరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వీరంతా చర్చి నుంచి ర్యాలీగా ఇక్కడికి తరలివచ్చారు.

క్యాంపస్‌లలో సందడి

- ఇంజనీరింగ్ కళాశాలలకు కంపెనీల రాక మొదలు
- మొదట ఐటీ, ఆ తరువాత కోర్ కంపెనీలు
- వచ్చే నెల మొదటి వారం నుంచి ఊపందుకోనున్న ఎంపికలు
- ప్రోగ్రామింగ్ నిపుణులకు తగ్గిన డిమాండ్

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం : ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రాంగణ ఎంపికలు మొదలయ్యాయి. డిసెంబర్ వరకు కంపెనీలు ఈ ప్రక్రియ నిర్వహిస్తాయి. తొలుత ఐటీ వాటి అనుబంధ, ఆ తరువాత కోర్ కంపెనీలు వస్తాయి. బీటెక్, ఎంటెక్ ఫైనలియర్ విద్యార్థులకు ఏటా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. పెద్ద కంపెనీల రాకకు సంబంధించి మూడు నెలల క్రితమే షెడ్యూల్ ఖరారైంది. ఇప్పటికే కొలువుల జాతర మొదలైనా సెప్టెంబర్ తొలి వారం నుంచి ఈ కార్యక్రమం ఊపందుకోనున్నది. తమ తమ కళాశాలలకు ఎక్కువ కంపెనీలు వచ్చేలా అప్పుడే యాజమాన్యాలు చేయాల్సిన అన్ని ఏర్పాట్లు చేశాయి. గడచిన మూడు, నాలుగేళ్ల రికార్డు పరిశీలిస్తే కళాశాల స్థాయి బట్టి ఐదు నుంచి 60 కంపెనీల వరకూ వచ్చే అవకాశాలు వున్నాయి. చిన్నపాటి కంపెనీ నుంచి టెక్ మహీంద్రా, టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి సంస్థలు కూడా వస్తాయి. ఇంకా ప్రపంచంలో ఐటీ దిగ్గజాలు గూగుల్, ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు కూడా కొన్ని కళాశాలలకు రానున్నాయి. అయితే పెద్ద కంపెనీల విషయంలో కళాశాలలు గోప్యత పాటిస్తున్నాయి. బయటకు చెప్పడానికి ఆ కంపెనీలు కూడా ఇష్టపడవు. కాగా మొత్తం ప్లేస్‌మెంట్స్‌లో ఐటీ కంపెనీలదే సింహభాగం. అయితే ఈ ఏడాది ఐటీ రంగంలో ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రభావంతో ఐటీ కంపెనీలకు ఆర్డర్లు తగ్గాయి. ప్రధానంగా ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టులపై ట్రంప్ కఠినంగా వుండడంతో భవిష్యత్తులో ఏం జరుగుతుందనేది ఇప్పటికీ స్పష్టత రావడం లేదని ఐటీ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఐటీ కంపెనీలు ప్రస్తుత సీజన్‌లో నియామకాలపై కొంత ఆచితూచి వ్యవహరించనున్నట్టు ఇప్పటికే సంకేతాలు అందించాయి. దీనికితోడు ఐటీలో ఆటోమేషన్ రావడంతో ప్రోగ్రామింగ్ చేసే నిపుణుల అవసరం వుండదు. వేల మంది ప్రోగ్రామర్లు చేసే పనిని ఆటోమిషన్‌తో చేపడతారు. ఈ నేపథ్యంలో కంపెనీలు సిబ్బందిని తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నాయి.

ఇక ప్రోగ్రామింగ్ కాకుండా మిగతా పనులకు ఇంజనీరింగ్ విద్యార్థులకు బదులు డిగ్రీ విద్యార్థులను వినియోగించాలని కంపెనీలు నిర్ణయించి ఆ దిశగా అడుగులేస్తున్నాయి. ఇందుకు అనుగుణంగానే గత ఏడాది డిగ్రీ విద్యార్థులను భారీగా రిక్రూట్ చేసుకున్నాయి. అదే ట్రెండ్ ఈ ఏడాదే కాదు...భవిష్యత్తులో కొనసాగుతుందని ఐటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ఈ ఏడాది ప్లేస్‌మెంట్లు 30 శాతం తక్కువగా వుంటాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అదే జరిగితే ప్రతి కళాశాలలో ఆ మేరకు ఉద్యోగ నియామకాల్లో కోత వుంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని అధిగమించాలంటే పెద్ద కంపెనీలపైనే ఆధారపడే విధానానికి స్వస్తిచెప్పాల్సిన అవసరం వుందని ఏయూకు చెందిన సీనియర్ ఆచార్యుడొకరు తెలిపారు. చిన్న కంపెనీ నుంచి పెద్ద కంపెనీ వరకు ప్రతి సంస్థ ప్లేస్‌మెంట్‌కు హాజరయ్యేలా కళాశాలల యాజమాన్యాలు ప్రయత్నించకపోతే భారీ మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. టూ టైర్ సిటీల్లో ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీలు తక్కువ వేతనాలు ఇస్తుంటాయి. కేవలం ఐటీ కంపెనీలే కాకుండా బీపీవోలపై దృష్టిసారించాయి. వందల మందికి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలతోపాటు కనీసం పది మందికి ఉపాధి ఇచ్చే చిన్న సంస్థలను ఆహ్వానించడం వల్ల ఎక్కువ మంది ప్లేస్‌మెంట్లు కల్పించవచ్చునని అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఫైనలియర్ విద్యార్థులకు పలు కళాశాలలు మిడ్ పరీక్షలు నిర్వహించగా మరి కొన్ని కళాశాలలు వచ్చే నెల తొలివారంలో చేపడుతున్నాయి. ఈ పరీక్షలు ముగిసిన తరువాత ప్లేస్‌మెంట్స్ ముమ్మరంగా జరగనున్నాయి.

సబ్జెక్టుపై విద్యార్థులు దృష్టి సారించాలి



క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఉద్యోగం సంపాదించాలంటే ప్రతి విద్యార్థి సబ్జెక్టుపై దృష్టిపెట్టాలి. ఆంగ్ల పరిజ్ఞానం ఒక్కటే సరిపోదు. దాంతో పాటు సబ్జెక్టుపై పట్టు బిగించాలి. ఇంటర్వ్యూల్లో సబ్జెక్టును విశ్లేషణాత్మకంగా చెప్పగలిగితే ఉద్యోగంతోపాటు మంచి ప్యాకేజీ దొరుకుతుంది. ఏ గ్రూప్ విద్యార్థులు ఆ గ్రూప్‌నకు సంబంధించి అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఇప్పటికే కొన్ని విభాగాలలో ప్లేస్‌మెంట్‌కు అవసరమయ్యే శిక్షణ అందిస్తున్నాం. తొలుత ఐటీ కంపెనీలు తరువాత కోర్ కంపెనీలు ఏయూకు రానున్నాయి. కొన్ని పెద్ద కంపెనీలు షెడ్యూల్ ఇచ్చాయి.

- ఆచార్య పీఎస్ అవధాని, ప్రిన్సిపాల్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల

కోత ప్రభావం నుంచి బయటపడాలి



ఈ ఏడాది ప్లేస్‌మెంట్స్‌లో 30 శాతం కోత వుండే అవకాశం వుంది. అంతర్జాతీయంగా మన దేశ కంపెనీలకు ఆర్డర్లు తగ్గాయి. ప్రోగ్రామింగ్‌లో ఆటోమేషన్‌తో ఇంజనీరింగ్ బదులు డిగ్రీ విద్యార్థులను కంపెనీలు రిక్రూట్ చేసుకుంటున్నాయి. తక్కువ వేతనం, నాలుగైదు సంవత్సరాలు కంపెనీల్లోనే వుండే అవకాశం వున్నందున డిగ్రీ విద్యార్థులపై మొగ్గుచూపుతున్నాయి. దీనిని అధిగమించడానికి పెద్ద కంపెనీలపైనే ఆధారపడకుండా ఉద్యోగం ఇస్తామని ముందుకు వచ్చే ప్రతి కంపెనీని ఆహ్వానించి కళాశాలలకు రప్పించాలి. ఐదో పదో ఉద్యోగాలు అని చూడకుండా ప్లేస్‌మెంట్లు నిర్వహిస్తే అర్హత కలిగిన ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థికి న్యాయం జరుగుతుంది.

- ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి, ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి

ఓటుపై యువత నిరాసక్తత!

- ఫలించని స్పెషల్ డ్రైవ్
- జిల్లాలో 18-19 సంవత్సరాల వయసు కలిగినవారు 92 వేల మంది వున్నట్టు గుర్తింపు
- నెల రోజులు ప్రత్యేక కార్యక్రమం చేపడితే వచ్చింది 12,946 దరఖాస్తులే
- నగరంలో మరీ దారుణం

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం : ఓటర్ల నమోదు కార్యక్రమానికి స్పందన కొరవడింది. జిల్లా యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపట్టినా ఆశించిన ఫలితం కనిపించలేదు. నగరంతోపాటు మొత్తం 43 మండలాల్లో మొత్తం 1.1 లక్షల మంది అర్హతగల వారు ఓటు నమోదు చేసుకోలేదని ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పల్స్ సర్వేలో తేలింది. ఇందులో సుమారు 92 వేల మంది 18 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగినవారు వున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ కొత్తగా నమోదు, మార్పులు, చేర్పులకు ఎన్నికల కమిషన్‌ను అనుమతి కోరారు. కమిషన్ అనుమతించడంతో జూలై 1 నుంచి నెల రోజులపాటు జిల్లాలోని 925 పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. అయితే గ్రామస్థాయిలో కార్యదర్శులు, మండల స్థాయిలో అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదు చేయించేందుకు యత్నించినా ఆశించిన స్థాయిలో యువతీ,యువకులు ముందుకురాలేదు.

జిల్లాలో 92,000 మంది 18, 19 ఏళ్ల వయస్సున్న యువకుల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేశారు. యువకులను ఓటర్లుగా నమోదు చేయించడంలో కీలకపాత్ర పోషించాలని 140కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, ఇతరత్రా కళాశాలల యాజమాన్యాలను స్వయంగా కలెక్టర్ కోరినా పట్టించుకున్నవారే కరువయ్యారు. జిల్లాలో జూలై నెలాఖరు నాటికి కొత్తగా ఓటు నమోదుకు 35,150 మంది ఫారమ్ 6 అందజేయగా అందులో 18, 19 వయస్సుగలవారు కేవలం 12,946 మంది మాత్రమే వున్నారు. అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో 92 వేల మందిలో 79,954 మంది యువకులు ఓటు నమోదుకు దూరంగానే వుండిపోయారు. వాస్తవానికి యువతను ఓటర్లుగా నమోదు చేయాలన్న లక్ష్యంతోనే జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కాగా ఓటరు జాబితా నుంచి తొలగింపు కోరుతూ ఫారమ్ 7 కింద 19,154 మంది దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా ఓటరు జాబితాలో తప్పుల సవరణ కోరుతూ 11,002 మంది ఫారమ్ 8 సమర్పించారు. ఇక ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి ఓటరు జాబితాలో పేరు బదిలీకి ఫారమ్ 8ఏ దరఖాస్తులు 2,062 అందాయి. దీంతో జిల్లాలో పెద్ద సంఖ్యలో ఇంకా యువ కుల పేర్లు నమోదు జరగాల్సి వుందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. మరోసారి ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా కొంతకాలం పాటు ఆన్‌లైన్ విధానంలో ఓటు నమోదుకు అన్ని కళాశాలల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

గాజువాక నియోజకవర్గంలో తక్కువ నమోదు

జిల్లాలో 15 అసెంబ్లీ స్థానాలు వుండగా ఒక్కో నియోజకవర్గ పరిధిలో 5 వేల మంది నుంచి 8 వేల మంది యువతీ, యువకులు ఓటు నమోదు చేయించుకోవాల్సి వుండగా చాలా తక్కువ దరఖాస్తులందాయి. జూలైలో జిల్లా ఎన్నికల విభాగం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గంలో కేవలం 268 మంది మాత్రమే ఓటు నమోదుకు ముందుకొచ్చారు. అనకాపల్లిలో 282, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో 286 మంది, విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 301, విశాఖ తూర్పులో 344, విశాఖ పశ్చిమలో 537 మంది, అరకులోయలో 723 మంది, పెందుర్తిలో 669, భీమిలిలో 791, పాడేరులో 898, చోడవరంలో 926, మాడుగులలో 913, పాయకరావుపేటలో 1679 మంది, ఎలమంచిలిలో 1875, నర్సీపట్నం నియోజకవర్గం నుంచి 2,454 దరఖాస్తులు మాత్రమే అందాయి.

ముగిసిన డీఆర్ఎం కప్ స్విమ్మింగ్ పోటీలు



పూల్‌లో దూకుతున్న స్విమ్మర్లు

విశాఖపట్నం (స్పోర్ట్స్): తూర్పుకోస్తారైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తేరు డివిజన్ శాఖ ఒక్క రోజు పాటు నిర్వహించిన రెండో డీఆర్ఎం కప్ జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలు ఆదివారం ముగిశాయి. రైల్వే స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో గ్రూప్-1, 2, 3 కేటగిరిల్లో స్విమ్మర్లు పోటీపడ్డారు. సాయంత్రం జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి వాల్తేరు డివిజన్ డీఆర్ఎం ముకుల్ శరణ్ మధుర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు, ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్, సీనియర్ డీపీవో డాక్టర్ సక్సీర్ హుస్సేన్, ఇతర అధికారులతోపాటు జిల్లా స్విమ్మింగ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో మరో రెండు కోర్టులు

అనకాపల్లిటౌన్, ఆగస్టు 27: స్థానిక కోర్టుల సముదాయంలో మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులను ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జునరెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం స్థానిక న్యాయమూర్తి పర్యవేక్షణలో కొనసాగుతున్న రెండు కేసుల విచారణను ఆయన తిలకించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

- సమగ్ర సమాచారమందించడంలో అధికారుల నిర్లక్ష్యం
- హెల్త్‌కార్డు రెన్యువల్ చేసేందుకు నిరాకరణ

మందులు అందక ఇబ్బందులు పడుతున్న రోగులు

- హెల్ప్‌లెస్‌గా సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్
- కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు చుక్కలు
- సిబ్బంది వ్యవహారశైలితో రోగుల తీవ్ర ఇక్కట్లు



వైద్యం..పూజ్యం

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసి రిటైరైన ఉద్యోగులకు వైద్యాన్ని అందించేందుకు నగరంలో ఏర్పాటు చేసిన సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ హెల్ప్‌లెస్ సెంటర్‌గా తయారైంది. నగరంలో కేంద్ర ప్రభుత్వ మాజీ ఉద్యోగులకు వైద్యాన్ని, మందులను అందించడంతోపాటు వైద్యపరంగా వారికి కావల్సిన ఇతర సహాయాన్ని అందించాల్సి ఉంటుంది. అయితే, ఇక్కడి అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. హెల్త్ కార్డుల రెన్యువల్ పేరుతో మందులను కూడా అందించడం లేదని, 94 ఏళ్ల వయసులో హైదరాబాద్‌కు వెళ్లమని చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రిటైర్డ్ ఉద్యోగి సీఎస్ రావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనతోపాటు ఎంతోమంది ఇలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఇబ్బందులను తొలగించేందుకే..

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ ద్వారా కేంద్ర సర్వీసుల్లో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఇక్కడ వైద్యాన్ని అందిస్తారు. విశాఖలో కేంద్ర సంస్థలు అధికంగా ఉండడం, వందల సంఖ్యలో ఉన్న మాజీ ఉద్యోగులకు మేలు చేసేందుకు ఇక్కడ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ఏర్పాటుకు ముందు వరకు ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ మాజీ ఉద్యోగులంతా హైదరాబాద్‌కు వెళ్లి చికిత్స పొందేవారు. అయితే, వృద్ధాప్యంలో అంత దూరం అనారోగ్యంతో ప్రయాణించడం వల్ల పలురకాల ఇబ్బందులకు గురవుతుండడాన్ని పలువురు ఎంపీ హరిబాబు దృష్టికి తీసుకురావడంతో ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ కేంద్రాన్ని విశాఖలో ఏర్పాటు చేయించారు. సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుతో ఇక్కడి ఉద్యోగులు తమ కష్టాలు తీరుతాయని ఎంతగానో ఆనందించారు. అయితే, ఇక్కడి సిబ్బంది నిర్వాకం, నిర్లక్ష్యంతో పలువురు రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సీజీహెచ్ కార్డు రకాలు..

సీజీహెచ్ఎస్ హెల్త్‌కార్డులను పలు రంగులతో అందిస్తున్నారు. సర్వీసుల్లో ఉన్నవారికి బ్లూ కలర్, మెంబర్ ఆఫ్ పార్లమెంట్‌కు రెడ్ కలర్, పింఛన్‌దారులకు గ్రీన్ కలర్, అటానమస్ బాడీస్‌కు చెందినవారికి ఎల్లో కలర్‌లో కార్డులను అందిస్తున్నారు. ఆయా కార్డులను పొందేవారు తమ అవసరాలను బట్టి కొంత కాల పరిమితి మేరకు తీసుకుంటారు. కాలం పూర్తయినమీదట వాటిని రెన్యువల్ చేయించుకోవడం ద్వారా వైద్య సేవలను పొందేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఇక్కడి అధికారులు కార్డుల రెన్యువల్ పేరుతో రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆయా హెల్త్ కార్డులను రెన్యువల్ చేసేందుకు ఇక్కడ అవకాశమున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ వెళ్లి రెన్యువల్ చేసుకుంటేనే మందులను అందిస్తామని చెప్పి పలువురు రోగులకు కొద్దిరోజులుగా మందులను అందించక పోవడంతో వారంతా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, కార్డుల రెన్యువల్, మందుల కొనుగోలు, ఇతర అధికారాలన్నీ వెల్‌నెస్ సెంటర్లోని అధికారులు చేయవచ్చని, క్షణంలో హెల్త్‌కార్డును రెన్యువల్ చేసి అందించవచ్చని చెబుతున్నారు. అయితే, ఆస్పత్రి సీఎంవో దీనిపై వివరణ అడిగేందుకు వెళ్లగా, మాట్లాడేందుకు కూడా అంగీకరించకపోవడం శోచనీయం. హెల్త్‌కార్డుల రెన్యువల్ చేయకపోవడంతో ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు చెబుతున్నారు.

నాకేదైనా జరిగితే అధికారులదే బాధ్యత

- సీఎస్‌రావు, విశ్రాంతి కేంద్ర ఉన్నతాధికారి

గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాను. సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌కు వెళితే హెల్త్‌కార్డ్ గడువు పూర్తయిందని, రెన్యువల్ చేయించుకుంటేనే మందులు ఇస్తామన్నారు. రెన్యువల్‌కు హైదరాబాద్ వెళ్లమని చెబుతున్నారు. 94ఏళ్ల వయసులో హైదరాబాద్ వెళ్లి హెల్త్ కార్డు రెన్యువల్ చేయించుకోవడం సాధ్యమవుతుందా? అటువంటప్పుడు ఈ సెంటర్ పెట్టడం వల్ల ఉపయోగం ఏమిటీ? ఎంపీ హరిబాబు దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లాను. బ్రిటీష్ కాలం నాటి నిబంధనలతో మనకు న్యాయం జరగదు. వారం రోజుల నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాను. మందులు అందించకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాను. నాకేదైనా జరిగితే వెల్‌నెస్ సెంటర్ అధికారులదే బాధ్యత.



కార్మికుడికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రమణమూర్తి

ఆరోగ్యంతోనే మెరుగైన పనితీరు

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: ఆరోగ్యంగా ఉంటే మెరుగ్గా పనిచేయగలుగుతామని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జీవీఎంసీ జోన్-2 పరిధిలోని పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బందికి జీవీఎంసీ- కళా ఆస్పత్రి యాజమాన్యం సంయుక్తంగా ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం కఠినమైన విధి నిర్వహణలో వుండే కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కూడా అత్యంత ప్రధానమన్నారు. అయితే చాలామంది కార్మికులకు దీనిపై అవగాహన లేకపోవడంతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిని అధిగమించేందుకు వీలుగా కళా ఆస్పత్రి సహకారంతో కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, ఎక్స్‌రే, స్కానింగ్ వంటివి చేయాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతానికి జోన్-2 పరిధిలోని సిబ్బంది, కార్మికులకు పరిమితం చేసినప్పటికీ దశలవారీగా మిగిలిన జోన్ల సిబ్బందికి కూడా ఉచిత వైద్యపరీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ హేమంత్, ఏడీసీ(జనరల్)మూర్తి, జోన్-2 జడ్సీ నల్లనయ్య, ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ పీవీ రమణమూర్తి పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

ఆశీల్‌మెట్ట: తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమైక్యభారతి ఆధ్వర్యంలో మద్దిలపాలెం కూడలిలో గల తెలుగుతల్లి విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మోపిదేవి విజయగోపాల్ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం జరగనున్న తెలుగుభాషా దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ దుగ్గిరాల విశ్వేశ్వరంగారావు, సమైక్య భారతి రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొండ రంగారావు, కొణతాల రాజ, రాష్ట్ర కన్వీనర్ కన్నయ్య, కిలాన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరించిన దృశ్యం



బొమ్మపై చిన్నారుల సవారీ..



పిల్లల ఆటలను తిలకిస్తూ..

సాయంకాలం.. సాగరతీరం

బీచ్ రోడ్డు : ఆదివారం వచ్చిందంటే...నగరవాసులు సాగరతీరానికి చేరుకుంటారు. సాయంత్రం వేళ పిల్లాపాపలతో సరదాగా గడిపేందుకు ఈ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. సముద్ర హోయలు.... కెరటాల హోరులు...పిల్లల కేరింతల నడుమ చక్కటి కాలక్షేపం పొందుతారు. ఇక ఆర్‌కే బీచ్‌కు అభిముఖంగా ఉన్న పార్కులోని కట్టడాలు పిల్లలకు ఆటవిడుపుగా ఉపయోగపడుతున్నాయి. వారు ఆ కట్టడాలపై ఆటలాడుకుంటుంటే పెద్దలు ఫొటోలు తీసుకుని మురిసిపోతుంటారు.



సాగరకన్యలతో ఫొటోలు దిగుతూ..


కోస్టుగార్డు ప్రధాన కార్యాలయం ద్వారం

విస్తరణ దిశగా రక్షణ విభాగం

ఏ నగరానికైనా సాగర తీరం అందాల ఆభరణం...అలల హోరు మత్తెక్కిస్తుంది... కెరటాల సవ్వడి గిలిగింతలు పెడుతుంది... ఆటు పోట్లు జీవిత గమనంలో లోటుపాట్లకు సాక్ష్యంగా కనిపిస్తుంటాయి. అందుకే తీరప్రాంత నగరాలకు అంతక్రేజ్. సముద్రం ఒడ్డున ఉన్న విశాఖ నగరం దేశంలోని క్రేజీ నగరాల్లో ఒకటి. ఇంతవరకు బాగానే ఉన్నా తీరనగరాల భద్రతా ఓ సవాలే. పైగా పారిశ్రామిక కేంద్రాలైన విశాఖ వంటి నగరాల భద్రత మరింత సవాల్. తీరప్రాంత భద్రత కోసం నియుక్తమైనదే కోస్టుగార్డు. విశాఖ కేంద్రంగా పనిచేస్తున్న కోస్టుగార్డు విభాగం అవసరాలు పెరుగుతుండడంతో ఆ విభాగం ప్రస్తుతం విస్తరణ పనుల్లో బిజీగా ఉంది.



- అదనపు సౌకర్యాలు సమకూర్చుకుంటున్న కోస్టుగార్డు
- పనుల కోసం పోర్టు నుంచి 20 ఎకరాలు సేకరణ
- స్కూళ్లు, కళాశాలల మైదానాల ద్వారా మరింత స్థలం
- కార్యాలయ భవనాలతోపాటు సిబ్బంది నివాస గృహాల పెంపు
- రిక్రూట్‌మెంట్, శిక్షణ అవసరాలకు ప్రత్యేక ఏర్పాట్లు

మల్కాపురం: విశాఖనగరం పారిశ్రామికంగా విస్తరించిన నేపథ్యంలో భద్రత కీలకంగా మారింది. ముఖ్యంగా తీరప్రాంతం కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. దేశవ్యాప్తంగా తీరభద్రతను పెంచే నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విశాఖ కోస్టుగార్డు ప్రాంగణాన్ని మరింత సురక్షితమైన ప్రాంతంగా విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం పోర్టు, ఇతర సంస్థల స్థలాలను దాదాపు 30 ఎకరాల వరకు సేకరించి విస్తరణ పనులు చేపట్టేపనిలో ఉంది. ఇండియన్ కోస్ట్ గార్డు (భారత తీరప్రాంత) రక్షణ దళం అవసరం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ప్రస్తుతం తీరప్రాంత రక్షణ దళం ప్రధాన కార్యాలయం మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గానగర్‌కు వెళ్లే మార్గంలో ఉంది. ప్రస్తుతం పెరిగిన అవసరాలు, రిక్రూట్‌మెంట్ అవసరాలు, స్టాఫ్ నివాస గృహాలు, కార్యాలయాలు తదితర అవసరాలను పెంచాల్సిన పరిస్థితి కూడా ఏర్పడింది.

ఈ కారణంగానే దాదాపు 30కి పైగా ఎకరాల్లో కోస్టుగార్డు విభాగం విస్తరణ పనులను శరవేగంగా చేపడుతోంది. ఇందుకోసం పోర్టు, ఇతర సంస్థల ఖాళీ స్థలాలను తీసుకుని పనులు ప్రారంభించింది. ముఖ్యంగా మల్కాపురం పోర్టు క్వార్టర్స్, కళాశాల, పాఠశాల స్థలాలతోపాటు మల్కాపురం ఎస్సీ కాలనీని ఆనుకుని ఉన్న 20 ఎకరాల పోర్టు స్థలాన్ని తీసుకుంది. ఇప్పటికే మల్కాపురం పోర్టు క్వార్టర్స్‌లో నిర్మాణాలను మొదలు పెట్టారు. గతంలో ఇక్కడ ఉన్న నిర్మాణాలన్నింటినీ పూర్తిగా నేలమట్టం చేశారు. పూర్తిస్థాయి రక్షణ ఏర్పాట్లు చేసి పనులు ప్రారంభించారు. మల్కాపురం ఎస్సీ కాలనీని ఆనుకుని ఉన్న పోర్టు స్థలం స్వాధీన ఒప్పందం పూర్తయినా ఇంకా ఆ ప్రాంతంలో పనులు మొదలు కాలేదు. విస్తరణ పనులన్నీ ప్రారంభమైతే ఈ ప్రాంతం మరింత కీలకంగా మారుతుంది. ఇప్పటికే ఎక్కడికక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి నిఘా ఎక్కువ చేశారు. గతంలో ఇక్కడ ఒక్క ప్రధాన కార్యాలయమేకాకుండా ఉద్యోగులు ఉండడానికి కార్యాలయం పక్కనే నివాసాలను ఏర్పాటు చేశారు. ఇప్పుడు నివాసాల సంఖ్యను మరింత పెంచుతున్నారు.

ప్రత్యేక రిక్రూట్‌మెంట్ కేంద్రం

భద్రతా అవసరాల నేపథ్యంలో రిక్రూట్‌మెంట్లు కీలకం కానున్నాయి. ఏటా కొత్త సిబ్బందిని తీసుకోవాల్సిన అవసరం తప్పనిసరి. ఇప్పటికే కోస్టుగార్డు కార్యాలయంలోనే రిక్రూట్‌మెంట్ పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంటారు. తాజా ఏర్పాట్లలో భాగంగా ప్రత్యేక రిక్రూట్‌మెంట్ కేంద్రం, శిక్షణ కేంద్రంతోపాటు ఇతరత్రా సదుపాయాలను కల్పించే ప్రయత్నం జరుగుతోంది.


కోస్టుగార్డు ప్రధాన కార్యాలయానికి వెళ్లే మార్గం


పోర్టుక్వార్టర్స్ స్థలం వద్ద ఏర్పాటుచేసిన కోస్టుగార్డు బోర్డు


పోర్టుక్వార్టర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన కోస్టుగార్డు కార్యాలయం బోర్డు


మల్కాపురం పోర్టు క్వార్టర్స్‌లో నిర్మాణ పనుల కోసం జరుగుతున్న తవ్వకాలు

అంధత్వంపై దృష్టి పెడదాం


సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. శరీరంలోని అవయవాలన్నింటిలో నేత్రాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలన్నా...జీవనం సాఫీగా సాగాలన్నా కంటి చూపు ఎంతో అవసరం. అయితే చాలామంది చూపు లేక అంధత్వంతో జీవితాలను వెళ్లదీస్తున్నారు. జిల్లాలో సుమారు 30 శాతానికిపైగా ప్రజలు వివిధ రకాల కంటి సంబంధిత సమస్యలతోనూ, సుమారు పది శాతం మంది అంధత్వ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అటువంటి వారి జీవితాల్లో వెలుగులు నింపడం నేత్రదానంతోనే సాధ్యం. ప్రజల్లో నేత్రదానం, కంటి సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం.

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

- జిల్లాలో 10 శాతం మంది అంధత్వ సమస్యలతో సతమతం
- చూపు లేక జీవితాల్లో అంధకారం
- నేత్రదానంతోనే వెలుగులు
- అవగాహన లేక, అపోహలతో ముందుకురాని జనం
- ప్రజల్లో చైతన్యానికి స్వచ్ఛంద సంస్థల కృషి
- జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పక్షోత్సవాలు

నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా...





ఎవరైనా నేత్రదానం చేయొచ్చు

నేత్రదానం ఎవరైనా చేయవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. కళ్లజోడు పెట్టుకునేవారు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం వ్యాధులతో బాధపడేవారు, కంటి శుక్లాల ఆపరేషన్ చేయించు కున్నవారు కూడా నేత్రదానం చేయవచ్చు. కార్నియా స్వచ్ఛంగా ఉన్న ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయవచ్చు.

దేశంలో ఏటా సుమారు రెండు లక్షల మంది కంటి చూపును కోల్పోతున్నట్టు పలు సర్వేల్లో వెల్లడైంది. జిల్లాలో కూడా సుమారు 30 శాతం మంది వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 5-10 శాతం మంది ప్రజలు కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు. అటువంటి వారికి దృష్టిని ప్రసాదించేందుకు నేత్రదానం ఒక్కటే మార్గం. అయితే ప్రజల్లో నేత్రదానం పట్ల అవగాహన లేకపోవడం తో జిల్లాలోని కొన్ని వందల మంది అంధత్వంతోనే జీవితాలను వెల్లదీస్తున్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పలు స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో నేత్రదానంపై అవగాహన కలిగిస్తూ చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాయి.

కార్నియా అంధత్వం అంటే..

కంటి చూపును కోల్పోయేలా చేస్తున్న వాటిలో ప్రధానమైనది కార్నియా అంధత్వం. కేటరాక్ట్, గ్లకోమా వంటి వాటి వల్ల కూడా చాలా మందిలో కంటిచూపు పోతున్నప్పటికీ నేత్రదానం ద్వారా కార్నియా అంధత్వంతో దృష్టిని కోల్పోయిన వారికి మాత్రమే దృష్టిని ప్రసాదించే అవకాశముంది. కనుపాపపై అద్దంలా ఉండే పొరని కార్నియా అంటారు. ఈ పొర ఏదైనా వ్యాధి వల్ల గానీ, గాయం వల్లగానీ పాడైతే కంటి చూపు తగ్గిపోయి పూర్తిగా దృష్టిలోపం వచ్చే అవకాశముంది. వీరికి నేత్రదానంతోనే తిరిగి దృష్టిని ప్రసాదించవచ్చు. పోషకాహార లోపం, అంటువ్యాధులు, రసాయనిక చర్యల వల్ల జరిగే ప్రమాదాలు, వంశపారంపర్యం, ఆపరేషన్ తరువాత వచ్చే ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా కార్నియా అంధత్వం బారినపడే అవకాశముంది. నేత్రదానం చేసిన వారి కార్నియా మార్పిడితోనే అటువంటివారిలో దృష్టిని తీసుకువచ్చే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

నేత్రదానంలో భాగస్వాములను చేసేలా..

జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏటా నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ నేత్రదానంలో భాగస్వాములను చేసేలా అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రధానంగా నేత్రదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను నివృత్తి చేయడంతో పాటు నేత్రదానం వల్ల ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్న విషయాన్ని తెలియజేస్తారు.


నేత్ర పరీక్షలు తప్పనిసరి

జిల్లాలో అధిక శాతం పిల్లల్లో నల్లగుడ్డు సమస్యలు కనిపిస్తున్నట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు. టీవీని అధికంగా చూడడం, తలనొప్పితో బాధపడడం, ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు కూర్చునేవారిలో కార్నియా (నల్లగుడ్డు) అంధత్వం వస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. 45 ఏళ్లు పైబడినవారు, కంటికి దెబ్బలు తగిలినవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

పెరుగుతున్న అవగాహన

గతంతో పోలిస్తే రెండేళ్లుగా జిల్లాలో నేత్రదానం చేస్తున్నవారి సంఖ్య కొంత పెరిగినట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు. ఏటా రెండు వేలకుపైగా కార్నియాలను సేకరిస్తున్నారు. మోహిసిన్ ఐ బ్యాంక్, ఇతర స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కలిగిస్తూ కార్నియాలను సేకరిస్తున్నాయి. నేత్రదానం చేయాలనుకునేవారు 0891-2552544, 2511238, 9849903068 నంబర్లను సంప్రతించవచ్చు.

కార్నియా మాత్రమే సేకరణ



మృతి చెందిన వ్యక్తి నుంచి కార్నియాను మాత్రమే సేకరిస్తారు. కనుగుడ్డును కాదు. నేత్రదానం చేస్తే పూర్తిగా కంటిని తీసుకుపోతారేమోనని ప్రజల్లో అపోహలు ఉండడం వల్ల నేత్రదానానికి దూరంగా ఉంటున్నారు. దీనిని పూర్తిగా విడనాడాలి. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఈ విధంగా ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపడుతోంది. జిల్లాలో సుమారు 45 లక్షల మంది జనాభా ఉన్నారు. ప్రతి నిత్యం ప్రమాదాలు, ఇతర కారణాల వల్ల ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు. సంబంధిత కుటుంబ సభ్యులు నేత్ర బ్యాంకులకు సమాచారం అందిస్తే వారి ఆమోదం మేరకు శస్త్ర చికిత్సలను నిర్వహించి కార్నియా(నల్లగుడ్డు)ను సేకరిస్తారు. కంటికి ఎటువంటి గాట్లు పడవని, కుటుంబ సభ్యుల ఇష్టం మేరకు దాతల వివరాలను గోప్యంగా ఉంచడమో, బహిరంగపరచడమో చేస్తారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం



నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను చేపడుతున్నాం. పదిహేను రోజుల పాటు అన్ని వర్గాల ప్రజలను కలిసి నేత్ర దానం గురించి వివరిస్తున్నాం. విద్యార్థులతో కలిసి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. జిల్లాలో 5-10 శాతం మంది కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు. అయితే ఆ స్థాయిలో నేత్రదానం చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రమాదాలు, ఇతర కారణాల వల్ల చనిపోతున్న వారిలో పది శాతం మంది నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చినా జిల్లాలో అంధత్వాన్ని నివారించవచ్చు. దీనిపై ప్రజల్లో అవగాహన పెరగాలి.

- డాక్టర్ వైవీఎల్ నరసింహం,
సూపరింటెండెంట్, ప్రాంతీయ కంటి ఆస్పత్రి


రైల్వే స్టేషన్‌లో క్యాష్‌లెస్ భేష్

తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ ప్రధాన విశాఖ రైల్వే స్టేషన్‌లో డిజిటల్ రైల్ వ్యవస్థను పటిష్ఠం చేశారు. డిజిటల్ రైల్ వ్యవస్థ ద్వారా రైల్వే స్టేషన్‌లో నగదు చెల్లింపులకు స్వస్తి పలికి పూర్తి స్థాయిలో ఈ- వాలెట్స్ ద్వారా చెల్లింపులు చేపట్టారు. దీంతో ప్రయాణికులు చిల్లర సమస్య నుంచి బయటపడడమే కాకుండా అమ్మకందారులు ఒక్కపైసా కూడా అధికంగా వసూలు చేయకుండా కట్టుదిట్టం అయింది. దీంతో కార్డుల ద్వారా రూ.ఐదు నుంచి వందల రూపాయల విలువైన వస్తువులు కొనుగోలు చేయవచ్చు. కాగా తూర్పుకోస్తా రైల్వే జోన్‌లో నగదు రహిత చెల్లింపులకు శ్రీకారం చుట్టిన తొలి రైల్వే స్టేషన్‌గా విశాఖ గుర్తింపు పొందడం విశేషం. - విశాఖపట్నం

అదనపు ధరలకు చెక్

ఈ-వ్యాలెట్ చెల్లింపుల ద్వారా అనధికార అదనపు ధరలకు చెక్ పడింది. రైల్వే శాఖ నిర్ణయించిన ధరలకన్నా ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసే స్టాల్స్ వ్యాపారుల్లో ఇప్పటికే అనూహ్య మార్పులు వచ్చాయి. ఇటీవల ఫిర్యాదులు ఎక్కువ కావడంతో జరిమానాల బాధపడలేక వీలైనంత వరకు నిర్ణీత ధరలకు అమ్మకాలు చేపడుతున్నారు. అయితే ఈ- వ్యాలెట్ ద్వారా చెల్లింపు సదుపాయం అందుబాటులోకి రావడంతో వయా విశాఖ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విశాఖ రైల్వే స్టేషన్‌లో ఏ వస్తువు కొనాలన్నా చిల్లర కోసం ఆరాటపడాల్సిన పనిలేకుండా రైలు ఆగిన 20 నిమిషాల్లో ఎటువంటి ఆందోళనకు గురికాకుండా తమకు అవసరమైన వస్తువులను రైల్వే శాఖ నిర్ణయించిన ధరలకు సులభంగా కొనుగోలు చేసుకునే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.





పార్సిల్ నుంచి అన్ని స్టాల్స్‌లో...

పార్సిల్ కార్యాలయం నుంచి స్టేషన్‌లోని అన్ని స్టాల్స్‌లో ఈ- వ్యాలెట్స్ ద్వారా చెల్లింపులకు ఏర్పాట్లు చేశారు. రిజర్వేషన్ కార్యాలయంలో ఇప్పటికే అందుబాటులో వుండగా...పార్సిల్ కార్యాలయంతోపాటు స్టేషన్‌లోని బుక్ స్టాల్, ఫుడ్ స్టాల్స్, పానీయాలు, ఫ్రూట్స్ స్టాల్ ఇలా ప్రతి స్టాల్ వద్ద ఈ- వ్యాలెట్ ద్వారా చెల్లింపులకు ఏర్పాట్లు చేశారు. సుమారు అన్ని బ్యాంకు కార్డులతోపాటు పేటీఎం, పే యుమనీ వంటి వాటిని కూడా వినియోగించే సౌకర్యం కల్పించారు. ప్లాట్‌ఫాం టికెట్ కూడా కార్డు ద్వారా పొందే సదుపాయం అందుబాటులో వచ్చింది.



అవగాహన కార్యక్రమాలు

నగదు రహిత చెల్లింపులకు సంబంధించి ప్రయాణికుల్లో అవగాహన కల్పించేందుకు రైల్వే అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రిజర్వేషన్ సముదాయం, స్టేషన్‌లో ఇప్పటికే పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు తెలియజేసే చర్యలు చేపట్టారు.





తూర్పుకోస్తా రైల్వే జోన్‌లో తొలి స్టేషన్‌గా గుర్తింపు

- అన్ని స్టాల్స్‌లో అందుబాటులో ఈ- వాలెట్స్
- రూ.5 నుంచి కొనుగోలుకు అవకాశం
- ప్లాట్‌ఫాం టికెట్ కూడా కార్డు ద్వారా పొందే సదుపాయం
- సమర్థంగా అమలుతో తీరిన ప్రయాణికుల కష్టాలు

సినిమా గైడ్



- **విఐపి-2 :** శ్రీ వెంకటేశ్వర, గోకుల్, పరమేశ్వరి (కంచరపాలెం)
- **అరున్‌రెడ్డి :** మెలోడి, కిన్నెర, శంకర (గోపాలపట్నం)
- **వివేకం :** శ్రీలీలామహల్, సంగం, కామేశ్వరి, విమ్యాక్స్-3, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం)
- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **అనబెల్ :** రమాదేవి (మ్యాట్నీ)
- **లై :** వెంకటేశ్వర
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, శ్రీరామ, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా)
- **ఫిదా :** జగదాంబ, సౌజన్య (గోపాలపట్నం)

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం	38	గోరుచిక్కుడు	22
ఆగాకర	70	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	32	కంద	22
చిలకడదుంప	24	కాకరకాయలు	22
ఆనప	18	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	22	బంగాళాదుంపలు	11
బెండకాయలు	18	ఉల్లిపాయలు	25
బరబాటి	26	ఉల్లిపాయలు (దేశీవాళి)	25
బీన్స్	44	టమాటా	44
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	44
బీట్‌రూట్	26	మునగకాయలు (కిలో)	38
వంకాయలు (తెలుపు)	27	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	27	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	30	చిక్కుడు	40
క్యారట్	28	దేవుడు చిక్కుడు	48
క్యాబేజీ	18	పచ్చబఠాని	95
క్యాబేజీ (అరకు)	20	వెల్లుల్లి	55
కాప్సికమ్	34	కాలీఫ్లవర్	32
దొండకాయలు	18	మిర్చి (నలుపు)	40
దోసకాయలు	14	మిర్చి (తెలుపు)	20
కీరదోస	22	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	18

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం...	139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు	182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్...	0891-2746211

చెంగల్రావుపేటలో భారీ చోరీ

14 తులాల బంగారం, అర కిలో వెండి, రూ.3వేల నగదు అపహరణ

మహారాణి పేట: వన్‌టౌన్‌లోని చెంగల్రావు పేటలో పీఎస్‌ఎస్ లక్ష్మీపతి శర్మ (పురోహితుడు) భార్య, తల్లిదండ్రులతో నివాసం ఉంటున్నారు. శనివారం రాత్రి 1.30 గంటల వరకు దంపతులు మెలుకువగానే ఉన్నారు. వారు పడుకునే ముందు భార్య వెండి సామగ్రిని నీటితో శుభ్రం చేసి బీరువాలో ఉంచింది. బీరువా తాళాలు వేయకుండా వదిలి పెట్టారు. శర్మ బీరువా పక్కనే ఉన్న మంచంమీద పడుకున్నారు. తెల్లవారు జాము 4 గంటలకు లేచారు. పనులు చేసుకుని తెల్లవారు 5.30 గంటలకు బీరువాలోని దుస్తులు కిందపడి ఉండడాన్ని గమనించారు. వెంటనే పరిశీలించగా, బీరువాలో ఉంచిన 14 తులాల బంగారం, అర కిలో వెండి, రూ.3వేల నగదు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జాగిలాలతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వన్‌టౌన్ సీఐ ఉమా కాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



తెరిచివున్న బీరువా

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

మహారాణి పేట : తన దగ్గర బంధువు కోరిక తీర్చమని వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. వివరాలిలా వున్నాయి...రెడ్నం గార్డెన్స్‌లో నివాసం ఉంటున్న జీఎస్ ఫ్రాన్సిస్ (25) అవివాహితురాలు. ఆమె డాబా గార్డెన్స్‌లోని ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తోంది. ఆమె బంధువు ఎస్. శేఖర్ కొన్ని రోజులుగా ఆమె ఆఫీసుకు వచ్చి వేధింపులకు గురిచేస్తున్నాడు. గురువారం ఆమె ఆఫీసుకు వెళ్తుండగా కోరిక తీర్చమని బలవంతం చేయబోతే ఆమె విడిపించుకుని వెళ్లిపోయింది. ఈ విషయమై ఆదివారం ఆమె టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు



రైలు ఢీకొనడంతో గాయపడిన వ్యక్తి

గోపాలపట్నం: రైలు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు.రైలు డ్రైవర్ సమాచారంతో జీఆర్ పోలీసులు క్షతగాత్రుణ్ని 108లో ఆస్పత్రికి తరలించారు. వివరాలిలా వున్నాయి... స్థానిక కొత్తపాలెం అండర్ పాత్‌వే పైన ఆదివారం రాత్రి 8గంటల సమయంలో హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ట్రాక్‌పై నిలబడి ఉన్న వ్యక్తిని ఢీకొంది.ట్రాక్‌పై నిలబడిఉన్న వ్యక్తిని గమనించిన ట్రైన్ డ్రైవర్ హారన్ మోగించినప్పటికీ ట్రాక్‌పై నుంచి వ్యక్తి పక్కకు వెళ్లకపోడంతో వేగంగా వస్తున్న రైలు ఢీకొని తీవ్రగాయాలపాలయ్యాడు.కాగా ట్రాక్‌పై చాలా మంది బహిర్భూమికి వెళ్తుంటారు.అయితే బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి ఇలా ప్రమాదానికి గురయ్యాడా? లేక ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడా? అనే విషయం తెలియరాలేదు. క్షతగాత్రుడు అప్పల నరసింహనగర్‌కు చెందిన విజయకుమార్ (30)గా గుర్తించారు. జీఆర్ పోలీసులు క్షతగాత్రుణ్ని కేజీహెచ్‌కు తరలించారు.

ఐదు వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతులు

అనకాపల్లి : ఎన్‌ఆర్‌ఐల భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఐదు వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఇక్కడి రోటరీ కల్యాణ మండపంలో ఆదివారం డిజిటల్ క్లాసులకు సంబంధించిన మెటీరియల్ రోటరీ క్లబ్ సభ్యులు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న 51 పాఠశాలలకు డిజిటలైజేషన్ మెటీరియల్‌ను రోటరీ క్లబ్ సమకూర్చడం అభినందనీయమన్నారు. ఇప్పటికే ఈ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన బెంచ్‌లు, ఇతర మెటీరియల్ సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొల్పే డిజిటల్ తరగతులకు అవసరమయ్యే ఖర్చును 30 శాతం ఎన్‌ఆర్‌ఐలు, 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విజయనగరంలో ఉన్న శ్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దారని, అదే విధంగా అనకాపల్లి పట్టణంలో ఉన్న శ్మశానవాటికను కూడా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జీవీ రామారావు, నామినీ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరభద్రారెడ్డి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.జగదీశ్వరరావు, డిస్ట్రిక్ట్ సెక్రటరీలు పీవైఎన్ రావు, వి.రవిరామ్‌జవహర్, రోటరీ అనకాపల్లి శాఖ అధ్యక్షుడు బుద్ద రమణాజీ, సెమినార్ చైర్మన్ కె.సతీష్, కార్యదర్శి రామ్మోహన్‌రావు, టీడీపీ నాయకులు డాక్టర్ కె.విష్ణుమూర్తి, డాక్టర్ కేవీ సత్యవతి, కాయల మురళీ, కుమార్‌రాజా పాల్గొన్నారు.

అక్టోబర్ 2 నుంచి విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్

అక్టోబర్ రెండో తేదీ నుంచి విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయనున్నట్టు మంత్రి చెప్పారు. ముందుగా భీమిలి నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. భీమిలి నియోజకవర్గంలో ఒకటి నుంచి పదో తరగతి వరకు 70 వేల మంది విద్యార్థులు ఉన్నారని, వీరందరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికి అన్ని రకాల రక్త పరీక్షలు చేయించి వారికి అనారోగ్య సమస్యలు ఉంటే అవసరమైన వైద్యం అందిస్తామని వివరించారు.

విద్యార్థులను రక్షించిన కమ్యూనిటీ గార్డులు



ప్రమాదంలో చిక్కుకున్న విద్యార్థులను రక్షిస్తున్న కమ్యూనిటీ గార్డులు

విశాలాక్షినగర్: తెన్నేటి పార్కు దిగువన ఉన్న సముద్ర తీరంలో సముద్రస్నానాలకు దిగి ప్రమాదానికి గురైన ఆరుగురు విద్యార్థులను కమ్యూనిటీగార్డులు రక్షించారు. వివరాలిలా వున్నాయి...ఆరిలోవ ప్రాంతానికి చెందిన 15 మంది విద్యార్థులు ఆదివారం తెన్నేటి పార్కుకు చేరుకున్నారు. సముద్రతీరంలో స్నానాలకు దిగారు.వీరంతా సరదాగా కేరింతలు కొడుతూ స్నానాలు చేస్తుండగా, పెద్దకెరటం వచ్చి వీరిలో ఆరుగురిని సముద్రం లోపలకు లాక్కుపోయింది. దీంతో భయాందోళనచెందిన సహ విద్యార్థులు పెద్దగా కేకలు పెట్టారు. సమీపంలో విధులలో ఉన్న కమ్యూనిటీగార్డులు అప్పన్న, శ్రీరాం కెరటాలలో చిక్కుకున్న వారిని చాకచక్యంగా రక్షించారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచిపెట్టారు.

ప్రధాన నిందితుడి కోసం పోలీసుల గాలింపు

తాటిచెట్లపాలెం : మర్రిపాలెం మెయిన్ రోడ్డులో శుక్రవారం అర్ధరాత్రి మద్యం మత్తులో కొందరు చెలరేగిపోయారు. ఈ సంఘటనలో కారు డ్రైవర్ కోశెట్టి రాజు మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా ఈ కేసుకు సంబంధించి వినయ్, కార్తీక్, నగేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా, ప్రధాన నిందితుడు శ్రీకాంత్ మరికొందరు పరారీలో ఉన్నారు. వారు చింతపల్లిలో ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ కేసును ఛేదించడానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సీసీఎస్, నేర పరిశోధన విభాగం, శాంతి భద్రతల విభాగం పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

కేజీహెచ్ బయట గుర్తు తెలియని వ్యక్తి మృతి

మహారాణి పేట : కేజీహెచ్ క్యాజ్‌వాల్టీ బయట గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. అతడి వయసు సుమారు 70 ఏళ్లు ఉంటాయని, మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారని పోలీసులు చెప్పారు.

మేడ మీద నుంచి కిందకు పడి..

మహారాణి పేటలోని 20వ వార్డు వెంకటపతి రాజు నగర్‌లో వి.రవీంద్ర కుమార్ (35) కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు శనివారం రాత్రి మద్యం సేవించి ఉండడంతో తన ఇంటి మేడ మీద నుంచి పట్టుతప్పి కిందకు పడిపోయాడు దీంతో అతడి తలకు తీవ్ర గాయాలు కావడంతో కేజీహెచ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మహారాణి పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో..

తాటిచెట్లపాలెం : రామ్మూర్తి పంతుల పేటలో ఉంటున్న ఎం.సుజాత(21) ఆదివారం ఇంట్లో మృతిచెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాడేరుకు చెందిన సుజాత ఆమె భర్త ఏడు నెలలుగా ఈ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. రెండు రోజులుగా సుజాత భర్త కనిపించడం లేదని అనుకుంటున్నారు. సుజాత నోట్లో నురుగలు, ముక్కు నుంచి రక్తం వచ్చి మృతిచెందింది. కంచరపాలెం ఎస్‌ఐ సూర్యనారాయణ, సీఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

వైజాగ్ యువకుడిని రక్షించిన రెస్క్యూ టీం



జగన్‌రెడ్డి(మధ్యలో వ్యక్తి)ని కాపాడిన రెస్క్యూటీం సభ్యులు

వాజేడు(జయశంకర్ జిల్లా) : తెలంగాణ రాష్ట్రం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వాజేడు మండలంలోని బొగత జలపాతం వద్ద ఆదివారం రెస్క్యూటీం ఓ యువకుడి ప్రాణాలను కాపాడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైజాగ్ పట్టణానికి చెందిన జగన్‌రెడ్డి మరో ఆరుగురు స్నేహితులతో కలిసి జలపాతం అందాలను వీక్షించేందుకు వచ్చాడు. ఈ క్రమంలో జగన్‌రెడ్డి తన స్నేహితులతో జలపాతంలో ఈత కొట్టేందుకు నీటిలోకి దిగగా వరద ప్రవాహం ఎక్కువ కావడంతో కొట్టుకుపోతుండగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న రెస్క్యూటీం సిబ్బంది కోప్పనాతి చిన్నశ్రీను, ధర్మేందర్‌లు వెంటనే నీటిలోకి దిగి జగన్‌రెడ్డిని ఒడ్డుకు చేర్చారు. తన ప్రాణాలను కాపాడిన రెస్క్యూటీం సభ్యులకు జగన్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సదస్సులో మాట్లాడుతున్న కవి అంశుమన్ కర్

గురజాడ మేధ అపూర్వం

సమాజం కోసం పనిచేసేవాడే కవి ● ఆయా పాత్రల్లో ఒదిగి రాయడం వల్లే జీవం

'కన్యాశుల్కం'పై వక్తల అభిప్రాయం ● రెండో రోజూ ఉత్సాహంగా వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం 'కన్యాశుల్కం' సమాజంలో ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాల సందర్భంగా ఏయూ ప్లాటినమ్ జూబ్లీ హాల్‌లో జరుగుతున్న కార్యక్రమానికి ఆదివారం పలువురు రచయితలు హాజరయ్యారు. నూటపాతికేళ్ల చరిత్ర కలిగిన కన్యాశుల్కం ఇప్పటికీ ప్రభావం చూపుతుందంటే.. ఆయన మేధ అసాధారణమైందని అతిథులు అభివర్ణించారు. రెండు రోజుల నుంచి ఉత్సవంలా సాగుతున్న ఈ కార్యక్రమాలకు దేశం నలుమూలల నుంచి రచయితలు, అభిమానులు, నాటకకర్తలు తరలివచ్చారు. కన్యాశుల్కం విశిష్టతను, ఇతర భాషల్లో ఆ అంశంపై చేసిన రచనలతో సామీప్యతను పలువురు వివరించారు. దీనిపై శోధించిన అంశాలను సభికులకు వివరించారు. ఇతర భాషల్లో సాగిన రచన కన్నా... గురజాడ ఏ విధంగా గొప్ప.. అన్న విషయాన్ని తమదైన శైలిలో వివరించారు... అందులోని కొత్త అర్థాలకు భాష్యం చెప్పారు. ఉదయం జరిగిన తొలి సదస్సుకు శేఖరమంత్రి ప్రభాకరరావు స్వాగత ఉపన్యాసం చేశారు. విజయచంద్ర అధ్యక్షత వహించారు. అనంతరం పలువురు కన్యాశుల్కంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గురజాడ అప్పారావు ప్రభావం తెలుగు సాహిత్యంలో ఎలా పెనవేసుకున్నది వివరించారు. ఆయన రచన చదివిన అంశుమన్ కర్ ఒక కవితను రాసి వినిపించారు.

సమాజం కోసం రాసేవాడే కవి

-ఆచార్య వెలమల సిమ్మన్న

గురజాడ అప్పారావు ఏ ప్రయోజనం కోసం కన్యాశుల్కాన్ని రాశారో.. అంతకంటే ఎక్కువ ప్రభావాన్నే చూపగలిగారు. ఇన్నేళ్లైనా దీనిని చదువుతున్నామంటే.. ఆయన సాహిత్యమెంత గొప్పదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన సాహిత్యానికి ఇన్నేళ్లు అని చెప్పలేం. తెలుగు జాతి ఉన్నంతకాలం కన్యాశుల్కం వుంటుందని నా అభిప్రాయం. కన్యాశుల్కాన్ని రసధ్వని కావ్యంగా అభివర్ణించవచ్చు. అన్నింటికన్నా ముఖ్యం సమాజం. ఆ సమాజం కోసం పాటుపడేవాడే కవి.

ఇప్పటికీ కన్యాశుల్కం ఉంది..

-అంబళ్ల జనార్దన్, మహారాష్ట్ర

మరాఠీలో బాల్య వివాహాలపై గోవింద్ భళ్లాల్ రాశారు. కానీ కన్యాశుల్కంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు వివాహాలకు మద్దతుగా, సమాజంలోని రుగ్మతలపై.. ఇలా అనేక అంశాలను స్పృశిస్తూ రాసి విజయం సాధించారు. ఈ విషయంలో గురజాడ గెలిచాడనే చెప్పాలి. ఇప్పటికీ సమాజంలో కన్యాశుల్కం ఉంది. ఎంతో అధ్యయనం చేసి గురజాడ దీనిని రాశారని స్పష్టమవుతుంది. సమాజానికి చెప్పాల్సిన విషయాలను తన పాత్రల ద్వారా ఎంతో చక్కగా వివరించారు.

ఎన్నో అభ్యుదయ అంశాలున్న కథ

-మిరియాల గౌతమ్, యువ కవి

ఆర్థిక, మత సంబంధాలు సమాజానికి ఎంతో మూలం. సమాజంలో మార్పులపై, వ్యవస్థలోని లోపాలపై కన్యాశుల్కంలో ప్రస్తావించడం వల్ల అన్ని వర్గాలను ఆకట్టుకోగలిగింది. అంతకంటే ప్రత్యేకమైంది.. వాడుక భాషలో దానికి రచన చేయడం వల్ల ప్రాణం పోసినట్టయిందిజ ఎన్నో అభ్యుదయ అంశాలున్న ఇలాంటి కథ మరొకటి లేదని కచ్చితంగా చెప్పవచ్చు. అందుకే ఇన్నేళ్లైనా దాని ప్రభావం సమాజం మీద కనిపిస్తూనే ఉంది.

సమాజం పట్ల ఆర్తితో రాశారు..



గురజాడ సమాజం పట్ల ఆర్తితో కన్యాశుల్కాన్ని రాశారు. ఆయన ప్రయోగించిన వివిధ భాషల పదజాలం కోసం మరో నిఘంటువే అవసరమని అందుకే అన్నారు. ఇందులోని ఏ దృశ్యాన్నైనా విడిగా ప్రదర్శించినా, చదివినా ఆనందించగలం. అలాంటి రచన ఇప్పటివరకు రాలేదు. లోకంలో వుండే పోకడలు, మనుషుల తీరు, సంఘర్షణలు అన్నీ ఇందులో ప్రతిఫలిస్తాయి. ఆయన నాటకం తొలిసారి ప్రదర్శితమైన విజయనగరంలోని బొంకులదిబ్బను అభివృద్ధి చేయాలి.

-డీవీ సూర్యారావు, రచయిత

కొరవడుతున్న నాటక ప్రక్రియ



నేడు నాటక రచనల్లో ప్రక్రియ కొరవడుతోంది. నాటక ప్రక్రియను, టెక్నిక్స్‌ను అధ్యయనం చేసి గురజాడ రెండోసారి కన్యాశుల్కం రాయడం వల్ల ప్రత్యేకత నిలుపుకుంది. ఇప్పుడంతా ప్రైజ్‌ల ఆధారంగా నాటక రచన సాగుతోంది. గురజాడ ఆనాడే ఆధునిక మహిళను అంచనా వేయగలిగారు గానీ... నిడివి పరంగా మోడరన్ థియేటర్‌ను అంచనా వేయలేకపోయారని నా అభిప్రాయం. కన్యాశుల్కంతో ఎంతో పరిశోధించిన ఆయన.. అంత నిడివి ఆధునిక కాలానికి సరికాదని ఊహించలేకపోయారు.

-సుబ్రహ్మణ్యం, ఢిల్లీ, ఆంధ్ర అసోసియేషన్

ఆ పాత్ర తనదైనట్టుగా భావించి..



గురజాడ కన్యాశుల్కంలో రాసిన అన్ని పాత్రల్లో ఆయన ఒదిగిపోవడం వల్లే ఆ నాటకానికి ఇంత గొప్పతనం చేకూరింది. కథలోని పాత్ర తనదే అయినట్టు రచయిత భావించడం వల్ల ఇన్నేళ్లు సజీవంగా ఉంది. ఇలాంటి రచనలు 125 ఏళ్లు కాదు.. మరో 1,250 ఏళ్లు గడిచినా.. చెక్కుచెదరవు. ఆయన రెండో ఎడిషన్‌లో మధురవాణిని హీరోగా చేసి సమాజహితానికి ప్రయోగించారు. వేశ్య వృత్తిలో ఉన్న మహిళను ఆదుకోవాలంటే ఏం చేయాలి? గురజాడ ఆధునిక మహిళ పాత్ర ఏంటి? అన్నవి ఆసక్తికర అంశాలు.

-జగద్ధాత్రి, రచయిత్రి

బెంగాలీ రచనతో సామీప్యత



బెంగాలీ సాహిత్యంతో గురజాడ సాహిత్యాన్ని కలిపి చూస్తే.. గురజాడ రచన మహా అద్భుతమని చెప్పక తప్పదు. కన్యాశుల్కంపై బెంగాలీలో దీనబంధు మిత్రో రాసిన దాని కన్నా.. గురజాడ కన్యాశుల్కం అన్ని పాత్రలకు న్యాయం చేశారనిపించింది. ఆ ఇద్దరి రచనల మధ్య సామీప్యత ఉన్నా... గురజాడ రచనలో సామాజిక అంశాల ప్రస్తావన ఎక్కువగా ఉంది. కన్యాశుల్కం చదివాక గురజాడ మీద ఓ కవిత కూడా రాయాలనిపించింది. ఆయన అద్భుతమైన కవి.

-అంశుమన్ కర్, కవి





ఏయూ అసెంబ్లీ హాల్‌లో కన్యాశుల్కం నాటకాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న దాడి వీరభద్రరావు తదితర ప్రముఖులు

అబ్బురపరిచిన కన్యాశుల్కం

విశాఖ కల్చరల్, ఆగస్టు 27: గురజాడ కన్యాశుల్కం నూటపాతికేళ్ల జాతీయ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏయూ అసెంబ్లీ హాల్‌లో మహాకవి గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకాన్ని సంక్షిప్తంగా ప్రదర్శించారు. మొజాయిక్ సాహిత్య సంస్థ సమర్పణలో విజయనగరం కళాకారుడు సన్యాసిరావు దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ నాటకం సందేశాత్మకంగా సాగింది. సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపాలి, శుల్కం తీసుకుని ఆడపిల్లల అమ్మకాన్ని అరికట్టాలని సూచించడం, బాల్య వివాహాల నిషేధం, కుల దూషణ ఉండకూడదని, సంఘ సంస్కరణ కోసం గురజాడ రాసిన ప్రతి సంఘటనను హావభావాలు... హాస్య సన్నివేశాలతో ఆహూతుల హృదయాలను హత్తుకునేలా నాటక ప్రదర్శన సాగింది. నాటక ప్రదర్శన మధ్యలో పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లినా ప్రేక్షకులు నిరుత్సాహపడకుండా ఆద్యంతం తిలకించారు. ఈ నాటకంలో గిరీశంగా టి.అనిల్, రామప్ప పంతులుగా రాజగోపాల్, మధురవాణిగా మణిబాల, పూటకూళ్లమ్మగా బి.లక్ష్మి, సురభి విద్యావతి, బీవీఎస్ కృష్ణ మోహన్, ఆదియ్య మాష్టారు, జొన్నలగడ్డ, తోద్భవ్, ఆర్.సత్యనారాయణ, ఇ.విజయ్‌కుమార్, మీనా తదితరులు తమ పాత్రలకు పూర్తి స్థాయిలో న్యాయం చేసి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. ముందుగా కళాకారులు, రచయితలు, అతిథులను ఘనంగా సత్కరించారు.

నాటక ప్రదర్శన అభినందనీయం

-మంత్రి గంటా శ్రీనివాసరావు

ఈ తరానికి కన్యాశుల్కం గొప్పతనాన్ని తెలియ జేయడానికి నాటకాన్ని ప్రదర్శించడం అభినందనీయమని రాష్ట్ర మానవవనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాత్రి ఏయూ అసెంబ్లీ హాల్‌లో నాటకం తిలకించిన అనంతరం ఆయన మాట్లాడారు. కాకినాడలో ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పటికీ నాటక ప్రదర్శన ఉందని తెలియడంతో చూసేందుకు వస్తానని నిర్వాహకులకు తెలియజేశానన్నారు. ఈ నాటకం చూస్తే ప్రేరణ కలుగుతుందని... ఈ కన్యాశుల్కం సజీవ రూపమన్నారు. ఇందులో పాత్రధారులు ఎంతోబాగా నటించారన్నారు. మహిళ అభ్యున్నతి గురించి ఆలోచించడం, బాల్య వివాహాలు చేస్తే అనర్థాలు వస్తాయని నాటకం ద్వారా హెచ్చరించారన్నారు. తెలుగు భాష ఉన్నతికి కృషి చేసిన మహాకవి గురజాడ ఆదర్శనీయులన్నారు. గురజాడ సాహిత్యం, ఆదర్శాలు పాఠ్యాంశంగా వున్నాయని, అయితే మరింత విపులంగా అందుబాటులో ఉంచగలిగితే విద్యార్థుల ఆలోచనలు మారుతాయని మంత్రి గంటా అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులను గంటా సత్కరించారు.




కళాకారులతో మంత్రి గంటా శ్రీనివాసరావు

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these

9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5

10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4}y + (343)^{1/3} = 0$

B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.



RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$

13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$

14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$

15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) = $\frac{n(E)}{n(S)}$
P (getting a prize) = $\frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 – 37440 – 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటొమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

జూనియర్ కళాశాలల్లో బయోమెట్రిక్ సాధ్యమేనా?

జిల్లావ్యాప్తంగా అమలుపై సందేహాలు

నిధులే అసలు సమస్య



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లాలో అన్ని జూనియర్ కళాశాలల్లో బయోమెట్రిక్ అమలుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి చోట ఈ విధానం అమలుచేయాలంటే నిధులు సమస్య ఉత్పన్నమవుతుంది. ప్రతి రోజు హాజరుశాతం బోర్డుకు పంపాలంటే బయోమెట్రిక్ యంత్రాలతోపాటు కంప్యూటర్లు కావాల్సి వుంది. ప్రస్తుతం జిల్లాలో ఆరు ప్రభుత్వ కళాశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలు అమర్చారు. విద్యార్థులకు సంబంధించి ప్రతి 100 మందికి ఒకటి సమకూర్చారు. నగరంలో కృష్ణ, మహిళా జూనియర్ కళాశాలల్లో గత ఏడాది నుంచి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్తులకు అందుబాటులో యంత్రాలు తీసుకువచ్చారు. ఇప్పటి వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా పనిచేస్తున్నాయి. రూరల్‌లో ఎలమంచిలి, వడ్డాది, చోడవరం, చింతపల్లిలో బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో యంత్రాలు ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదించారు. ప్రభుత్వం సూచించిన కంపెనీల నుంచే యంత్రాలు కొనుగోలుచేయాలని ఇప్పటికే బోర్డు ఆదేశించింది. ఇంత వరకు బాగానే వున్నా ఆధార్ అనుసంధాన బయోమెట్రిక్ యంత్రాలు కొనుగోలు చేయాలంటే నిధులు కావాలి. యంత్రాలు ఒక్కటి కొంటే సరిపోదు..రోజువారీ వివరాలు బోర్డుకు పంపాలంటే కంప్యూటర్లు అవసరం. జిల్లాలో ఎక్కువ కళాశాలలకు కంప్యూటర్లు లేవు. సొంత నిధులుంటే రూ.రెండు లక్షలు వెచ్చించి కంప్యూటర్లు కొనుగోలు చేసుకోవచ్చని ఇంటర్‌బోర్డు ఆదేశించింది. ఇక్కడ కూడా ప్రభుత్వం సూచించిన సంస్థల నుంచి మాత్రమే కంప్యూటర్లు తీసుకోవాలి. ఆధార్ అనుసంధానం కలిగిన బయోమెట్రిక్ యంత్రాలు, కంప్యూటర్లు రెండింటికీ సరిపడే నిధులు జూనియర్ కళాశాలల వద్ద లేవని పలువురు ప్రిన్సిపాళ్లు చెబుతున్నారు. నగరంలో బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయడానికి అనువుగా నెట్‌వర్క్ వ్యవస్థ పనిచేస్తోందని.. గ్రామీణ, ఏజెన్సీలో అటువంటి సౌకర్యం వుండదని వ్యాఖ్యానిస్తున్నారు.



ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు కూడా విధిగా బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేయాలని సూచించినా క్షేత్రస్థాయిలో అమలుకావడంలేదు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో మొత్తం 1.2 లక్షల మంది విద్యార్థులు వరకు చదువుతున్నారు. ప్రతి విద్యార్థి రోజువారీ హాజరు బయోమెట్రిక్ ద్వారా వేయాలంటే ఎక్కువగా యంత్రాలు అవసరం. అంత మేర నిధులు ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు భరించకపోవచ్చునని బోర్డు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి 100 మందికి ఒక యంత్రం సమకూర్చాలని బోర్డు చెప్పినా వారంతా హాజరు వేయడానికి కనీసం గంట సమయం పడుతుందని మరో అధికారి వ్యాఖ్యానించారు. మొత్తం హాజరు ఆధార్ అనుసంధానం మేరకు సీఎం డ్యాష్‌బోర్డుకు వెళ్లేలోగా సర్వర్లు జామ్ అవుతున్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

యాజమాన్యాల తంటాలు..

పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలు పూర్తిగా విఫలమయ్యాయి. 80 నుంచి 90 శాతం యంత్రాలు పనిచేయకపోవడం, సిగ్నల్స్ అందకపోవడంతో మూలపడేశారు. అటువంటి పరిస్థితి జూనియర్ కళాశాలల్లో ఎందుకు ఎదురుకాదని సీనియర్ అధ్యాపకుడొకరు ప్రశ్నిస్తున్నారు. ఆధార్ అమలు సరే... జ్ఞానభూమి వెబ్‌సైట్‌కు విద్యార్థుల వివరాలు అందించడానికి రెండు నెలల నుంచి కళాశాలల యాజమాన్యాలు నానా తంటాలు పడుతున్నాయి. ఒక విద్యార్థి వివరాలు అప్‌డేట్ చేయాలంటే అరగంట సమయం పడుతుంది. ఒక్కొక్కసారి సర్వర్ మొరాయిస్తోంది. ఇంటర్ ప్రథమ ఏడాది విద్యార్థులలో ఇంకా 30 శాతం మంది జ్ఞానభూమి పోర్టల్‌కు అనుసంధానం కాలేదని కళాశాలల యాజమాన్యాలు వాపోతున్నాయి. దీనికే ఇంత ఇబ్బంది వుంటే బయోమెట్రిక్ అమలుచేయాలంటే ఇంకెన్ని తిప్పలు పడాలో అని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.



వర్షం కురుస్తున్న దృశ్యం

జోరు వాన

లోతట్టు ప్రాంతాలు జలమయం

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): రెండురోజుల నుంచి తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన నగరవాసులు సేదదీరే వర్షం కురిసింది. ఆదివారం ఉదయం నుంచి పాక్షికంగా మేఘాలు ఆవరించినా ఉక్కపోత ఎక్కువైంది. సాయంత్రానికి దట్టంగా ఆవరించిన మేఘాలు వాయువ్యం నుంచి నగరంలో అన్ని ప్రాంతాలకు కమ్మేశాయి. తరువాత వర్షం ప్రారంభమైంది. అన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. మురుగు కాల్వలు రోడ్లపైకి ప్రవహించాయి. ఆరుబయట వ్యాపారాలు చేసేవారికి అంతరాయం ఏర్పడింది. చెవులు చిల్లులు పడేలా ఉరుములతో పిడుగులు పడ్డాయి. వాల్తేర్ తుఫాన్ హెచ్చరిక కేంద్రంలో 2.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షంతో వినాయక చవితి పందిళ్లు తడిసి ముద్దయ్యాయి. పందిళ్లు, పరిసరాలు వర్షంతో తడిసిపోయాయి. వినాయక నవరాత్రుల్లో భాగంగా ఆదివారం మూడో రోజు వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రారంభమైంది. సాయంత్రం నుంచి కురిసిన వర్షం నిమజ్జనానికి అంతరాయం కలిగించింది.



జోరువానలోనే ప్రయాణం

ఇద్దరు టీచర్లకు జాతీయ అవార్డు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇద్దరు టీచర్లు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గొట్టేటి రవి(బయోలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్- యూపీ పాఠశాల, ఎండాడ, చినగదిలి మండలం), వైజీఎస్ చక్రవర్తి(ఎస్జీటీ- ప్రాథమిక పాఠశాల, మారేడుపూడి, అనకాపల్లి)లకు ఈ అవార్డు లభించింది. ఈమేరకు కేంద్రమానవ వనరుల మంత్రిత్వ శాఖలో పాఠశాల విభాగం నుంచి అధికారికంగా సమాచారం వచ్చింది. ఏటా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక చేస్తారు. జిల్లా నుంచి ఎంపికైన టీచర్లు సెప్టెంబర్ ఐదో తేదీన ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకోనున్నారు. అవార్డుతోపాటు రూ.50వేల నగదు, మెరిట్ సర్టిఫికెట్, సిల్వర్ పతకం అందజేస్తారు.

అవార్డు బాధ్యతను పెంచింది

జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గొట్టేటి రవి 1990లో ఎస్జీటీగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అనేకచోట్ల పనిచేసిన రవికి 2002లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. పనిచేసే చోట పిల్లలకు బోధనతోపాటు పాఠశాల అభివృద్ధికి కృషిచేసే రవి, ఎండాడ యూపీ పాఠశాలను కార్పొరేట్ స్థాయికి తీసుకువచ్చారు. 2009లో బదిలీపై ఎండాడ వచ్చినపుడు అక్కడ 130 మంది పిల్లలు వుండేవారు. ప్రస్తుతం 500 మంది పిల్లలున్న పాఠశాలగా విస్తరించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నుంచి ఎండాడ పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయింది. తాజాగా బదిలీల కౌన్సెలింగ్‌లో వి.మాడుగుల మండలం పెంటయ్యపాలెం యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బదిలీపై రవి వెళ్లారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2002, 2012లో జిల్లా స్థాయి అవార్డులకు రవి ఎంపికయ్యారు. కాగా జాతీయ అవార్డుకు ఎంపిక కావడంపై రవి సంతోషం వ్యక్తంచేశారు. 27 ఏళ్లపాటు నిబద్ధత, అంకితభావంతో పనిచేసినందుకు తగిన గుర్తింపు లభించిందన్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు.

వినాయక పందిరిలోకి ఊసరవిల్లి



మహా విశాఖ 72వ వార్డు పరిధి పోస్టాఫీసు వీధిలో సింహాద్రియూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక పందిరిలో ఆదివారం ఉదయం ఊసరవిల్లి కనిపించింది. హడావిడి పడ్డ నిర్వాహక సంఘ యువత ఎట్టకేలకు పట్టుకోగలిగారు. -సింహాచలం

పలకరింపులు.. పులకరింతలు

ఉత్సాహంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం



సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కంచరపాలెం: కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం కళాశాలలో ఉల్లాసంగా జరిగింది. కళాశాలలో వివిధ సంవత్సరాల్లో చదువు పూర్తి చేసుకున్న వారంతా ఒకచోట కలుసుకుని జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వీరంతా కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ డి.ఫణీంద్రప్రసాద్ ఈ సమావేశాన్ని ప్రారంభించి కళాశాల సాధించిన విజయాలను వివరించారు. దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా కళాశాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. సుమారు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉల్లాసంగా గడిపారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

స్మార్ట్ బస్టాప్‌లు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

స్మార్ట్‌సిటీగా రూపాంతరం చెందుతున్న నగరంలో అత్యాధునిక సదుపాయాలతో స్మార్ట్ బస్టాప్‌లు అందుబాటులోకి రాబోతున్నాయి. గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీవీఎస్‌సీసీఎల్)కు కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తున్న అయికాం సంస్థ ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయబోతున్న ప్రాంతంలో 42, మిగిలిన ప్రాంతంలో మరో ఎనిమిది స్మార్ట్ బస్టాప్‌లు ఏర్పాటుచేయాలని జీవీఎస్‌ఎసీసీఎల్ అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం రూ.25.27 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఆ పనులను చేపట్టేందుకు వీలుగా ఆసక్తిగల సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానించేందుకు వీలుగా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ) రూపకల్పనపై కసరత్తు జరుగుతోంది.

స్మార్ట్‌సిటీలో పౌరులకు అందించే సదుపాయాలు కూడా స్మార్ట్‌గానే వుండాల్సిందేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేశాయి. అందుకు అనుగుణంగా ఆయా నగరాల్లో పౌరులకు బాగా అవసరమయ్యే పనులను గుర్తించి జాబితా రూపొందించాలని స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నిబంధనల్లో పేర్కొంది. ఈ మేరకు విశాఖలో ఆర్కే బీచ్ రోడ్డు, పరిసర ప్రాంతాన్ని స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేశారు. ఆ ప్రాంతంలో రూ.1600 కోట్లతో 29 ప్రధాన ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. వీటిలో స్మార్ట్ బస్టాప్‌లను కూడా చేర్చారు. స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంలో 42, మిగిలిన నగరంలో ప్రధానమైన కూడళ్ల వద్ద మరో ఎనిమిది స్మార్ట్ బస్టాప్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల ఎంపిక, పర్యవేక్షణ చేసే ఎస్పీవీ కూడా ఆమోదం తెలిపింది.

స్మార్ట్ బస్టాప్ ప్రత్యేకతలు

- సోలార్ రూఫ్‌టాప్
- బస్టాప్ ఆవరణలో టాయ్‌లెట్‌లు
- బస్‌స్టాప్‌లో దుకాణం
- ఏటీఎం కేంద్రం
- ప్రయాణికులకు వైఫై సదుపాయం
- బస్ సర్వీసుల వేళలు తెలిపే డిస్‌ప్లే
- పరిశుద్ధమైన తాగునీటి సదుపాయం

లై డిటెక్టర్‌పైనే ఆశలు

... మొదటి పేజీ తరువాయి

బినామీల ఫొటోలు దొరికాయి. కలర్ ప్రింటర్, ఇతర సాంకేతిక పరికరాల సహాయంతో ఎవరి సంతకమైనా ఇట్టే ఫోర్జరీ చేసి ఏకంగా పట్టాదారు పాస్ పుస్తకం తయారుచేసి ఇచ్చేశాడు. తన దగ్గర పనిచేసిన డ్రైవర్‌కి, సొంత కుమారుడితో షార్ట్ ఫిల్మ్ తీసిన వ్యక్తికి, కుమారుడి గర్ల్‌ఫ్రెండ్ తల్లికి, ఇలా ఒకరికేమిటి...తాను ఎవరికి అనుకుంటే వారికి ప్రభుత్వ భూములకు డాక్యుమెంట్లు సృష్టించి ఇచ్చేశాడు. రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌పై ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'ప్రత్యేక దర్యాప్తు బృందం' (సిట్) గణేశ్‌ను హైదరాబాద్‌లో పట్టుకుంది. అయితే పోలీసులు అడిగిన ఒక్క ప్రశ్నకు గణేశ్వరరావు సమాధానం చెప్పలేదు. ఇక లాభం లేదని రిమాండ్‌కు పంపించేశారు. ఆ తరువాత ప్రశ్నించడానికి కోర్టు నుంచి అనుమతి తీసుకున్నారు. ఆరు రోజులు కస్టడీకి తీసుకుని ప్రశ్నించారు. ఆశించిన ఫలితం రాలేదు. అతను నోరు విప్పితే అనేక విషయాలు బయటకు వస్తాయి. కానీ ఒక్క ముక్క కూడా చెప్పడం లేదు. ఏమి అడిగినా తనకు తెలియదనే చెబుతున్నాడు. ఈ నేపథ్యంలో 'పాలీగ్రాఫ్' పరీక్ష నిర్వహించి వాస్తవాలు రాబట్టాలని సిట్ నిర్ణయించింది. ఇందుకు అవసరమైన అనుమతుల కోసం ప్రభుత్వానికి లేఖ రాసింది. అనుమతి రాగానే పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహిస్తుంది.

పాలీగ్రాఫ్ పరీక్ష ఎందుకు చేస్తారు?

ఒక వ్యక్తి కావాలనే వాస్తవాలు దాస్తున్నాడని అనుమానం వచ్చినపుడు, అబద్ధాలు చెబుతున్నాడనే విషయం నిర్ధారించుకోవడానికి, అసలు విషయం రాబట్టడానికి అధునాతన సాంకేతిక పరికరాల సాయంతో 'పాలీగ్రాఫ్' పరీక్ష నిర్వహిస్తారు. దీనినే లై డిటెక్టర్ పరీక్ష అని కూడా అంటారు. వీటి ద్వారా 90 శాతం వరకు ఫలితాలు వస్తున్నాయి. అందుకే న్యాయస్థానాలు ఈ పరీక్షను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. పాలీగ్రాఫ్ పరీక్షను పోలీసులు చేయరు. ప్రత్యేక నిపుణులు చేస్తారు. వివరాలు రాబట్టాల్సిన వ్యక్తికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అన్నీ నిర్ధారించుకున్నాక పాలీగ్రాఫ్ చేస్తారు.



ఎలా చేస్తారు?

- నిందితుడిని ప్రత్యేకమైన కుర్చీలో కూర్చోబెడతారు.
- సెన్సర్లు కలిగిన రబ్బరు గొట్టాలను ఛాతీపైన, పొట్టపైన అమరుస్తారు.
- రక్తపోటు తెలుసుకోవడానికి చేతికి రబ్బరు బ్యాండ్ వేస్తారు.
- చేతులకు చెమటలు ఏ స్థాయిలో పడుతున్నదీ తెలుసుకోవడానికి రెండు చేతులను మెటల్ ప్లేట్లకు అనుసంధానం చేస్తారు. వేలికి రింగులు తొడుగుతారు.
- శరీరంపై అమర్చిన అన్ని పరికరాలను ల్యాప్‌టాప్‌కు అనుసంధానం చేస్తారు.
- ల్యాప్‌టాప్ ద్వారా విశ్లేషించిన సమాచారం ఓ పేపరుపై గ్రాఫ్ రూపంలో ప్రింట్ అవుతుంది. దాని ఆధారంగా నిందితుడు చెబుతున్నది అబద్ధమా? నిజమా? అని నిర్ధారించుకుంటారు.

ఏమిటి కీలకం..?

పాలీగ్రాఫ్ పరీక్ష చేస్తున్నప్పుడు శరీరంలో కలిగిన మార్పులే కీలక సమాచారం అందిస్తాయి. ప్రశ్నకు సమాధానం చెబుతున్నపుడు ఆ వ్యక్తి స్పందిస్తున్న తీరు సాధారణ శైలికి భిన్నంగా వుంటే అందులో అవాస్తవం వున్నట్టు భావిస్తారు. ప్రధానంగా ఊపిరి తీసుకునే విధానం, నాడి కొట్టుకునే తీరు, రక్తపోటు, గుండె వేగం, చేతులకు పట్టే చెమటను పరిగణనలోకి తీసుకుంటారు.

- నిందితుడికి ముందు ట్రయల్ పరీక్ష నిర్వహిస్తారు. అప్పుడు అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించిన తీరును రికార్డు చేస్తారు. ఆ తరువాత అసలైన పరీక్ష ప్రారంభిస్తారు. అప్పుడు కూడా మొదటి మూడు ప్రశ్నలు సాధారణమైనవే అడుగుతారు. వాటికి ఎంత కూల్‌గా సమాధానం చెబుతున్నాడో గుర్తిస్తారు. ఆ తరువాత కీలక సమాచారం రాబట్టడానికి అవసరమైన ప్రశ్నలు వేస్తారు. అప్పుడు అతడు ఉద్వేగానికి లోనైతే...గుండె వేగంగా కొట్టుకుంటుంది. ఊపిరి తీసుకోవడంలో తేడా వస్తుంది. చేతులకు చెమటలు పడతాయి. రక్తపోటు పెరుగుతుంది. ఇవన్నీ గుర్తించి అతడు ఏమి చెబుతున్నాడనేది ఒక అంచనాకు వస్తారు.
- పాలీగ్రాఫ్‌లో నిపుణులు అడిగే ప్రశ్నలన్నీ 'అవును/కాదు' అని సమాధానం ఇచ్చేలానే వుంటాయి. సుదీర్ఘంగా సమాధానం ఇచ్చే ప్రశ్నలు సాధారణంగా వుండవు.
- పోలీసు అధికారుల ఎదుట పాలీగ్రాఫ్ నిపుణులు ఈ పరీక్ష నిర్వహించినప్పుడు అంతా వీడియో రికార్డింగ్ చేస్తారు. ఆతరువాత దర్యాప్తులో ఈ సమాచారాన్ని ఉపయోగించుకుంటారు.

విశాఖపట్నం పోలీసులు ఒక కేసుకు సంబంధించి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించడం ఇదే తొలిసారి. ఇందులో ఎంతవరకు ఫలితాలు వస్తాయనేది వేచి చూడాల్సిందే.

సిట్‌కు గడువు పొడిగింపు?

ఇదిలావుండగా సిట్ దర్యాప్తు గడువు (రెండు నెలలు) సోమవారంతో ముగిసిపోతోంది. ఇంకో రెండు నెలలు గడువు ఇస్తే తప్ప వచ్చిన ఫిర్యాదులన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు చేయలేమని, సిట్‌కు నాయకత్వం వహిస్తున్న డీఐజీ బ్రిజ్‌లాల్ ప్రభుత్వానికి లేఖ రాశారు. రెండు నెలలు కాకపోయినా కనీసం నెల రోజులైనా గడువు ఇస్తారని ఆయన భావిస్తున్నారు. అదే సమయంలో సర్వేయర్ గణేశ్‌కు పాలీగ్రాఫ్ పరీక్షకు కూడా అనుమతి వస్తుందని ఆశిస్తున్నారు.

పథకాలపై ప్రజలకు అవగాహనకే పల్లె నిద్ర


కలెక్టర్ ప్రవీణ్ కుమార్

మాడుగుల : ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరవేయడంలో అధికారులు విఫలమవుతున్నారని, దీనిని సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పల్లె నిద్రలో భాగంగా శనివారం రాత్రి మాడుగుల బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో బస చేసిన కలెక్టర్ తొలుత విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పథకాన్ని ప్రజల్లోకి చేరవేసేందుకు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పల్లె నిద్ర, గ్రామ సభ వంటి వాటిని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ సక్రమంగా అందించడంతో పాటు వారికి ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తితే మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. శనివారం రాత్రి పల్లె నిద్ర అనంతరం ఆదివారం వేకువజాము 4.55 గంటలకు లేచి టీ తాగిన అనంతరం కలెక్టర్ విశాఖకు బయల్దేరి వెళ్లారు.

సిటీ డైరీ

- ఉదయం 10:30 గంటలకు సీఐటీయూ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం
- ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఉత్తరాంధ్ర రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
- ఉదయం 11 గంటలకు మద్దిలపాలెం నుంచి గురుద్వార వద్ద గల ఏపీఈపీడీసీఎల్ వరకూ విద్యుత్ కార్మికుల ర్యాలీ. అనంతరం ధర్నా
- ఉదయం 11:30 గంటలకు నక్కవానిపాలెంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం
- సాయంత్రం 5:30 గంటలకు సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద గణేష్ విగ్రహానికి మహాకామేశ్వరీ పీఠాధిపతి యుద్ధనపూడి అయ్యన్నపంతులుచే అర్చన కార్యక్రమం


దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోషపడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :

1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▸ ....
2. వియోనిగం ▸ ....
3. భాతంసుప్ర ▸ ....
4. చాపంయతి ▸ ....

చుక్కలు కలపండి



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
విశాఖ సిటీ
సోమవారం 28 ఆగస్టు 2017

తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 26 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 26 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 26 వరకు ఉన్నాయి.



రూ.300 దర్శనం: సెప్టెంబర్ 6 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబర్ 28న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు 30, 31, సెప్టెంబర్ 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 19 తేదీల్లో ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	31.8	27.6
విమానాశ్రయం	32.4	27.2

సోమవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ ఆదివారం ఉదయం 7.30 గంటలకు వాల్తేరులో 81, ఎయిర్‌పోర్టులో 84, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 81, ఎయిర్‌పోర్టులో 84 శాతంగా నమోదైంది.

భళారే..చిత్రం

భావానికి ప్రతిరూపం ఫొటో

హవామహల్‌లో ప్రదర్శనను ఆసక్తిగా తిలకించిన నగరవాసులు



గిరి మహిళల బతుకు చిత్రం



కనువిందు చేసే అందాల కైలాసగిరి

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

వేయి మాటల్లో చెప్పలేనిది.. లక్ష పదాల్లో రాయలేని భావాన్ని ఒక్క ఫొటో ద్వారా చెప్పవచ్చు. ఫొటోగ్రాఫర్‌కు ఉన్న అభిరుచిని బట్టి అంతే అద్భుతమైన ఫొటోలు ఆవిష్కృతమవుతాయి. గతంలో అతికొద్దిమందికి మాత్రమే పరిమితమైన ఫొటోగ్రఫీ ఇప్పుడు విస్తృతిని పెంచుకుని ఎంతోమందికి ఇష్టమైన వృత్తిగా... ప్రవృత్తిగా మారిపోయింది. ప్రకృతి అందాలను, ప్రజల ఈతి బాధలను, పర్యాటక పరవళ్లను, సాంస్కృతిక సంగమాలను తమ కెమెరాల్లో బంధించే అరుదైన... అద్భుతమైన అవకాశం ఒక్క ఫొటోగ్రాఫర్‌కే దక్కుతుంది. ఏళ్లనాటి స్మృతులను, జ్ఞాపకాలను నెమరువేసుకోవడంలో ఫొటోది కీలకమైన పాత్రనే చెప్పాలి. అటువంటి విభిన్నమైన, వినూత్నమైన ఫొటోలకు, అద్భుతమైన కళాఖండాల వీక్షణకు వేదికగా మారింది మహా నగరంలోని హవామహల్. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో భాగంగా రెండు రోజుల ఇంటర్నేషనల్ డిజిటల్ ఫొటో ఎగ్జిబిషన్‌ను విశాఖ కెమెరా క్లబ్, అలోక్ రేకే సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హవామహల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేశ, విదేశాలకు చెందిన అద్భుతమైన ఫొటోలతోపాటు విశాఖ అందాలను కూడా ఇక్కడ ఏర్పాటు చేశారు. వీటిని వీక్షించేందుకు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తరలివచ్చారు.

అవార్డు విన్నింగ్ ఫొటోలు..

ఆలోక్ రేకే సంస్థ సంస్థ వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలో గోల్డ్ మెడల్ సాధించి టాప్-25లో నిలిచిన ఫొటోలను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశారు. ఈ పోటీలకు 13,000 ఫొటోలు వివిధ దేశాల నుంచి రాగా, వీటిలో 900 ఫొటోలను షార్ట్ లిస్ట్ చేసి పెట్టారు. ఇందులో గోల్డ్ మెడల్ సాధించినవి కూడా ఉన్నాయి. పోటీలను నిర్వహించిన నేచర్, మోనోక్రోమ్, కలర్, పిక్టోరియల్ విభాగాలకు చెందిన ఫొటోలను కొలువుతీర్చారు. వీటిలో ప్రధానంగా వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీకి సంబంధించిన పలు చూపరులను ఫొటోలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బ్లాక్ అండ్ వైట్‌లో యువతి హావభావాలకు రూపమిచ్చేలా, మనవరాలితో ముదుసలి వంటి ఫొటోలు మనసు దోచుకుంటున్నాయి.

అబ్బురపరిచిన విశాఖ అందాలు

క్లబ్‌కు చెందిన పన్నెండు మంది ఫొటోగ్రాఫర్లు తీసిన యాభైకు పైగా ఫొటోలు ప్రదర్శనలో ఎంతగానో ఆకట్టుకున్నాయి. విశాఖలోని అందాలకు కెమెరా పనితనాన్ని జోడించడంతో అవి మరింత ఆకర్షణీయంగా కనిపించాయి. డ్రోన్ కెమెరాలతో చిత్రించిన బీచ్ వ్యూ, కైలాసగిరి వ్యూ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదేవిధంగా భీమిలి జంక్షన్, వన్ టౌన్, చేపల మార్కెట్, తొట్లకొండ, భీమిలి అందాలు, డచ్ సెమిట్రీలు, రామానాయుడు స్టూడియో పరిసరాలు, అరకు సంప్రదాయం... అక్కడి పరిస్థితులు, మత్స్యకారుల జీవన విధానం... ఇలా విభిన్న అంశాలను స్పృశిస్తూ తీసిన చిత్రాలు ఎగ్జిబిషన్‌కు హైలెట్‌గా నిలిచాయి. విశాఖ బీచ్, కైలాసగిరి వ్యూతో కూడిన పెనారామ ఎంతగానో ఆకట్టుకుంది. పీఎంపాలెం స్టేడియం, కురుసుర సబ్‌మెరైన్ వీక్షకులను మైమరచిపోయేలా చేశాయి. అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలను... విశాఖలోని అందాలను ఒకేచోట చూసే అవకాశాన్ని ఎగ్జిబిషన్ ద్వారా కల్పించారని పలువురు సందర్శకులు ఆనందం వ్యక్తం చేశారు.



అందాల లోగిలి.. భీమిలి కెమెరా కంటికి చిక్కిన వేళ..



ప్రదర్శనలోని చిత్రాలను తిలకిస్తున్న సందర్శకులు

తీరంలో నిమజ్జనాల సందడి



గణేశుని విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న గత ఈతగాళ్లు

బీచ్‌రోడ్డు/ఆశీల్‌మెట్ట, ఆగస్టు 27:
వినాయక నిమజ్జనాలు ఆరంభం కావడంతో సాగరతీరంలో సందడి మొదలైంది. వినాయకచవితి మూడో రోజైన ఆదివారం గణేశుని ప్రతిమలను నిమజ్జనం చేసేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తీరానికి తరలివచ్చారు. సాయంత్రం నుంచి వర్షం కురిసినప్పటికీ భక్తులు లెక్కచేయకుండా నిమజ్జనోత్సవాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గణేశ్ మహరాజ్‌కి జై.. అని నినాదాలు చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎక్కడికక్కడ పోలీసులు మోహరించారు. అలాగే ఎవరూ ప్రమాదాల బారిన పడకుండా గజ ఈతగాళ్లను సముద్ర తీరంలో సిద్ధంగా ఉంచారు.

జీవీఎంసీ ప్రత్యేక చర్యలు

ఇదిలావుండగా నిమజ్జనాలకు విచ్చేసే భక్తులు పూజా సామగ్రిని సముద్రంలో పడవేయకుండా జీవీఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వినాయకచవితి నుంచే తీరంలో గణేశుని నిమజ్జనాలు చేసే ప్రాంతాలలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమంచి భక్తులెవరూ పూజా సామగ్రిని సాగరంలో కలపకుండా వాటిని స్వీకరిస్తున్నారు. అలా సేకరించిన వాటిని రోజూ ఉదయాన్నే వేరే ప్రాంతానికి తరలిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని జీవీఎంసీ చేపట్టిన చర్యలు ప్రశంసనీయమని పలువురు కొనియాడుతున్నారు.



తీరానికి కొట్టుకువచ్చిన ప్రతిమలు

ఆదిగణపతిగా సంపత్ వినాయకుడు



వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మూడో రోజైన ఆదివారం ఆశీల్‌మెట్ట వద్ద కొలువుతీరిన సంపత్ వినాయకుడు ఆది గణపతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కాగా సోమవారం స్వామి విద్యాగణపతి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు.

-ఆశీల్‌మెట్ట

గణనాథునికి విశేష పూజలు



ఇసుకతోటలో బిస్కెట్లతో చేసిన వినాయకుడు



పెదగదిలిలో పూజలందుకుంటున్న వినాయకుడు

వెంకోజీపాలెం: జీవీఎంసీ 9, 10 వార్డులలో వినాయక ఉత్సవాల్లో వివిధ సంఘాలు, యువకులు ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలు వివిధ రూపాల్లో భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఇసుకతోట జాతీయ రహదారి పక్కన్న బొప్పాయి గణపయ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి బిస్కెట్‌ల వినాయకుని విగ్రహం రహదారిపై వెళ్లే వారిని విశేషంగా ఆకట్టుకుంటోంది. ఐదేళ్ల కిందట బొప్పాయితో గణపతిని రూపొందించిన అసోసియేషన్ సభ్యులు ప్రతీయేటా ఏదో ఒక ప్రత్యేకతను నెలకొల్పుతూ వస్తున్నారు. అదేవిధంగా ఈ ఏడాది 2వేల బిస్కెట్‌లతో వినాయకున్ని రూపుదిద్దినట్టు ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా కృష్ణా కళాశాల వద్ద వర్తకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జంతువులపై సేద తీరుతున్న గణనాథుడు, రజకవీధిలో పరమశివున్ని మోస్తున్న బొజ్జగణపయ్య, హెచ్‌బీకాలనీలోని దేవతా మూర్తులతో గజాననుడు, 10వ వార్డు రెల్లివీధిలో శబరి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సింహం ఆసనంపై కూర్చున్న విఘ్నేశ్వరుడు, కేఆర్‌ఎం కాలనీలోని త్రిముఖ వినాయకుడు, కొత్తవెంకోజీపాలెంలోని 26 అడుగుల వినాయకుని విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

సాలిపేట యూత్ ఆధ్వర్యంలో పూజలు

ఆరిలోవ: ఆరిలోవలోని పలు ప్రాంతాల్లో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సాలిపేటలో ఏర్పాటు చేసిన వినాయకుడు, పెదగదిలిలో ఏర్పాటు చేసిన పలు గణేశుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో అంబేడ్కర్ సంఘ అధ్యక్షుడు, టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి గోవింద్ పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో వైద్య శిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది

వెంకోజీపాలెం: జేఆర్‌నగర్‌లో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హోమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీవాసులంతా ఉదయం నుంచి వేదమంత్రాల నడుమ హోమాన్ని నిర్వహించారు. అదేవిధంగా విజయ క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ సహకారంతో కాలనీ వాసులకు 10 రకాల రక్త, యూరిన్, బీపీ, డయాబెటిక్స్ వైద్య పరీక్షలు చేశారు. జనరల్ మెడిసిన్ డాక్టర్ ఎంఎస్‌ఆర్.లక్ష్మి, ఆర్థోఫిజీషియన్, ఆంధ్ర మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శ్రీనివాసరావు కాలనీ వాసులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కేఎస్సార్ మూర్తి, కార్యదర్శి బి.పెరుమాళ్లరాజు, క్లినిక్ ఎండీ పాండూరి పైడినాయుడు, డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, ఇతర కార్యవర్గ సభ్యులు పట్నాయక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రంగవల్లుల పోటీలు...



సుందరయ్య నగర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఆరిలోవ: ఆరిలోవ 1వ వార్డు సుందరయ్యనగర్‌లో వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సత్తి మందారెడ్డి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కాలనీలోని 60మంది మహిళలు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.500, ద్వితీయ బహుమతిగా రూ.350, తృతీయ బహుమతిగా రూ.250 ప్రదానం చేశారు. పోటీల్లో పాల్గొన్న అందరు మహిళలకు కన్సోలేషన్ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పీవీ సత్యనానారాయణ, వీ సోమిరెడ్డి, బాబుల్ రెడ్డి, శ్రీను గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ ఆరో వార్డు అధ్యక్షుడు కర్రి ధనుంజయ్‌నాయుడు విచ్చేసి విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటలపోటీలు

విశాలాక్షినగర్: విశాలాక్షినగర్ బాలగణపతి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు వక్తృత్వ, వ్యాసరచన, ఆట, పాటల పోటీలు నిర్వహించారు.

పారిశుధ్యం పనితీరు పరిశీలన



వినాయక నిమజ్జనం ఘాట్ పరిసరాలను పరిశీలిస్తున్న చీఫ్‌మెడికల్ ఆఫీసర్

విశాలాక్షినగర్: జోడుగుళ్లపాలెం వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ఘాట్ వద్ద పారిశుధ్యం, ఆరోగ్యం స్థితిగతులను తెలుసుకునేందుకు జీవీఎంసీ చీఫ్‌మెడికల్ ఆఫీసర్ ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా నిమజ్జనం చేస్తున్న ప్రాంతం వద్ద పారిశుధ్యం తదితర అంశాలను అక్కడ విధులు నిర్వహిస్తున్న వారిని అడిగి తెలుసు కున్నారు. నిమజ్జనం రోజున ఈ ప్రాంతంలో మరింతగా పారిశుధ్య నిర్వహణ పనులు చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట పలువురు జీవీఎంసీ సిబ్బంది ఉన్నారు.

సిమెంటు రేకుల పంపిణీ

ఆరిలోవ: హుద్‌హుద్ తుఫాన్ సమయంలో ఇళ్లపైకప్పులు కోల్పోయిన వారికి సుబ్బిరామిరెడ్డి సేవా పీఠం ఆధ్వర్యంలో సిమెంట్ రేకులను ఆదివారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సబ్బవరపు అప్పలనాయుడు ఆధ్వరంలో బాలాజీనగరల్‌లో వంద మంది పేదలకు రేకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుబ్బిరామిరెడ్డి సేవాపీఠం కార్యదర్శి బాషా, పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి గుత్తుల శ్రీను, సూరిబాబు పాల్గొన్నారు.

అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు



విశాఖపట్నం: అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీశయన సంఘం జిల్లా అధ్యక్షుడు తోట వాసుదేవరావును నియమించారు. ఈ మేరకు ఆలిండియా గౌడ సంఘం చైర్మన్ పి.శివనాగేశ్వర రావుగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన చైర్మన్ నాగేశ్వర రావుకు వాసుదేవ రావు కృతజ్ఞతలు తెలిపారు.

లారీ-బస్సు ఢీ: ఇద్దరికి గాయాలు

విశాఖపట్నం: జాతీయ రహదారిపై ఆదివారం నాతయ్యపాలెం వద్ద లారీని ఆర్టీసి బస్సు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. గాజువాక నుంచి ఎన్‌ఏడీ వైపు ఆదివారం మధ్యాహ్నాం వెళ్తున్న లారీ నాతయ్యపాలెం జంక్షన్ వద్దకు వచ్చేసరికి రహదారిపై అమర్చిన స్టాపర్లను చూసి డ్రైవర్ షడన్ బ్రేక్ వేశాడు. దీంతో అదే దశలో కాకినాడ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు లారీని వెనుక నుంచి బలంగా ఢీకింది. బస్సులోని ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు.

టీటీడీ సర్కిల్‌లో ఉత్సవాలు



గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఎంవీపీకాలనీ: ఎంవీపీకాలనీ టీటీడీ సర్కిల్‌లో విశాఖ రియల్ ఎస్టేట్ మెంబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సెల్వరాజు, నరసింగరావు, సాంబశివరావు, ఎం వెంకటేశ్వరరావు, రవి, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



సాలిపేటలో యువత ఆధ్వర్యంలో ఉత్సవాలు

రైతుబజార్‌లో అన్నదానం



పెదవాల్తేరు రైతుబజార్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం

పెదవాల్తేరు: వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఆదివారం మధ్యాహ్నాం అన్నదానం చేశారు. రైతుబజార్‌లో పూజాకార్యక్రమాలను రైతులు, వినియోగదారులు నిర్వహించారు. అన్నదానంలో రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి అనుపు ఘనంగా నిర్వహించారు.


ఎంఎస్ఎం కాలనీలో..


మనోరమ థియేటర్ వద్ద శ్రీవిఘ్నేశ్వర వాడబలిజ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో..


దొండపర్తి భాగీవారి వీధిలో..


మనోరమ థియేటర్ వద్ద..

గౌరీ పుత్ర నమోనమః



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జ్ఞానాపురం, దొండపర్తి, మహారాణిపేటలోని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్ర మాలను ఏర్పాటు చేశారు. చవితి మండపాలు భక్తులతో కళకళలాడాయి.

- జ్ఞానాపురం/మహారాణిపేట


మహారాణిపేట ఆంథోని నగర్ పెంటవీధిలో..


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వన్‌టౌన్ సీఐ రమాకాంత్

మహా అన్నదానం

పూర్ణామార్కెట్: పూర్ణామార్కెట్ శ్రీవరసిద్ధి వినాయక వర్తక సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్ణామార్కెట్‌లో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని వన్‌టౌన్ సీఐ రమాకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్య దర్శి జి.గోవింద్, ప్రతినిధులు శివ, కనకమ్మ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఏ ఇంటర్ ర్యాంకర్లకు సత్కారం

జగదాంబ సెంటర్: సీఎంఏ ఇంటర్ ఆలిండియా స్థాయిలో ర్యాంక్ సాధించిన మాస్టర్‌మైండ్స్ విద్యార్థులను ప్రిన్సిపాల్ సీహెచ్ అంజిరెడ్డి ఘనంగా సత్కరించారు. 35వ ర్యాంకు సాధించిన మాస్టర్ మైండ్స్ విద్యార్థిని పి.పావని, 50వ ర్యాంకు సాధించిన సి.సత్యశంకర్‌ను ఆదివారం సంస్థ కార్యాల యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అకడమిక్ ప్రిన్సి పాల్ హనుమంతరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాంకర్‌ను సత్కరిస్తున్న దృశ్యం


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రవికుమార్

అన్నసమారాధన

డాబాగార్డెన్స్, ఆగస్టు 27: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటోస్టాండ్‌లో శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నసమారాధన చేశారు. ఈ కార్యక్రమాన్ని సాయిపూజా ఫౌండేషన్ చైర్మన్ వానపల్లి రవికుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంబాజ్జీరావు, సత్యనారాయణ, ఈశ్వరరావు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఆదిత్య గణపతి అలంకరణలో దుర్గాగణపతి

విశాఖపట్నం: దుర్గాగణపతి ఆలయం లో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సీతంపేట లోని దుర్గా గణపతిని ఆదిత్య గణపతిగా అలంకరిం చారు. ఉదయం నుంచి దుర్గాగణపతికి విశేష పూజలు చేశారు. ఆలయ ఈవో శేఖ ర్‌బాబు పర్యవేక్షణలో పూజలు నిర్వహిం చారు. ఆలయా నికి వచ్చిన భక్తులకు సేవా ప్రతినిధులు ఇమంది రమణ, రాందాస్, జగ్గనాథం, వెంకటరావు ప్రసాద వితరణ చేశారు. సోమవారం దుర్గాగణప తిని శివబాల గణపతి రూపంలో అలం కరిస్తున్నట్టు ఆలయ ఈవో శేఖర్‌బాబు తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎం.రమేష్‌రెడ్డి

హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

విశాఖపట్నం: హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత అని విశ్వహిందూ పరిషత్ విశాఖ మహానగర ఉపాధ్యక్షుడు ఎం.రమేష్‌రెడ్డి అన్నారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవు ట్‌లోని స్వాతి ప్రమోటర్స్ కార్యాలయ ప్రాంగ ణంలో విశ్వ హిందూ పరిషత్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన రమేష్ రెడ్డి మాట్లా డుతూ భారతీయ గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ సిద్ధాంతాలను అనుసరించడం కనీస బాధ్యతగా భావించాలన్నారు. హిందూ ధర్మాన్ని బలోపేతం చేయడంలో అందరం కలిసి ముందుకు సాగాలని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నీలకంఠం, విశ్వేశ్వర రావు, అప్పలరాజు, టీపీ వెంకటేశ్వరరావు, శివశం కర్, శ్రీకాళహస్తి తదితరులు పాల్గొన్నారు.

బీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాజశేఖర్



డాబాగార్డెన్స్, ఆగస్టు 27: భారత వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖకు రెండు పర్యాయాలు కార్యదర్శిగా, అధ్యక్షునిగా సేవలందించిన ఎంవీ రాజశేఖర్‌ను భారత వికాస పరిషత్ రాష్ట్ర శాఖకు కార్యవర్గసభ్యునిగా నియమించినట్టు నగర శాఖ అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు తెలిపారు. 2017-18కి గాను భారత్ వికాస్ రాష్ట్రస్థాయిలో చేపట్టే భక్తి సేవా కార్యక్రమాలకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ మేరకు రాజశేఖర్‌కు బీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.డి.ప్రసాద్ నియామక పత్రాలు అందించినట్టు పేర్కొన్నారు.


మదర్ థెరిస్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

వన్‌టౌన్: వన్‌టౌన్‌లోని యువ చైతన్య సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని ఆదివారం నిర్వహించారు. ముందుగా సంఘం ప్రతినిధులు, స్వర్ణకార సంఘం నేతలు మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు పక్కి కొండబాబు, అధ్యక్షు డు గురజాపు రవి, స్వర్ణకార సంఘం నాయకులు ఆర్.చిన్నబాబు, ముదపాక రవి, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో స్వాతి నక్షత్ర నృసింహ హోమం

విశాఖపట్నం: వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో ఆదివారం ఉదయం స్వాతినక్షత్ర నృసింహ హోమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దేవాలయ ఉపప్రధానార్చకుడు ఇరగవరపు వెంకట రమణాచార్యుల ఆధ్వర్యంలో మండపారాధన, కలశావాహన, పుణ్యా హవాచనం, విష్వక్సేనారాధనలతో హోమానికి శ్రీకారం చుట్టారు.

డ్రైడే పాటించండి

● సహాయవైద్యాధికారి మురళీమోహన్‌రావు

మురళీనగర్: డ్రైడేను పాటించాలని సహాయ వైద్యాధికారి మురళీమోహన్‌రావు ప్రజలకు సూచించారు. జీవీఎంసీ 38వ వార్డు మురళీనగర్ సెక్టర్ -8 బాలభాను విద్యాలయం ప్రాంతంలో కె.కృష్ణ వేణి(42) అనే మహిళ డెంగ్యూ జ్వర లక్షణాలతో బాధపడుతున్నారన్న సమాచారంతో జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ సహాయ వైద్యాధికారి మురళీమోహన్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆదివారం ఆమె ఇంటికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. అనంతరం చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో ఫాగింగ్ నిర్వహించారు. స్థానిక ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి డెంగ్యూ జ్వరం రావడానికి గల కారణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. మురళీమోహనరావు మాట్లాడు తూ బాధితురాలికి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందజేస్తున్నట్టు చెప్పారు. వారంలో ఒక రోజు డ్రై డేజూజీ పాటిస్తే దోమలను అరికట్టవచ్చని, జ్వరాల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూరిబాబు, మలేరియా అధికారి రామచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు మధ్య మద్యం దుకాణం ప్రారంభం

కంచరపాలెం: జీవీఎంసీ 36వ వార్డు రవీంద్రనగర్‌లో ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కనక దుర్గవైన్ షాపును ఆదివారం పోలీసు బందోబస్తు మధ్య ప్రారంభించారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు వద్దని కోరుతూ స్థానికులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. దుకాణాదారుడు ఆదివారం మద్యం దుకాణాన్ని తెరవడానికి ప్రయత్నించగా స్థానికులు అడ్డుకోన్నారు. విషయం తెలుసుకున్న కంచరపాలెం పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపుచేశారు. మద్యం దుకాణం తెరవవద్దంటూ 36వ వార్డు మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దుకాణం ముందు కూర్చుని నిరసన చేపట్టగా పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

వినాయక విగ్రహం పెట్టి మద్యం దుకాణం తెరవద్దంటూ నిరసన



వినాయక విగ్రహం పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కంచరపాలెం: కంచరపాలెం బస్టాప్ వద్ద నూతనంగా ప్రారంభించనున్న మద్యం దుకాణం తెరవవద్దంటూ స్థానికులు దుకాణం ముందు వినాయక ప్రతిమను పెట్టి పూజలు నిర్వహిస్తున్నారు. బస్టాప్ వద్ద పద్మశ్రీ బార్ అండ్ రెస్టారెంట్‌ను ఆనుకుని నూతన దుకాణాన్ని ప్రారంభించడానికి చర్యలు చేపట్టగా స్థానికులు నిరసన ప్రారంభించారు. ఈనేపథ్యంలో వినాయక చవితి రావడంతో వినాయక ప్రతిమను దుకాణం ముందు పెట్టి రోజు పూజలు చేస్తున్నారు. తక్షణమే దుకాణం ఏర్పాటును విరమించుకోవాలని కోరుతున్నారు.

కొలువుదీరిన గణనాథులు



పూజలు చేస్తున్న రైల్వే డీఆర్‌ఎం ముకుల్‌శరణ్

వినాయకునికి రైల్వే డీఆర్‌ఎం ముకుల్‌శరణ్ మాథూర్ ప్రత్యేక పూజలు

మర్రిపాలెం: మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్‌లో శ్రీగణేష్ పూజా మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25 అడుగుల వినాయక విగ్రహాన్ని రైల్వే డీఆర్‌ఎం ముకుల్‌శరణ్ మాథూర్ ఆదివారం దర్శించుకుని వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు డీఆర్‌ఎంకు స్వాగతం పలికి ఆయనను దుశ్శలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంబాబు, మోహన్, కిలారి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రనగర్‌లో అన్నసమారాధన

వినాయక చవితి పర్యదినాన్ని పురస్కరించుకొన్ని 40వ వార్డు నరేంద్రనగర్‌లో ఆదివారం కమిటీ సభ్యులు అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు టీడీపీ, బీజేపీ అధ్యక్షులు ఎండీ జాకీరుద్దీన్, కాళ్ళ ఆదిబాబు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెం: లక్ష్మీనారాయణపురంలో శ్రీసాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదానం చేశారు. వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త తైనాల విజయకుమార్, వైసీపీ 34వ వార్డు అధ్యక్షుడు పైడిరమణ, 33వ వార్డు అధ్యక్షుడు దుప్పలపూడి శ్రీనివాసరావు, ఎన్.నారాయణరావు, అసోసియేషన్ ప్రతినిధులు ఎం.జోగినాయుడు, పి.సూరిబాబు, వి.చిన్నారావు, శేఖర్, హేమసుందర్, గోపి తదితరులు పాల్గొన్నారు. యువ సేవ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన వాట్సాప్ వినాయకుడిని మాజీ ఎమ్మెల్యే తైనాలవిజయకుమార్ దర్శించుకొన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు పీలా హరిప్రసాద్ మాట్లాడుతూ 20 ఏళ్ల నుంచి ప్రతియేడాది వినాయకచవితి ఉత్సవాలతో ప్రజలకు సందేశం ఇస్తున్నట్టుగా తెలిపారు.



లక్ష్మీగణపతి ఆలయంలో

తాటిచెట్లపాలెం: రైల్వే న్యూకాలనీలోని శ్రీలక్ష్మీగణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చతుర్ముఖ గణపతిగా స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. రోజుకోక రూపంలో గణపతిని అలంకరిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



మురళీనగర్ బృందావన్ పార్క్ వద్ద కొలువుదీరిన గణనాయకునికి సిద్ధి, బుద్ధి సమేత కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మురళీ శివకుమార్, రమణమూర్తి, రాము, సూరిబాబు, చిన్న, అనిల్, కుమార్, కాలనీ మహిళాలు పాల్గొన్నారు.
- విశాఖపట్నం

కనకమ్మవారి వీధిలో అన్నదానం

సీతమ్మధార: వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని చైతన్యనగర్ కనకమ్మ వారి వీధిలో కనకమ్మవారి యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఆదివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సుమారు 1500 మంది భక్తులు, అసోసియేషన్ ప్రతినిధి పిడింట్ల నరసింగరావు పాల్గొన్నారు.



ఆదిత్య గణపతి అలంకరణలో దుర్గాగణపతి

సీతంపేట: దుర్గాగణపతి ఆలయంలో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాగణపతిని ఆదిత్య గణపతిగా అలంకరించారు. ఉదయం నుంచి దుర్గాగణపతికి విశేష పూజలు చేశారు. ఆలయ ఈవో శేఖర్‌బాబు పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు సేవా ప్రతినిధులు ఇమంది రమణ, రాందాస్, జగ్గనాథం, వెంకటరావు ప్రసాద వితరణ చేశారు. సోమవారం దుర్గాగణపతిని శివబాల గణపతి రూపంలో అలంకరిస్తున్నట్టు ఆలయ ఈవో శేఖర్‌బాబు తెలిపారు.

అపార్టుమెంట్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరి

సీతమ్మధార: నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులతో భాగస్వాములు కావాలని, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలను తప్పనిసరిగ్గా ఏర్పాటు చేయాలని ద్వారకా పోలీసుస్టేషన్ సీఐ ఎం.రాంబాబు అన్నారు. నగరంలోని జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బయటివ్యక్తులు ఎవరు వచ్చిన వారి పూర్తి వివరాలను సేకరించాలన్నారు. అపరిచితులు ఎవరైన వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎస్‌ఐ అడపా సత్యారావు, కెఎస్‌ఆర్ సంక్షేమ సంఘం కార్యదర్శి గోవిందరాజు, అపార్టుమెంట్ వాసులు పాల్గొన్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి'

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 33వ వార్డు వెంకటేశ్వరకాలనీలో బీజేపీ వార్డు సమావేశం నిర్వహించారు. కార్యకర్తలందరూ పార్టీ కోసం పనిచేయాలని రాబోయే ఎన్నికలకు అందరూ సమాయత్తం కావాలని బీజేపీ నగర కార్యదర్శి రవికుమార్ కోరారు. నాయకులు తర్రారమణి, , ఇజ్జు సీతారాములు, ఇంటి దుర్గాబాయి, ఎన్.రమణమ్మ, ఎస్.దుర్గారావు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

సీతమ్మధార: హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యతఅని విశ్వహిందూ పరిషత్ విశాఖ మహానగర ఉపాధ్యక్షులు ఎం.రమేష్‌రెడ్డి అన్నారు. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని స్వాతి ప్రమోటర్స్ కార్యాలయ ప్రాంగణంలో విశ్వ హిందూ పరిషత్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రమేష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ సిద్ధాంతాలను అనుసరించడం కనీస బాధ్యతగా భావించాలన్నారు. హిందూ ధర్మాన్ని బలోపేతం చేయడంలో అందరం కలిసి ముందుకు సాగాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నీలకంఠం, విశ్వేశ్వరరావు, అప్పలరాజు, టీపీ వెంకటేశ్వరరావు, శివశంకర్, శ్రీకాళహస్తి తదితరులు పాల్గొన్నారు.

మాధవధార శ్మశాన వాటికలో స్వచ్ఛభారత్



శ్రమదానంచేస్తున్న యువకులు

మురళీనగర్: జీవీఎంసీ 39వ వార్డు మాధవధార శ్మశానవాటికలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని కొంతమంది యువకులు ముందుకువచ్చి పరిసరాలు శుభ్రం చేశారు. యువకుల కృషితో శ్మశానవాటిక పరిశుభ్రంగా మారడంతో స్థానికలు పెద్దలు యువకులను అభినందించారు. కార్యక్రమంలో జోన్-4 ఏఎంహెచ్‌వో మురళీమోహన్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, మాధవ యువజన సమాజం సభ్యులు భగతి శ్రీరామ్మూర్తి, అప్పలస్వామి,సనపల వరప్రసాద్, హరిబాబు, కళ్యాణచౌదరి,రామకృష్ణ,ఎస్.సత్యనారాయణ, ఉదంతరావు, నంభాళ అశోక్ తదితరలు శ్రమదానంలో పాలుపంచుకున్నారు.

కరణం కోనేరుకు మహర్దశ

- అభివృద్ధికి ముందుకొచ్చిన జీవీఎంసీ
- స్థానికుల హర్షం



శ్రీరామ్‌నగర్ సమీపంలో జాతీయరహదారిని ఆనుకొని ఉన్న కరణం కోనేరు

లంకెలపాలెం: జీవీఎంసీ 56వ వార్డు పరిధి లంకెలపాలెం శ్రీరామ్‌నగర్‌కాలనీ సమీపంలో జాతీయ రహదారిని ఆనుకొని వున్న కరణం కోనేరుకు మహర్దశ పట్టనుంది. స్థానిక లయన్స్‌క్లబ్ ఈ చెరువును ఇదివరకే దత్తత తీసుకుంది. క్లబ్ ప్రతినిధులు సుమారు రూ.7 లక్షలు వెచ్చించి ఇప్పటికే కోనేరు అభివృద్ధి పనులు చేపట్టారు. కోనేరులో పూడికను తొలగించి లోతుగా తవ్వించారు. గట్టును చదును చేయించారు. కొబ్బరి, వివిధ రకాల మొక్కలను కోనేరు చుట్టూ నాటించారు. కోనేరు గట్టు నాలుగువైపులా చదును చేయడంతో స్థానికులు వాకింగ్‌కు ఉపయోగిస్తున్నారు. అలాగే ఈ ప్రాంత వాసులు శుభకార్యాలకు వినియోగిస్తున్నారు. విద్యార్థుల ఆటలకు కూడా ఈ ప్రాంగణం ఉపయోగపడుతుందని స్థానికులు చెబుతున్నారు. ఇదిలావుంటే కోనేరును పూర్తిస్థాయితో అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ చర్యలు చేపట్టింది.



ఇటీవల కోనేరు పరిశీలనకు వచ్చిన జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

కోనేరు అభివృద్ధికి జీవీఎంసీ చర్యలు

కరణం కోనేరును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ చర్యలు చేపట్టింది. కోనేరు చుట్టూ వాకింగ్ ట్రాక్, పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసింది. ఈక్రమంలోనే ఇటీవల జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ కోనేరును పరిశీలించారు. కోనేరును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని స్థానికులతో చెప్పారు.

జీవీఎంసీ ముందుకు రావడం సంతోషం



కోనేరును అభివృద్ధి చేసేందుకు జీవీఎంసీ ముందుకు రావడం చాలా సంతోషం. ఇప్పటికే లయన్స్‌క్లబ్ ద్వారా అందరి సహకారంతో చెరువులో కొంత అభివృద్ధి పనులు చేపట్టాం. పార్క్‌ను అభివృద్ధి చేస్తే ఇక్కడ ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుంది.

- బి. ఆనందరావు. లయన్స్‌క్లబ్ ప్రతినిధి

అందరికీ ఉపయోగ పడుతుంది



కరణం కోనేరును అన్ని విధాల అభివృద్ధి చేస్తే అందరికీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతానికి ఈప్రాంతంలో ఎటువంటి పార్కులు లేకపోవడంతో ఉక్కుటౌన్‌పిప్పు లేక కూర్మన్నపాలెం వెళ్లాల్సి వస్తుంది. కోనేరు అభివృద్ధికి జీవీఎంసీ ముందుకు రావడం అభినందనీయం.

- యలమర్తి వెంకటరావు. లంకెలపాలెం

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాతలకు ప్రశంసాపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పీలా గోవింద్

పెందుర్తి : రక్తదానం ప్రాణదానంతో సమానమని అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ అన్నారు. సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెందుర్తి రాతి చెరువు వద్ద ఉన్న భూలోకాంబ ఆలయ ప్రాంగణంలో ఆదివారం రక్తదాన, నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే పీలా గోవింద్ ఈ శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ రక్తదాన్నాన యువత సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. అనంతరం రక్తదాతలకు ఎమ్మెల్యే పీలా జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ శిబిరంలో 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు దాడి శ్రీను, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పెందుర్తి : పెందుర్తి బీసీ కాలనీ మహలక్ష్మీనగర్‌లో ఉన్న దుర్గాదేవి ఆలయ తొమ్మిదో వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు కనకదుర్గ స్తోత్రం పఠించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడు దుర్గాదేవి ని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఊరేగింపుల్లో అశ్లీల నృత్యాలు చేస్తే చర్యలు

- ఎస్సై టీ మల్లేశ్వరరావు హెచ్చరిక



సబ్బవరం : వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఊరేగింపులో అశ్లీల నృత్యాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్బవరం ఎస్సై తోట మల్లేశ్వరరావు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. పోలీసులు పెట్టిన నిబంధనలను అంగీకరించన తర్వాతే ఉత్సవ నిర్వాహకులకు అనుమతి ఇచ్చామని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు.

వినాయక మండపాల వద్ద అన్న సమారాధనలు



బీసీ కాలనీలోని మండపంలో అప్పలనాయుడు



నాయుడుతోట వుడా అపార్ట్‌మెంట్ ఉత్సవ కమిటీ

పరవాడ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పలు చోట్ల అన్నసమారాధన కార్యక్రమాలు జరిగాయి. గొర్లివానిపాలెం పంచాయతీ పరిధి బీసీ కాలనీలోని వినాయకుని మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధనను పెందుర్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడు ప్రారంభించారు. పరవాడ సినిమాహల్ జంక్షన్ వద్ద ప్రతిష్టించిన వినాయకుడి మండపం వద్ద, పరవాడ జగన్నాథం వీధి వద్ద ప్రతిష్టించిన వినాయకుని మండపం వద్ద అన్నసమారాధనను నిర్వహించారు. రావాడ పంచాయతీ పరిధి శృంగారపాడులో వినాయకుడి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధనను బండారు అప్పలనాయుడు ప్రారంభించారు.

వేపగుంట : వేపగుంట, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఆదివారం అన్నసమారాధన కార్యక్రమాలు జరిగాయి. వేపగుంట వరలక్ష్మీనగర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి డివినిటి హౌసింగ్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సదాశివుని రమాశంకర్ పట్నాయక్ ఆర్థిక సహాయం అందజేశారు. నాయుడుతోట వుడా అపార్ట్‌మెంట్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించారు. నాయుడుతోట దరి మేఘాద్రిగెడ్డ రహదారిలో ఉన్న లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మంది అన్నదానం చేశారు. శ్రీలక్ష్మీనరసింహనగర్ కాలనీ, భరత్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

వేపగుంట : నాయుడుతోట నుంచి సిమెంట్ కంపెనికీ వెళ్లే మార్గంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సిబ్బంది ఆదివారం మరమ్మతులు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ బాక్సులో సమస్య వల్ల ఇక్కడ తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దీనిపై ఫిర్యాదులు అందడంతో విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. దీంతో ఆదివారం మధ్యాహ్నం దాదాపు రెండు గంట పాలు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

తీరంలో పోలీసు బందోబస్తు

పరవాడ : వినాయక విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం సముద్ర తీరంలో ఆదివారం రాత్రి పరవాడ పోలీసలు బందోబస్తును ఏర్పాటు చేశారు. విగ్రహాలు నిమజ్జనం చేయడానికి వచ్చే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యగా ఐదుగురి సిబ్బందిని బందోబస్తుగా నియమించినట్లు ఎస్ఐ జి. వెంకటరావు తెలిపారు. ఉత్సవాల ముగిసే వరకు తీరంలో బందోబస్తు కొనసాగుతుందన్నారు. నిర్వాహకులు రాత్రి పది గంటల లోపు విగ్రహాలను తీరానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విగ్రహాలను నిమజ్జనం చేసే క్రమంలో నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని కోరారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



బహుమతి అందజేస్తున్న మాధవీలత

పరవాడ : పరవాడ జగన్నాథవీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సుమారు 60 మంది మహిళలు పోటిలో పాల్గొన్నారు. విజేతకు వెన్నెలపాలెం సర్పంచ్ బండారు మాదవీలత బహుమతి అందజేశారు. ఆదివారం రాత్రి నిమజ్జనోత్సవం నిర్వహించారు.

కొండవాలు ప్రాంతంలో ఫ్యాగింగ్

వేపగుంట : వేపగుంట, నాయుడుతోట కొండవాలు ప్రాంతాల్లో దోమల నియంత్రణకు జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. జడ్సీ శివాజీ ఆదేశాల మేరకు మలేరియా సిబ్బంది నాయుడుతోట బంటాకాలనీ, అప్పలనర్సయ్యనగర్, వెంకటసాయినగర్ కొండపైన, వేపగుంట ముత్యమాంబ కాలనీ, తదితర ప్రాంతాల్లో ఫ్యాగింగ్ చేశారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : అర్జున్ రెడ్డి : 10.45 ; 1.45; 5.45, 8.45

స్క్రీన్ 2 : ఆనందో బ్రహ్మ - 10.45; 5.45, 1.45; 8.45


గోపాలపట్నంలో ఆదివారం సాయింత్రం కమ్ముకున్న మేఘాలు

గోపాలపట్నంలో మోస్తరు వర్షం

గోపాలపట్నం: ఆదివారం సాయింత్రం కురిసిన వర్షానికి గోపాల పట్నం పరిసర ప్రాంతాలు ఒక్కసారిగా చల్లబడ్డాయి. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉన్నప్పటికీ సాయింత్రం ఒక్కసారిగా దట్టమైన మేఘాలు కమ్ముకుని ఓ మోస్తరు వర్షం కురవడంతో వాతావరణం మరింత చల్లబడింది. కాగా సాయింత్రం వేళలో ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు కాస్త జోరుగా సాగుతాయి. అయితే సాయింత్రం వేళ వర్షం కురవడంతో ఫుట్‌పాత్ వ్యాపారులు డీలా పడ్డారు.


గుల్లలపాలెంలో ఫాగింగ్‌ను పర్యవేక్షిస్తున్న జీవీఎంసీ అధికారులు

గుల్లలపాలెంలో పారిశుధ్యంపై అవగాహన

శ్రీహరిపురం: గ్రేటర్ విశాఖ 46వ వార్డు గుల్లలపాలెం ప్రాంతంలో ఓ వ్యక్తికి డెంగ్యూ లక్షణాలు కనిపించడంతో జీవీఎంసీ జోనల్-4 కమిషనర్ రమణమూర్తి, సహాయ వైద్యాధికారి మురళీమోహన్ ఆదివారం ఆయా ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నీటి నిలువలను ఉంచరాదని, ఖాళీ కొబ్బరి బొండాలను పరిసరా ప్రాంతాలలో ఉంచరాదని సూచించారు. ఫ్రిజ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి సోకిన వ్యక్తి ప్రస్తుతం కేజీహెచ్‌లో వైద్యసేవలు పొందుతున్నారని, ఆయన ఆరోగ్య పరిస్థితి సక్రమంగానే ఉందని తెలిపారు.


మంచినీటి బోరుకు శంకుస్థాపన

సింధియా: మంచినీటి అవసరాల నిమిత్తం సుమారు రూ.30 వేల ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో మంచినీటి బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ 49వ వార్డు పరిధి ప్రకాష్‌నగర్‌లో ఎంసీహెచ్ స్కూల్ ఆవరణలో మంచినీటి బోరు ఏర్పాటు భూమిపూజకు ముఖ్యఅతిథిగా జిల్లా వాణిజ్యశాఖ కార్యదర్శి మరుపల్లి కామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ కృషి ఫలితంగా మంచినీటి బోరు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

ఆకర్షణీయంగా గణపయ్య ప్రతిమలు


నేతాజీనగర్‌లో మట్టి వినాయకుడు


యల్లపువానిపాలెం ఎస్సీ కాలనీలో వినాయకుడు, కుమారస్వామిల ప్రతిమ


ఏనుగుపై ఆశీనుడైన గణపయ్య


ఏకేసీ కాలనీలో బిస్కెట్ ప్యాకెట్లతో..


యల్లపువానిపాలెం కూడలిలో సరస్వతి పుత్రుడిగా..



వివిధ ఆకృతుల్లో యోగాసనాలు వేస్తున్న కాలనీవాసులు, తిలకిస్తున్న అభ్యాసకులు

ఉత్సాహంగా యోగా సాధన

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 67వ వార్డు పరిధి సీతారామరాజునగర్ కాలనీ పార్కులో పతంజలి యోగ సమితి ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు. స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగ సమితి అధ్యక్షుడు వీవీ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలని అన్నారు. యోగా వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో దృఢంగా తయారవుతామని అన్నారు. సీతారామరాజునగర్ పార్కులో స్వచ్ఛమైన వాతావరణంలో యోగాసనాలు వేసేందుకు కాలనీవాసులు అధిక సంఖ్యలో రావడం ఆనందకరమని అన్నారు. అనంతరం యోగా సమితి వారు చేసిన విన్యాసాలు అందిరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, యోగ నిర్వాహకులను సత్కరించారు.

అప్పన్న సన్నిధిలో స్వాతి నక్షత్ర నృసింహ హోమం

విశాఖపట్నం: వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో ఆదివారం ఉదయం స్వాతి నక్షత్ర నృసింహ హోమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దేవాలయ ఉపప్రధానార్చకుడు ఇరగవరపు వెంకట రమణాచార్యుల ఆధ్వర్యంలో మండపారాధన, కలశావాహన, పుణ్యా హవాచనం, విష్వక్సేనారాధనలతో హోమానికి శ్రీకారం చుట్టారు.


పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులు

కొండవాలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు

గోపాలపట్నం: కొండవాలు ప్రాంతాల నుంచి మురుగునీరు ప్రవహించే ప్రధాన కాలువలో చెత్త, పూడికతో నిండిపోవడంతో రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి మురుగునీరు పొంగి ప్రవహించింది. దీంతో స్థానిక శ్మశానవాటిక సమీపంలోని రవీంద్రనగర్‌లో కాలువ పరిసరాల్లో గల పలు ఇళ్లలోకి మురుగునీరు చేరి స్థానికులు ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో పారిశుధ్య సిబ్బంది ఈ ప్రాంతంలో ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఏఈ నగేష్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. మురుగు, చెత్త నిల్వ చేరకుండా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
4
గాజువాక
విశాఖ సిటీ। సోమవారం 28 ఆగస్టు 2017
గాజువాక । కూర్మన్నపాలెం । అక్కిరెడ్డిపాలెం । ఉక్కుటౌన్‌షిప్ । ఉక్కునగరం । పెదగంట్యాడ

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9397870137 ikm.krishnamurty@gmail.com

శిథిలావస్థకు చేరిన తుఫాన్ షెల్టర్

గంగవరంలోని తుఫాన్ షెల్టర్ శిథిలావస్థకు చేరుకున్నది. దీనికి సత్వరమే మరమ్మతులు నిర్వహించాలి. దీన్ని నిర్మించిన తరువాత సకాలంలో నిర్వహించకపోవడం వల్ల ఇది ఈ పరిస్థితికి చేరుకున్నది. వరదలు, తుఫాన్ వంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు గంగవరం, పల్లిపాలెం, జాలరిపల్లి పాలెం కాలనీలకు చెందిన ప్రజలు తలదాచుకునేందుకు దీన్ని నిర్మించారు. దీనికి నిర్వాహణ లోపం కారణంగా గచ్చులు, పై శ్లాబు పెచ్చులు ఊడిపోయాయి. గోడలు బీటలు వారాయి. ఈ భవనంలోనికి వెళ్లేందుకు స్థానికులు భయపడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని పూర్తి స్థాయిలో దీన్ని నిర్వహించాలని కోరుతున్నాం.

శ్రీను, పల్లిపాలెం

'సుజల స్రవంతి' ఏర్పాటు చేయాలి

స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రారంభించిన ఎన్టీఆర్ సుజల స్రవంతిని పాత గాజువాక ప్రాంతంలో కూడా ఏర్పాటు చేయాలి. ఈ ఏర్పాటు వల్ల స్థానిక కాలనీలకు చెందిన వేలాది మందికి స్వచ్ఛమైన తాగునీరు లభిస్తుంది.

పాతగాజువాక, బత్తుల శ్రీనివాసరావు

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

కంటైనర్ లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ఆటోనగర్: అనకాపల్లి నుంచి నగరానికి వెళుతున్న కంటైనర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆదివారం ఉదయం వేగంగా ప్రయాణిస్తున్న ఈ కంటైనర్ లారీ అదుపు తప్పడంతో ఎడమవైపు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడు పడిపోయాడు. ద్విచక్ర వాహనదారుడి తలపై నుంచి టైర్ వెళ్లినప్పటికీ హెల్మెట్ ధరించి ఉండడంతో ప్రాణాపాయం తప్పి గాయాలతో బయటపడ్డాడు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. కాగా కంటైనర్ డ్రైవర్ దారి పొడవునా ప్రమాదాలకు కారణమయ్యాడని ఘటనా స్థలంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది తెలిపారు. ఆటోనగర్ కూడలిలో ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టి ఆగకుండా వేగంగా వెళ్లి.. బీహెచ్‌పీవీ వద్ద ఓ కారును ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జయ్యిందని, జిల్లాలో మరోక చోట కూడా ప్రమాదానికి కారణమయ్యాడని ట్రాఫిక్ సిబ్బంది తెలిపారు. కంటైనర్ లారీని, డ్రైవర్‌ను గాజువాక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

లారీ-బస్సు ఢీ: ఇద్దరికి గాయాలు

అక్కిరెడ్డిపాలెం: జాతీయ రహదారిపై ఆదివారం నాతయ్యపాలెం వద్ద లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. గాజువాక నుంచి ఎన్ఏడీ వైపు ఆదివారం మధ్యాహ్నం వెళ్తున్న లారీ నాతయ్యపాలెం జంక్షన్ వద్దకు వచ్చేసరికి రహదారిపై అమర్చిన స్పీడ్‌బ్రేకర్లను చూసి డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో అదే దశలో కాకినాడ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు లారీని వెనుక నుంచి బలంగా ఢీకింది. బస్సు ముందు భాగం అద్దాలు పగలడంతో బస్సులోని ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. వీరికి చికిత్స నిమిత్త ఆస్పత్రికి తరలించి గాజువాక పోలీసులు కేసు నమోదు చేశారు.

అనుపు ఉత్సవాలకు తీరంలో ఏర్పాట్లు

పెదగంట్యాడ: వినాయక చవితి నిమజ్జనంలో భాగంగా అప్పికొండ, యారాడ తీరంలో భారీ ఏర్పాట్లు చేశారు. అనుపు ఉత్సవాలు ప్రారంభమవడంతో స్థానిక పోలీసులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. బారికేడు, విద్యుత్ లైట్లు సమకూర్చాను. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.


సైమన్‌నగర్‌లో..


వడ్లపూడి వాసవీ కల్యాణ మండపంలో..


గాజువాకలో సిద్ధి, బుద్ధి గణపతి

ఘనంగా గణనాథుని పూజలు

అగనంపూడి: పెదమడక మైదానంలో నవయువ యూత్ ఆధ్వర్యంలో సిద్ధి వినాయక మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. అలాగే.. స్థానిక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోంది. దిబ్బపాలెం రామాలయం వద్ద మండపంలో సిద్ధి వినాయక మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. సాయంత్రం స్వామివారిని తప్పెటగుళ్ళ, చిడతలు, కోలాటాల నడుమ ఊరేగించి నిమజ్జనం చేశారు.


పెదమడకలో గణనాథుడు

కూర్మన్నపాలెం: వడ్లపూడిలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆదివారం అన్నసమారాధన చేపట్టారు. కార్యక్రమంలో కారుమూరి మహేష్, సోము సతీష్, ప్రగడ వేణుబాబు, ఆడారి శ్రీను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సైమన్‌నగర్‌లో కాలనీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వర రావు దర్శించుకున్నారు. కణితి రామాలయం వీధిలో బొజ్జ గణపయ్యకు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. యాదవ జగ్గరాజు పేటలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో జిల్లా టీడీపీ నాయకులు గొలగాని సన్యాసిరావు, హేమంత్ ప్రత్యేక పూజలు చేశారు.

నిబంధనలు వివాదాస్పదం!

జీవో నంబర్ 301 పట్టాల్లో షరతులు
తొలగించాలంటున్న లబ్ధిదారులు
ఆందోళనకు సిద్ధపడుతున్న పట్టాదారులు

గాజువాక టౌన్: గాజువాక హౌస్ కమిటీ భూ లబ్ధిదారులకు పంపిణీ చేసిన పట్టాల్లోని నిబంధనలు పంపిణీ చేసిన జీఓ 301 పట్టాల్లోని నిబంధనలు వివాదాస్పదంగా మారాయి. ఏమాత్రం మేలు చేకూరని పట్టాలు పంపిణీ చేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో లబ్ధిదారుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. కాగా.. లబ్ధిదారులతో కలిసి ఉద్యమించేందుకు కాంగ్రెస్, వైసీపీ, సీపీఎం, సీపీఐ సన్నద్ధమవుతున్నాయి.

23 ఏళ్లుగా గాజువాక ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యను పరిష్కరించడంలో భాగంగా ప్రభుత్వం 301 జీవోను విడుదల చేసింది. ఏడు వేల మందికిపైగా గత నెల 26న ముఖ్యమంత్రి పట్టాలు అందజేశారు. అయితే.. ఐదేళ్ల తర్వాత ఆయా స్థలాలు అన్యాక్రాంతం చేయడానికి అనుమతి ఉండంటూ నిబంధనల్లో



పేర్కొనడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. వీరికి అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలిచాయి.

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..

పల్లా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే



పట్టాల్లోని నిబంధనల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాను. రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని రాద్ధాంతం చేయడం తగదు.

కాకినాడలో ఎమ్మెల్యే పల్లా ప్రచారం

గాజువాకటౌన్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఆదివారం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. కాకినాడలోని పలు వార్డుల్లో పర్యటించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, నాయకులు కాకి గోవిందరెడ్డి, కరణం కనకరావు, దొడ్డి రమణ, పప్పు శంకర్‌రావు, కత్తి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల ప్రచారం

ఉక్కుటౌన్‌షిప్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో స్టీల్‌ప్లాంట్ బీజేపీ, టీడీపీ నాయకులు వెన్నా శ్రీరామ్మూర్తి, రాందాస్ నరేంద్ర పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పి.ఎన్.వి.మాధవ్‌తో కలిసి ఆదివారం కాకినాడలోని పలు ప్రాంతాల్లో వీరు ప్రచారం చేశారు. కాకినాడ కార్పొరేషన్‌లో టీడీపీ విజయం ఖాయమని వారు పేర్కొన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: పిదా
స్క్రీన్-2: విపూరం
శ్రీకన్య స్క్రీన్-3: ఆనందో బ్రహ్మ
విశేష్: ప్రతిక్షణం; లక్ష్మి: అర్జున్ రెడ్డి
లక్ష్మీకాంత్: నిన్ను కోరి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): అర్జున్‌రెడ్డి
అరుణ(పెదగంట్యాడ): వివేకం
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): వివేకం
ఎస్‌వీసీ లిఖిత (శ్రీహరిపురం): వివేకం
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకండ్ షో); స్క్రీన్2: ఆనందోబ్రహ్మ (2 షోస్), అరున్‌రెడ్డి (2 షోస్) స్క్రీన్3: వివేకం

ఉక్కు విద్యార్థుల ఆత్మీయ కలయిక

పెదగంట్యాడ: స్థానిక విశాఖ విమల విద్యాలయం 2002 బ్యాచ్‌కు చెందిన 240 మంది విద్యార్థులు ఆదివారం ప్రాంగణంలో సమావేశమయ్యారు. పదిహేనేళ్ల తర్వాత కలుసుకోవడంతో తమ విద్యార్థి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఎక్కడెక్కడో వివిధ ఉద్యోగ, వృత్తుల్లో స్థిరపడిన వీరంతా ఉత్సాహంగా గడిపారు. కాగా.. పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు నవంబర్‌లో నిర్వహించేందుకు పాఠశాల


సమావేశంలో పూర్వ విద్యార్థులు

యాజమాన్యం ముందుకు వచ్చింది. ఈ వేడుకల్లో అన్ని బ్యాచుల పదో తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొనేలా ఏర్పాటు చేస్తామన్నారు.

ఆరిలోవ నూతన ఎస్‌ఐగా అప్పారావు బాధ్యతల స్వీకారం

ఆరిలోవ: ఆరిలోవ పోలీసుస్టేషన్ ఎస్ఐగా బి.అప్పారావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయనగరం నుంచి ఆరిలోవ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఆరిలోవ స్టేషన్‌లో నలుగురు ఎస్ఐలు ఉన్నారు.

నిమజ్జనానికి ముగ్గురు ఎస్‌ఐలు 20 మంది కానిస్టేబుళ్లు

ఆరిలోవ: ఆదివారం వినాయక నిమజ్జనం నిమిత్తం ముగ్గురు ఎస్ఐలు, 20 మంది పోలీసు కానిస్టేబుళ్లను నియమించినట్టు ఆరిలోవ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా 40 మంది గజఈతగాళ్లను, వారికి సహాయకులుగా మరో 15 మంది నియమించినట్టు తెలిపారు.

9మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

ఎంవీపీకాలనీ: సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం 9 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. నెల్లూరు మెస్ ఎదురుగా ఉన్న ఓ హోటల్‌లో పేకాడుతున్నారన్న సమాచారం అందుకున్న సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఏసీపీ చిట్టిబాబు పర్యవేక్షణలో దాడి చేసి 9 మందిని అరెస్ట్ చేశారు. సంఘటనా స్థలంలో లభించిన రూ.53,750 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను స్వాధీనం చేసుకున్న నగదుతోసహా టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు.

'హక్కుల సాధనకు దళితులు కృషి చేయాలి'

విశాఖపట్నం: దళితులు ఏకతాటిపై ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పోస్టల్ విభాగం ఏపీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్కిల్ వర్కింగ్ కమిటీ డివిజినల్ కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దళితులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.

రోడ్డుపై భవన నిర్మాణ సామగ్రి




రోడ్డుపై నిల్వ ఉన్న నిర్మాణ సామగ్రి

వెంకోజీపాలెం: ఇసుకతోటలోని ఓ ఇంటి యజమాని రోడ్డుపైనే భవన నిర్మాణ సామగ్రి వేసి నిల్వ ఉంచడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుకతోట జంక్షన్ నుంచి వీధుల్లోకి రాకపోకలు సాగించే రహదారిపై ఓ ఇంటి యజమాని అడ్డంగా నిర్మాణ సామగ్రిని వేసేశారు. ఇసుక, కంకర రోడ్డును పూర్తిగా మూసివేయడంతో వాహనాలు ప్రయాణించే అవకాశం లేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని, మార్గాన్ని సుగమనం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జీవీఎంసీ విద్యార్థులకు స్మార్ట్ క్లాసులు

ఉపాధ్యాయులకు కంప్యూటర్‌పై శిక్షణ
తర్వాత విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లపైనే బోధన
ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయులకు మెయిల్‌ఐడీ

పెదవాల్తేరు: నగరం స్మార్ట్‌గా అయినపుడు పాఠశాలలు కూడా స్మార్ట్‌గా ఉండాలని నగరపాలక సంస్థ ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్ విద్యను ప్రారంభించింది. చేతిలో ల్యాప్‌టాప్‌లు, వాటిని భద్రపరుచుకునేందుకు వసతులతో పాఠశాలల్లో స్మార్ట్ గదులను జీవీఎంసీ ఏర్పాటు చేసింది. విశాఖ స్మార్ట్ సిటీగా మారిన నేపథ్యంలో జీవీఎంసీ అధికారులు ఎంపిక చేసిన ఆరు పాఠశాలలను స్మార్ట్‌గా మార్పు చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే ల్యాప్‌టాప్‌ల్లో పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. ఈ మేరకు ఆరు పాఠశాలలకు కంప్యూటర్లు, ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. ఒక తరగతి గదిలో 40 వరకు ల్యాప్‌టాప్‌లతో బోధిస్తున్నారు. పెదవాల్తేరు కేడీపీఎం, ఎంవీడీ ఉన్నత పాఠశాలలో ఒక్కొక్క స్కూల్‌లో రెండు స్మార్ట్ రూమ్‌లు, చినవాల్తేరులోని శ్రీరంగపురం ప్రాథమిక పాఠశాలలో వాల్తేరు-1, వాల్తేరు-2,



జీవీఎంసీ సమకూర్చిన ల్యాప్‌టాప్‌లు

పెదవాల్తేరు జాలారిపేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ఒక్కొక్క స్కూల్‌కి ఒక క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేసింది. కేడీపీఎం హైస్కూల్‌లో- 80, ఎంవీడీ హైస్కూల్‌లో- 40, జాలారీపేటప్రాథమిక పాఠశాలో- 40, వాల్తేరు-1 ప్రాథమిక పాఠశాలలో-20, వాల్తేరు-2 ప్రాథమిక పాఠశాలలో-30, శ్రీరంగపురం ప్రాథమిక పాఠశాలలో- 29 ల్యాప్‌ట్యాప్‌లు అందజేశారు. పుస్తకాలు, రాతలు లేకుండా పేపర్ లెస్ విద్యావ్యవస్థగా జీవీఎంసీ అధికారులు మార్చారు. పరీక్ష నిర్వహణ కూడా కంప్యూటర్లపైనే నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. పాఠ్యాంశాల సమాచారం కూడా కంప్యూటర్లలోనే పొందుపరుస్తున్నారు. గూగుల్ ఐఎల్, ఎఫ్ఎస్ సంస్థల సహకారంతో ముందుగా ఉపాధ్యాయులకు కంప్యూటర్‌పై శిక్షణ ఇచ్చి, తరువాత విద్యార్థులకు విద్యాబోధన చేస్తారు. ఒక పాఠశాలకు ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించారు.

ఆరిలోవలో వర్షం

పల్లపు ప్రాంతాలు జలమయం
పాదచారులు, ద్విచక్రవాహనచోదకుల ఇబ్బందులు

ఆరిలోవ: ఆరిలోవలో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం అయ్యాయి. ద్విచక్రవాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సూర్యతేజనగర్‌లో రహదారి చెరువును తలపించింది. వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు అడుగున్నర లోతుగా నీరు ఏరులా ప్రవహించింది. చినగదిలి సాయిబాబా గుడివద్ద రహదారిపై వర్షపు నీరు పొంగి పొర్లింది. సంజయ్‌గాంధీ కాల



ఆరిలోవలో జలమయమైన రహదారి

నీలోతట్టు ప్రాంతంలో నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏదురయ్యాయి.



ర్యాలీలో నిర్వహిస్తున్న ఆశ్య ఫౌండేషన్ ప్రతినిధులు

డ్రగ్స్, మద్యం నియంత్రణపై
అవగాహన ర్యాలీ

బీచ్‌రోడ్డు: డ్రగ్స్, మద్యం నియంత్రణపై ఆశ్య హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఉదయం ఆర్కేబీచ్ కాళీమాత గుడి వద్ద నుంచి ఆశ్య హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్లకార్డులు చేత పట్టుకుని డ్రగ్స్, మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరుతూ అవగాహన కల్పించారు. డ్రగ్స్, మద్యం యువతను పెడదోవ పట్టిస్తున్నాయని ఇలాంటి రుగ్మతల నుంచి యువతను కాపాడడం కోసం అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు నల్లా గోవింద్ తెలిపారు. వివిధ కార్యక్రమాల రూపంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గౌతమ్ ప్రణయ్, మధు, అనంత్, శిరిష, మేఘన, గౌతమ్, కీర్తన పాల్గొన్నారు.

కశ్యప దరఖాస్తులకు తుదిగడువు 15

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా అమలుచేస్తున్న కశ్యప పథకంలో పింఛన్ పొందడానికి సెప్టెంబరు 15లోగా దరఖాస్తు చేసుకోవాలని భీమిలి నియోజకవర్గ ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ కో-ఆర్డినేటర్ రొంపిచెర్ల కృష్ణమాచార్యులు తెలిపారు. 65 సంవత్సరాలు పైబడిన వారు ఈ పథకానికి అర్హులన్నారు.

వీధి కుక్కల స్వైరవిహారం

వెంటపడి గాయపరుస్తున్నాయంటూ
స్థానికుల ఆందోళన
అరికట్టాలని డిమాండ్

విశాలాక్షినగర్: విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెం, సంజీవ్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాలలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. స్థానికులు ఇళ్లకు చేరుకోవాలంటే ఎటునుంచి ఏ కుక్క వచ్చి మీద పడి దాడి చేస్తుందో అన్న ఆందోళనలో ఉన్నారు. విశాలాక్షినగర్ బీవీకే విద్యాలయానికి వెళ్లే మార్గంలోను, సంజీవ్‌నగర్ కాలనీ, జోడుగుళ్లపాలెం వీధుల్లోను కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. రహదారిపై వెళ్లే ద్విచక్రవాహనచోదకులను వెంబడిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. విద్యార్థులు పాఠశాలకు వెళ్లే మార్గంలో మాటువేసి దాడికి దిగుతున్నాయి. రాత్రిపూట అరుస్తూ స్థానికులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఇవి కరిస్తే రేబిస్ నివారణ వ్యాక్సిన్ స్థానికంగా లేకపోవడం వలన ఇటు సాగర్‌నగర్ కానీ, ఆరిలోవ ఆస్పత్రికి కాని పరుగులు తీయాల్సి



విశాలాక్షినగర్‌లోని ఓవీధిలో సంచరిస్తున్న కుక్కలు

వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అక్కడ కూడా అందుబాటులో లేకపోతే కేజీహెచ్‌ను ఆశ్రయించాల్సిందేనని చెబుతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కుక్కలను జీవీఎంసి సిబ్బంది ఇక్కడకు తీసుకువచ్చి వదిలివేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణం అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో వీధి కుక్కలను అరికట్టాలని కోరుతున్నారు.

రూ.2.5 కోట్లతో లుంబినీ పార్కు అభివృద్ధి



లుంబినీ పార్కు స్వాగతద్వారం

ఎంవీపీకాలనీ: హుద్ హుద్ తుఫాన్ కారణంగా ధ్వంసమైన లుంబీనీపార్కు (అప్పుఘర్)లో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. కొద్ది నెలల కిందట లుంబినీ పార్కు బీచ్ వైపు ప్రహరీ గోడ నిర్మాణం కోసం పునాది పనులు జరిగాయి. ఇప్పుడు పార్కులో సుమారు 2.50 కోట్ల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్టు సిబ్బంది తెలిపారు. దీంతో లుంబినీ పార్కు మునుపటి వైభవాన్ని సంతరించుకోనుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పార్కు సందర్శకులతో కళకళలాడుతుందని పేర్కొంటున్నారు.



పార్కులో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు

చీకటి పడితే వణుకే..


రాత్రయితే ఇలా..


అంగటిదిబ్బ రోడ్డు

- అంగటిదిబ్బ రోడ్డులో వెలగని వీధి దీపాలు
- రాత్రయితే మందుబాబుల వీరంగం
- భీతిల్లుతున్న మహిళలు, వాహనచోదకులు
- లైట్లు, పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికుల వేడుకోలు

మహారాణిపేట: జీవీఎంసీ 20వ వార్డు అంగటిదిబ్బ రోడ్డులో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఏయూ మహిళా హాస్టల్, ప్రైవేటు ఆస్పత్రులకు ఇటుగానే వెళ్లాలి. దీంతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యమున్న ఈ రహదారిలో రాత్రి వేళలో ప్రయాణించాలంటే చాలా కష్టం. వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రమాదాలతో పాటు చెయిన్ స్నాచింగ్‌లు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో రాత్రి వేళ ఇటువైపు వెళ్లడానికి మహిళలు భయాందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో పట్టపగలే చెయిన్ స్నాచింగ్‌లు జరుగుతుంటాయి. గతంలో ఇక్కడ రెండు హత్యలు కూడా జరిగాయి. ఈ రోడ్డులో పగలు వెళ్లడానికి జనం భయపడుతుంటే దీనికి తోడు వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళ ఇటు వైపు వెళ్లడానికి ఎవరూ సాహసించడం లేదు. ఈ రోడ్డులోనే విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్లడ్ బ్యాంక్, ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నాయి. అంగటిదిబ్బ, భారతీ హాస్పటల్ వెనుక రోడ్డులోని వారికి ఇదే ప్రధాన మార్గం.

రాత్రయితే మందుబాబుల వీరంగం

రాత్రయితే చాలు ఈ రోడ్డు చీకటిగా ఉండడంతో మందుబాబులు ఇక్కడికి చేరతారు. మద్యం సేవించి గొడవలు పడుతుంటారు. అటుగా వెళ్లే వారిపై దురుసుగా ప్రవర్తిస్తుంటారు. కొన్నిసార్ల యితే వాహనచోదకులపై దాడులకు దిగుతుంటారు. అధికారులు స్పందించి ఈ రోడ్డులో వీధి దీపాలు, పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రాత్రయితే భయం



వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నాం. బయటకు రావాలంటే భయపడుతున్నాం. మహిళలు రాత్రి వేళ ఈ రోడ్డులో వెళ్లడం చాలా కష్టం. మందుబాబుల బెడద కూడా ఎక్కువగా ఉంది.

- పిలకా లక్ష్మి, స్థానికురాలు

వీధి దీపాలు లేక..



ఈ రహదారిలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రయితే చీకటిమయంగా ఉంటోంది. చీకటిగా ఉండడంతో అనేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. గతంలో ఇక్కడ అనేక నేరాలు జరిగాయి. చాలా భయంగా ఉంటోంది.

- కాదురి లక్ష్మి, స్థానికురాలు

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

జ్ఞానాపురం: స్థానిక నిర్మల హృదయ్ భవన్‌లో ఆదివారం జూబ్లీ స్కూల్ విద్యార్థినులు మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. అనాథలను పరామర్శించి వారిని ఉత్సాహపరిచే రీతిలో పాటలు పాడారు. మదర్ థెరిస్సా సేవలను నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలు ఈ భవన్‌లోని అనాథల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో జూబ్లీ స్కూల్ ప్రిన్సిపాల్ మంజుల, నిర్మల హృదయ్ సిస్టర్లు, సిబ్బంది, 44వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు వి.వేలాంగిణిరావు తదితరులు పాల్గొన్నారు.


పాటలు పాడుతున్న విద్యార్థినులు


ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యుడు

వ్యాయామంతోనే ఆరోగ్యం

జగదాంబ సెంటర్: వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు రోజూ అరగంట సేపు వ్యాయామం, వాకింగ్ క్రమం తప్పకుండా చేయాలని డాక్టర్ కె.కూర్మనాథ్ సూచించారు. జగదాంబ లేపాక్షి పరిధిలోని విజేత ఆస్పత్రిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఎండీ కె.కూర్మనాథ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అందరూ ఒత్తిడికి గురవుతున్నారని, వ్యాయామం, యోగా, నడక, స్విమ్మింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. వ్యాయామానికి రోజూ కొంత సమయాన్ని కేటాయిస్తే వ్యాధులు దరిచేర వని సూచించారు. అనంతరం సుమారు 350 మందికి బీపీ, షుగర్, బ్లడ్, యూరిన్ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు కె.పద్మావతి, విజయలక్ష్మి, పార్థసారధి, గాంధీ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

భక్తులతో పోటెత్తిన ఎర్నిమాంబ ఆలయం

జ్ఞానాపురం: దేవాదాయధర్మాదాయశాఖ పరిధిలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానం ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఆదివారం అమ్మవారికి ప్రీతికరమైనరోజు కావడంతో వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. మధ్యాహ్నం వరకు రద్దీ కొనసాగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈఓ కీర్తి శ్రీనివాసరావు ఏర్పాట్లు చేశారు.


కార్యక్రమంలో పాల్గొన్న కేజీహెచ్ సూపరింటెండెంట్ అర్జున్

'హక్కుల సాధనకు దళితులు కృషి చేయాలి'

మహారాణిపేట: దళితులు ఏకతాటిపై ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో పోస్టల్ విభాగం ఏపీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్కిల్ వర్కింగ్ కమిటీ డివిజినల్ కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అన్ని రంగాల్లో రాణించాలని, దళితులపై జరుగుతున్న దాడులను సమష్టిగా ఎదుర్కోవాలని సూచించారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎమ్‌కే ఆహిర్‌వార్, హరిప్రసాద్ శర్మ, ఎ.మంగరాజు తదితరులు పాల్గొన్నారు.


అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు



అల్లిపురం: అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీ శయన సంఘం జిల్లా అధ్యక్షుడు తోట వాసుదేవరావును నియమించారు. ఈ మేరకు ఆలిండియా గౌడ సంఘం చైర్మన్ పి.శివనాగేశ్వరరావుగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన చైర్మన్ నాగేశ్వర రావుకు వాసుదేవ రావు కృతజ్ఞతలు తెలిపారు.

లారీ-బస్సు ఢీ: ఇద్దరికి గాయాలు

విశాఖపట్నం: జాతీయ రహదారిపై ఆదివారం నాతయ్యపాలెం వద్ద లారీని ఆర్టీసి బస్సు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. గాజువాక నుంచి ఎన్ఏడీ వైపు ఆదివారం మధ్యాహ్నం వెళ్తున్న లారీ నాతయ్యపాలెం జంక్షన్ వద్దకు వచ్చేసరికి రహదారిపై అమర్చిన స్టాపర్లను చూసి డ్రైవర్ షడన్ బ్రేక్ వేశాడు. దీంతో అదే దశలో కాకినాడ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు లారీని వెనుక నుంచి బలంగా ఢీకింది. బస్సు ముందు భాగం అద్దాలు పగలడంతో బస్సులోని ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు.



జన్మదిన శుభాకాంక్షలు
ఒక "భరోసా"
ఒక "ఆత్మీయత"
ఒక "త్యాగం"
ఒక "పోరాటం"
ఒక "ధైర్యం"
అందుకే మీరు మా బలం
మేము మీ దళం
జనంకోసం పుట్టిన మా అన్నయ్య
గౌ॥శ్రీ బొగ్గు శ్రీను గార్కి
జన్మదిన శుభాకాంక్షలు
బొడ్డేటి నాగేశ్వరరావు
కాండ్రేగుల శివఅప్పారావు
పుక్కళ్ళ ప్రసాద్
వెంకటేశ్వరరావు (చిన్ని)
కార్తిక్ కుట్ట
సందీప్
గండిబోయిన నూకరాజు
యస్. నాగేశ్వరరావు
వేగి వెంకటేష్
సనపల చిన్నబాబు
నల్ల కిరణ్ కుమార్
జి. కనకరాజు
దీప్ కుమార్
పిల్లా వెంకటేశ్వరరావు
కోసూరు వినయ్
చిన్న మర్రిపాలెం
దాసరి శ్రీనువాసరావు
దీన బంద్
విజయవాడ శ్రీను
పండా శ్రీను
సురేష్ ఖాన్
సిద్దు
ఇంద్రానగర్ (రాము)
బాయ్ భులోక
జట్ని నారాయణ
సురేష్ జాక్సన్

ఆంధ్రజ్యోతి
5
పెందుర్తి
విశాఖ సిటీ। సోమవారం 28 ఆగస్టు 2017
పెందుర్తి । సబ్బవరం । పరవాడ । వేపగుంట । లంకెలపాలెం । నరవ



గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం సబ్బవరం మండలంలో అడుగడుగునా కనిపిస్తుంది. ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు పట్టించుకోవడం లేదు. జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల పలు గ్రామాలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. మరో పక్క జోడుగుళ్ల ప్రాంతంలో జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజలు హడలిపతున్నారు. ఆయా సమస్యలపై ఆంధ్రజ్యోతి కథనం

- పంట కాలువ పైపులు శిథిలం
- సాగు నీటి కోసం రైతుల అవస్థ
- కల్వర్టుల వద్ద లేని రక్షణ గోడలు
- మృత్యువాత పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని జీవీఎంసీ అధికారులు

రైవాడ కాలువపై శిథిలమైన పంట కాలువ పైపు

మహా నిర్లక్ష్యం



కొత్తరోడ్డు సమీపంలో రైవాడ కాలువపై ఉన్న కల్వర్టు

సబ్బవరం రూరల్ : విశాఖ ప్రజలకు తాగునీరు అందిస్తున్న రైవాడ కాలువ సబ్బవరం మీదుగా విశాఖపట్నం చేరుతుంది. 1980 ప్రాంతంలో ఈ కాలువ నిర్మాణం జరిగింది. ఇందుకు స్థానిక రైతులు నుంచి ప్రభుత్వం భూ సేకరణ చేసింది. చాలా గ్రామాల్లో సాగునీటి చెరువులును ఆనుకొని రైవాడ కాలువ నిర్మాణం జరిగింది. సాగునీటి చెరువులు నుంచి రైతుల పొలాల్లోకి ఎప్పటిలాగానే నీరు పోయేలా రైవాడ కాలువ పై నుంచి కాంక్రీటు పైపులు వేశారు. కొంత కాలం సక్రమంగా పని చేసిన ఈ గొట్టాలు క్రమేపీ శిథిలమయ్యి పగిలిపోయాయి. దీంతో చెరువులు నుంచి పొలాల్లోకి సాగునీరు వెళ్లేందుకు మార్గం లేకుండా పోయింది. పగిలిన పైపు గొట్టాల స్థానంలో కొత్తవి అమర్చాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారుల నుంచి స్పందన లేదని రైతులు అంటున్నారు. నీటి వసతి లేకపోవడంతో చాలా మంది సరుగుడు తోటలు వేసుకున్నారు. సబ్బవరం మండలంలో అంతకాపల్లి, వంగలి, టెక్కలిపాలెం, గొటివాడ, సబ్బవరం, అమృతపురం గ్రామాల మీదుగా రైవాడ కాలువ ప్రవహిస్తుంది. చాలా గ్రామాల్లో పైపు గొట్టాల సమస్య ఉంది. ఇటీవల టెక్కలిపాలెం గ్రామంలో 'మన గ్రామం-మన విశాఖ' కార్యక్రమం జరిగినప్పుడు స్థానిక రైతులు ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ పరిధిలో ఎనిమిది చోట్ల గొట్టాలు పగిలిపోయి నీరు ప్రవహించే పరిస్థితి లేదని అధికారులకు సమస్యను వివరించారు. పరిస్థితిని పరిశీలించిన ప్రత్యేకాధికారి జీవీఎంసీకి లేఖ రాయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

కల్వర్టుల వద్ద ప్రమాదాలు

అనకాపల్లి - ఆనందపురం రోడ్డులోని కొత్తరోడ్డు మలుపు వద్ద రైవాడ కాలువపై ఉన్న కల్వర్టు రక్షణ గోడలు చాలా కాలం కిందట కూలిపోయాయి. ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. పెద్దసంఖ్యలో క్షతగాత్రులయ్యారు. అదే విధంగా జోడుగుళ్ల జంక్షన్ నుంచి నరవ మీదగా విమానాశ్రయానికి వెళ్లే రోడ్డులో రైవాడ కాలువకు ఇరువైపులా రక్షణగోడలు లేవు. ఇక్కడ కూడా చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇటీవల ఇక్కడ జరిగిన ప్రమాదంలో ఓ ద్విచక్రవాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు పోతున్నా జీవీఎంసీ అధికారులు స్పందించడం లేదు. రక్షణ గోడలు ఏర్పాటు చేయడం, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం చేయడం లేదు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

తక్షణమే పైపులు ఏర్పాటు చేయాలి



రైవాడ కాలువపై పైపులు పగిలిన చోట కొత్త పైపులు ఏర్పాటు చేయాలి. చెరువులు నుంచి పొలాలకు సాగునీరు రావడం లేదు. ఇబ్బంది పడుతున్నాం. నీళ్ల లేక చాలా మంది సరుగుడు వేశారు. అధికారులు స్పందించి రైతుల ఇబ్బం దులు తొలగించాలి

- పైల చెల్లయ్య, రైతు టెక్కలిపాలెం

కామేశ్వరీ పీఠంలో స్వాతి నక్షత్ర పూజలు



పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతి అయ్యన్నపంతులు

పెందుర్తి : పెందుర్తిలోని సాధుమఠం సమీపంలో ఉన్న మహాకామేశ్వరీ పీఠంలో ఆదివారం స్వాతి నక్షత ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతి యుద్దనపూడి అయ్యన్నపంతులు స్వీయ పర్యవేక్షణలో కాల సర్పదోష నివారణ పూజలు, నాగశాంతి మహా యజ్ఞం నిర్వహించారు. నాగ ప్రతిష్ఠ చేశారు. రాహు, కేతు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి అయ్యన్నపంతులు భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణ చేస్తూ నాగ శాంతి పూజ, హోమం చేయడం వల్ల అధిక పుణ్యఫలం లభిస్తోందన్నారు. తొలుత పీఠంలో చేపట్టిన దశవిధ హారతులు, పుష్పాలంకరణ ప్రత్యేకత సంతరించుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బండిమాంబ అమ్మవారి చిత్రపటం ఆవిష్కరణ



చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న శరగడం శంకర్రావు

సబ్బవరం రూరల్ : మండలంలోని ఆరిపాక శివారు పెదయాతపాలెం గ్రామ దేవత శ్రీ బండిమాంబ అమ్మవారి చిత్రపట ఆవిష్కరణ ఆదివారం ఘనంగా జరిగింది. విశాఖ డెయిరీ డైరెక్టర్ శరగడం శంకరరావు, కార్యదర్శి ఆర్వీఎస్ రమేష్‌కు చిత్రపటాన్ని అందచేశారు. ఈ సందర్భంగా బండిమాంబ అమ్మవారి చిత్రపటంతో ఉన్న టీషర్ట్స్‌ను బండిమాంబ యాత్ సభ్యులకు శంకరరావు అందజేశారు. అనంతరం వినాయక నవరాత్రులను పురస్కరించుకుని గ్రామంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శరగడం సాయి అన్నపూర్ణ, శరగడం మురళీ, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

పెందుర్తి : పెందుర్తి సమీపంలోని ద్రోణంరాజునగర్‌లో డాక్టర్ సూర్యనారాయణ పట్నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 500 మంది రోగులకు మధుమేహం, రక్తపోటు, దంత, కీళ్లనొప్పులు, దగ్గు, ఆయాసం వంటి రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు సూర్యనారయణ పట్నాయక్, పి.సురేష్, పృథ్వి, చంద్రమౌళి పాల్గొని రోగులకు వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అతకంశెట్టి నూకరాజు పాల్గొన్నారు.

శిథిల స్తంభాలతో భయం భయం

- బాపడుపాలెంలో కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు
- పట్టించుకోని అధికారులు



రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం, శిథిలమైన ఓ స్తంభం కింది భాగం

పరవాడ: భరణికం పంచాయతీ పరిధి బాపడుపాలెంలోని పలు విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయి. ఇవి ఎప్పుడు కూలిపోతాయో చెప్పలేని పరిస్థితి. స్తంభం కింది భాగంతో కాంక్రీటు పెచ్చులూడి పోయి, పగిలి ఉన్నాయి. కొన్ని స్తంభాలు విద్యుత్ తీగలు, ఇనుప చువ్వలు ఆధారంగానే నిలబడి ఉన్నాయి. చాలా ఏళ్లుగా ఈ స్తంభాలు ఇదే స్థితిలో ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. కొత్త స్తంభాలు వేయాలని ఆర్ఈసీఎస్ వారిని కోరామని, కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. మరో పక్క శిథిల స్తంభాల వల్ల భయపడుతున్న గ్రామ ప్రజలు రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన స్తంభం వల్ల మరింత ఇబ్బంది పడుతున్నారు. రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన స్తంభం వల్ల రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతుందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



స్తంభాలు గూర్చి ఆర్ఈసీఎస్ అధికారులు పట్టించుకోవడం లేదు. స్తంభాలను మార్చాలని చాలా సార్లు చెప్పాం. స్పందన లేదు. భవిష్యత్‌లో ఏ ప్రమాదం జరిగినా అధికారులే బాధ్యత వహించాలి. పంచాయతీ అధికారులు వీటిపై దృష్టి సారించాలి.

- యర్రా సూరమ్మ

అధ్వానంగా మార్కండేయనగర్ రోడ్డు



అధ్వానంగా ఉన్న మార్కండేయనగర్ ప్రధాన రహదారి

లంకెలపాలెం : పెదముషివాడ పంచాయతీ పరిధి మార్కండేయనగర్ వెళ్లే ప్రధన రహదారితో పాటు, వీధి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఇక్కడ రహదారులు నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోలేదు. సరైన రహదారి సదుపాయం లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో ఎక్కువ శాతం మట్టి రోడ్లు ఉండడంతో చిన్న వర్షం కురిసిన రహదారులన్నీ బురదమయం అవుతున్నాయి. ప్రధాన రహదారి నుంచి కాలనీకి వచ్చే మార్గం పరిస్థితి దారుణంగా ఉంది. సుమారు మూడొందల మీటర్ల ఉన్న ఈ దారి పొడవునా పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. దీంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందుతున్న పరవాడ మండలంలో ఈ కాలనీ ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో సీసీ రహదారులు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933

శిథిలావస్థలో వంతెనలు

ప్రకాశ్‌నగర్, మల్కాపురంలలో స్థానికులకు ఇబ్బందులు



శిథిలావస్థలో ఉన్న వంతెన

మల్కాపురం: పారిశ్రామికప్రాంతంలో పలు వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆ వంతెనలు ఎప్పుడు కూలిపోతాయో తెలియని దుస్థితి నెలకొంది. ఇటీవల మల్కాపురం ఎస్సీ కాలనీలో ఉన్న ఓ వంతెన కుప్పకూలిపోయింది. అ యినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదు. దీంతో ఆ వంతెన శిథిలాలు ఆ గెడ్డలోనే ఉండిపోయాయి. ఈ వంతెన మాదిరిగా కూలిపోవడానికి మరికొన్ని వంతెనలు ఉన్నాయి. మల్కాపురం నుంచి ప్రకాశ్‌నగర్ అప్‌లోకి వెళ్లే మార్గంలో ఉన్న వంతెన పరిస్థితి దారుణంగా ఉంది. వంతెన కింద భాగం అంతా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వంతెనకు ఓ పక్క పెద్ద రంధ్రం కూడా పడింది. అందువలన ఈ వంతెన ఎప్పుడు కూలిపోతుంతో తెలియని పరిస్థితిలో ఉంది. ఈ వంతెన పక్కనే ఉన్న పోలమాంబ అమ్మవారి గుడి ఎదురుగా ఉన్న వంతెన కూడా అధ్వానంగా తయారైంది. ఈ వంతెనపై ఉన్న రక్షణ గోడ పాడైపోయింది. అలాగే మరిన్ని వంతెనల పరిస్థితి కూడా బాగాలేదు. హెచ్‌పీసీఎల్ గెడ్డల ఆధునీకరణ పేరుతో పనులను ప్రారంభించింది. కానీ ఇప్పుడు ఈ పనులు ఆగిపోవడం వలన ఆయా వంతెనల మరమ్మతులు కూడా ఆగిపోయే అవకాశాలు ఉన్నాయి. అందువలన జీవీఎంసీ అధికారులు స్పందించి పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అన్ని వంతెనల మరమ్మతులు చేపట్టే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని పలువురు కోరుతున్నారు.



పోలమాంబ గుడి వద్ద రైలింగ్ లేని దృశ్యం

వంతెనలు పునర్నిర్మించాలి



పారిశ్రామిక ప్రాంతంలో పలు గ్రామాలను కలిపేందుకు నిర్మించిన వంతెనలన్నీ కూలిపొయే ప్రమాదం ఉంది. ఇటీవల మల్కాపురం ఎస్‌సీ కాలనీలో ఓ వంతెన కూలిపోయింది. ఆ వంతెనలతోనే అనేక వంతెనలు కూడా నిర్మించారు. వాటి పరిస్థితి కూడా అంతే. వంతెనలను తిరిగి నిర్మించే విధంగా జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలి. **బాబూరావు. జనతాకాలనీ**

అధ్వానంగా బ్రిడ్జిలు



బ్రిడ్జిలు అధ్వానంగా ఉన్నాయి. బ్రిడ్జిలపై నుంచి ప్రయాణం చేస్తుంటే ఎంతో భయం వేస్తుంది. బ్రిడ్జిలన్నీ కొన్ని సంవత్సరాల క్రితం వేశారు. ప్రస్తుతం అన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. బ్రిడ్జిల కింద బాగం పూర్తిగా పాడైపోయింది. అందువలన అదికారులు స్పందించాలి.

పూండి మల్లేశ్వరరావు, శ్రీహరిపురం



నందమూరినగర్‌లో ప్రచారం చేస్తున్న ప్రజారోగ్య సిబ్బంది

విష జ్వరాలపై ప్రజారోగ్య సిబ్బంది ప్రచారం

గోపాలపట్నం: విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో నగర పరిధి 66వ వార్డు నందమూరినగర్‌లో జీవీఎంసీ ఆరో జోన్ ప్రజారోగ్య సిబ్బంది ఆదివారం ర్యాలీ నిర్వహించారు. దోమల వలన జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని, ముఖ్యంగా దోమలు వ్యాప్తి చెందకుండా అందరూ జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల నివారణ సాధ్యపడుతుందని ప్రచారం చేశారు. మురుగునీరు ఇళ్ల వద్ద నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇళ్ల వద్ద నీళ్లు నిల్వ చేసే తొట్టెలను మూడు రోజులకోసారి ఖాళీ చేయాలని సూచించారు. వీధుల్లో, ఇళ్ల పరిసరాల్లో పాడైన ఇనుపవస్తువులు, ఖాళీ డబ్బాలు, కొబ్బరి బొండాలు ఉంచడం వలన దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, దోమల నివారణకు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చని సూచించారు. అదేవిధంగా జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకుని తగు చికిత్స పొందాలని సూచించారు. ఈ సందర్భంగా కాలనీలో కరపత్రాలు పంచిపెట్టి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ త్రినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబీకులకు నగదు అందజేస్తున్న దొడ్డి కిరణ్

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

గోపాలపట్నం: స్థానిక చంద్రనగర్‌లో ఇటీవల మృతి చెందిన ఓ మృతురాలి కుటుంబీకులకు 66వ వార్డు వైసీపీ అధ్యక్షుడు దొడ్డి కిరణ్ రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో అందరూ ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బుజ్జి, రామారావు, సత్తిబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

బీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాజశేఖర్



విశాఖపట్నం:: భారత వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖకు రెండు పర్యాయాలు కార్యదర్శిగా, అధ్యక్షునిగా సేవలందించిన ఎంవీ రాజశేఖర్‌ను భారత వికాస పరిషత్ రాష్ట్ర శాఖకు కార్యవర్గసభ్యునిగా నియమించినట్టు నగర శాఖ అధ్యక్షుడు పి.వెంకటేశ్వరరావు తెలిపారు. 2017-18కి గాను భారత్ వికాస్ రాష్ట్రస్థాయిలో చేపట్టే భక్తి సేవా కార్యక్రమాలకు ఆయన ప్రాతినిథ్యం వహిస్తారన్నారు. ఈ మేరకు రాజశేఖర్‌కు బీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.డి.ప్రసాద్ నియామక పత్రాలు అందించినట్టు పేర్కొన్నారు.

వినాయక పందిళ్ల వద్ద అన్న సమారాధనలు



అన్నసంతర్పణ చేస్తున్న జియ్యాని శ్రీధర్

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ కొత్తరోడ్డు పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం పలు పందిళ్ల వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేతాజీనగర్‌లో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ఎటువంటి రంగులు వినియోగించకుండా మట్టితో వినాయకుడిని ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం వేడుకల్లో భాగంగా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతినగర్‌లో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ పాల్గొని భక్తులకు అన్నసంతర్పణ చేశారు. బుచ్చిరాజుపాలెంలో దేవి ఇమేజస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

మల్కాపురంలో..

మల్కాపురం: స్థానిక ప్రకాశ్‌నగర్‌లో గల శ్రీవెంకటేశ్వర విఘ్నేశ్వర వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఆదివారం అన్నసమారాదన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రతినిది నీలాపు జోగి ప్రారంభించారు. వికలాంగుల సంఘం ప్రతినిధి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చేనేత వస్త్రసంఘం ప్రతినిధులకు జ్ఞాపిక అందిస్తున్న నాయకులు

ఏకేసీ కాలనీలో మదర్ థెరెసా జయంతి

సింధియా: మదర్ థెరెసా జయంతిని పురస్కరించుకుని ఏకేసీ కాలనీ సామాజిక భవనంలో చేనేత వస్త్రసంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ చేనేత వస్త్ర విభాగ జిల్లా అధ్యక్షులు పప్పు రాజారావు, కల్లూరి రామారావు పాల్గొని థెరెసా సేవలను కొనియాడారు. చేనేత వస్త్రకారులు ఐకమత్యంతో ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురికి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పిల్లా అశోక్‌రాజ్, కడియం అప్పారావు, వర్మ, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల మెకానిక్‌లకు లైసెన్స్‌లు

గోపాలపట్నం: టూ వీలర్ మెకానిక్‌లకు లైసెన్సులు మంజూరు జరిగేలా కృషి చేస్తానని గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ కాంతారావు అన్నారు. స్థానిక బంక్ కూడలిలోని గోల్డెన్ సాయి ఫంక్షన్ హాల్‌లో శ్రీవరాహ లక్ష్మీనృసింహ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ కాంతారావు మాట్లాడుతూ రహదారిపై దుకాణాలు నిర్వహించే మెకానిక్‌లు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పనులు చేసుకోవాలని సూచించారు. మరొక ముఖ్య అతిథి, నగర టీడీపీ కార్యదర్శి కేవీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం అందజేసే పథకాలు మెకానిక్‌లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చంద్రన్న బీమా పథకంలో చేరాలని సూచించారు.సంఘం గౌరవ అధ్యక్షుడు కోనేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గోపాలపట్నం, కొత్తపాలెం, నరవ, సింహాచలం ప్రాంతాలకు చెందిన మెకానిక్‌లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ కాంతారావు

ఆంధ్రజ్యోతి
గాజువాక
5
విశాఖ సిటీ। సోమవారం 28 ఆగస్టు 2017
గాజువాక । కూర్మన్నపాలెం । అక్కిరెడ్డిపాలెం । ఉక్కుటౌన్‌షిప్ । ఉక్కునగరం । పెదగంట్యాడ

వడ్లపూడి రైతుబజార్‌కు ఆదరణ కరవు



ఆచరణ సాధ్యం కాని నిర్మాణాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని జీవీఎంసీ అధికారులు, సిబ్బందిపై మహిళా రైతుబజార్‌లో వర్తక వాణిజ్యాలు సాగిస్తున్న పలువురు మహిళలు ధ్వజమెత్తుతున్నారు. వడ్లపూడి రైతు బజార్ కొనుగోలుదారులు లేక వెలవెలబోతోంది. రైతుబజార్ నిర్మాణంలో ఉన్న లోపాలే దీనికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించకపోతే రైతుబజార్ ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరదని రైతులు, స్థానికులు పేర్కొంటున్నారు.

అరకొర నిర్మాణాలతో వ్యాపారాలు వెలవెల ● అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న రైతులు ● విమర్శలు గుప్పిస్తున్న ప్రజలు

కూర్మన్నపాలెం: కాలనీలకు దూరంగా వడ్లపూడిలో రైతుబజార్ నిర్మించి 53, 58 వార్డులలోని చిరు వ్యాపారులను అందులోకి తరలించారు. కూరగాయలు, మాంసం, చేపలు తదితర నిత్యావసరాలు విక్రయించేవారిని రైతుబజార్‌లోకి తరలించి చేతులు దులుపుకున్న జీవీఎంసీ అధికారులు.. వారి బాగోగులు పట్టించుకోవడం మానుకున్నారని పలువురు మహిళా వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నేలపైనే విక్రయాలు

సుదూరంగా ఉన్న రైతుబజార్‌ను చేరుకోలేని ప్రజలు బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తుండడంతో రైతుబజార్‌లో వ్యాపారులు డీలా పడిపోతున్నారు. తెచ్చిన కూరగాయలు, పండ్లు పాడైపోయి తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నారు. 100 దుకాణాలకు బదులు 36 దుకాణాలే కేటాయించడంతో మిగిలిన వ్యాపారులు ఆరుబయట వ్యాపారం సాగిస్తున్నారు. దుకాణాల కేటాయింపులో కూడా అవకతవకలు చోటు చేసుకున్నాయని, మాంసం విక్రేతలకు కూరగాయలు విక్రయించే వారి మధ్య దుకాణాలు కేటాయించారని వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమేమిగిలి ఉన్న దుకాణాలను త్వరగా పూర్తి చేయాలని కోరతున్నారు.

అన్ని వైపులా వైపు గేట్లు నిర్మించాలి



కర్రి లక్ష్మి, వడ్లపూడి

రైతుబజార్‌కు చివర్లో గేటు ఏర్పాటు చేయడంలో కొనుగోలుదారులు ఆరుబయట ఉన్న వ్యాపారుల వద్ద సరకులు కొనుక్కొంటున్నారు. మా వద్ద సరకు పాడై అప్పులు మిగులుతున్నాయి. బజార్‌కు నలుదిశలా గేట్లు నిర్మిస్తేనే కొనుగోలుదార్లకు సౌకర్యంగా ఉంటుంది.

రూపాయి డబ్బు మిగలడం లేదు

ఇ.వెంకాయమ్మ, లక్ష్మీపురం



ప్రశాంతంగా ఉన్న జీవితాల్లో ఆజ్యం పోసినట్టుయింది. లక్ష్మీపురం కాలనీలో వ్యాపారం సజావుగా సాగేది. దూరాభారం కావడంతో ప్రజలు మా వద్దకు రావడం లేదు. రూపాయి ఆదాయం కూడా రావడం లేదు.

అప్పుల పాలవుతున్నాను



ఎస్.రమణమ్మ, కణితి

వారానికి రూ.నాలుగు వేలు అప్పులు, వాటికి వడ్డీలు మిగులుతున్నాయి. వ్యాపారాలు సజావుగా సాగక అద్దె కూడా చెల్లించలేకపోతున్నాం. కూరగాయల దుకాణాల మధ్య మాంసాహారం విక్రయించడం శాపంలా మారింది. తెచ్చుకున్న కూరగాయలు అమ్ముడుపోక మిగిలిపోవడంతో కాలువల్లో పారబోస్తున్నాం.

వ్యాపారులకు అండగా ఉంటాం



సోమన్నారాయణ, జోనల్ కమిషనర్

ప్రస్తుతం ఇక్కడ 36 షాపులు నిర్మించాం. మిగిలిన షాపులు నిర్మించి అందరికీ కేటాయించి ఆరు బయట ఉన్నవారిని కూడా త్వరలో లోపలకు తరలిస్తాం. కొత్త దుకాణాల నిర్మాణంపై ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలిచ్చాం. నలువైపులా గేట్లు నిర్మించాలనే ప్రతపాదనను పరిశీలిస్తాం. ప్రచారం నిర్వహించి ప్రజలకు తెలియజేస్తాం.

క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగాలి



విద్యార్థుల కరాటే విన్యాసాలు

ఉక్కుటౌన్‌షిప్: క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని స్టీల్‌ప్లాంట్ సీఐఎస్‌ఎఫ్ కమాండెంట్ ఇర్ఫాన్ అహ్మద్ అన్నారు. వోడాకాయ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కరాటేలో ప్రతిభ సాధిస్తే మేలుంటుందన్నారు. స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు అభిరుచి ఉన్న అంశాల్లో తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షుడు జె.అయోధ్యరాం, ఫెడరేషన్ కార్యదర్శి సతీష్‌కుమార్, అంబుల్‌గన్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ కళలు ప్రపంచానికి ఆదర్శం

ఇన్‌కమ్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ అప్పలరాజు

ఉక్కుటౌన్‌షిప్: భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శనీయమని ఇన్‌కమ్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ వి.అప్పలరాజు అన్నారు. కూచిపూడి నాట్య అకాడమీ ఆధ్వర్యంలో స్టీల్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనను అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలతో చిన్నారులకు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. నాట్యం చేసే చిన్నారులు చదువులో ముందుంటారన్నారు. స్టీల్‌ప్లాంట్ ఈడీఎస్.ఎన్.రావు మాట్లాడుతూ కూచిపూడి నాట్యం ప్రపంచంలో పేరుగాంచిందని, నాట్యం చేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి విద్యుత్‌కుమార్ వర్మ, ప్రతినిధులు పసుమర్తి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అప్పలరాజు

అప్పికొండలో అన్నసమారాధన

పెదగంట్యాడ: వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా అప్పికొండ గ్రామంలో శివబాయ్స్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి రవి, సతీష్, గరికిన మహేష్, ముత్తు అమ్మోరు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భానోజీ కాలనీలో శ్రీసంత వినాయక ఇనిస్టిట్యూట్ యంగ్ డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధనను దొడ్డి సంతోషికుమారి ప్రారంభించారు.

అగనంపూడిలో స్వచ్ఛభారత్

అగనంపూడి: సంపత్ వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జీవీఎంసీ రాజీవ్‌గాంధీ కల్యాణమండపం వద్ద స్వచ్ఛభారత్ నిర్వహించారు. కల్యాణమండపం చుట్టూ ముళ్లపొదలను తొలగించారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మోటూరి వెంకరమణ, విందుల నారాయణరావు, మడుగుల నర్సింగరావు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి పాటుపడాలి

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ సత్యసాయి మందిరంలో బాలవికాస్ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని విషయాలను తెలుసుకొని, సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'నిర్వాసిత కార్మికుడిని విధుల్లోకి తీసుకోవాలి'

పెదగంట్యాడ: స్టీల్‌ప్లాంట్ ఆర్‌ఎంహెచ్‌పీలో ఉక్కు నిర్వాసిత కార్మికుడిగా పనిచేస్తున్న కృష్ణకుమార్‌ను విధుల నుంచి తొలగించడం అన్యాయమని ఉక్కు నిర్వాసితుల ఐక్య పోరాట సమతి డిమాండ్ చేసింది. గంగవరంలో ఆదివారం కార్మిక సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్‌ఎంహెచ్‌పీలో విధులు నిర్వహిస్తున్న 40 మంది కాంట్రాక్టు కార్మికుల బెనిఫట్స్ సెటిల్ చేయలేదన్నారు. కాంట్రాక్టర్‌ను నిలదీసినందుకు కొమర కృష్ణకుమార్‌ను తొలగించడం అన్యాయమని అన్నారు. సమావేశంలో సమితి కన్వీనర్ యజ్జల నూకరాజు, ప్రసాద్, సోమునాయుడు, రవి, నూకరాజు, దేముడు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

పెదగంట్యాడ: విశ్వభారతి ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం వెంకన్నపాలెంలోని థెరెసా స్ఫూర్తి చారిటబుల్ ట్రస్టులో పిల్లలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి రామకృష్ణ, సత్యనారాయణ, పుల్లయ్యనాయుడు, పిట్టా అప్పలరెడ్డి, కిరణ్‌కుమార్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు: లేళ్ల

కూర్మన్నపాలెం: ఆలయ పరిరక్షణలో భాగంగా గేటు ఏర్పాటు చేశామని కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు అన్నారు. కుంచుమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతునాయన్న సమాచారం మేరకు గేటును ఏర్పాటు చేశామన్నారు. కాగా.. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రహదారిలో ఇతరులకు ప్రవేశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభ్యుదయ యువజన సేవా సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు, ప్రతినిధులు తుంపాల పరదేశి, కర్రి ఈశ్వర రావు, కాదా శ్రీను, తుంపాల శ్రీను, కండి పల్లి అర్జున్, తుంపాల లక్ష్మణ, చిట్టి దేవుడు, తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న లేళ్ల

కాంగ్రెస్ బూత్ కమిటీల నియామకానికి కసరత్తు

పెదగంట్యాడ: నడుపూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్యనేతల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోకవర్గాన్ని రెండు బ్లాకులుగా విభజించి త్వరలోనే కమిటీలు వేస్తామన్నారు. కార్యక్రమంలో గుడివాడ అమ్మన్న, మంత్రి శంకరనారయణ, జెర్రిపోతుల ముత్యాలు, ఉరుకూటి అప్పలనాయుడు, నీరుకొండ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజశేఖర్